12-6Pg1exHMNWJQEBPRCK.qxdo/p:12-6Pg1exHMNWJQEBPRCK.qxd 1/1/02 5:50 AM Page 1

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నవోదయం

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

అందరికీ స్వాగతం... సుస్వాగతం


శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
12-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 133 పేజీలు: 12 వెల: 6.50





## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నవోదయం





ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల సాకారానికి శుభారంభం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్డీయే శాసనసభాపక్ష నేత

# శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ప్రమాణ స్వీకార మహోత్సవం

**తేదీ & సమయం**

జూన్ 12, 2024 (బుధవారం), ఉదయం గం. 11:27 ని.లకు

**స్థలం**

కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద, గన్నవరం, కృష్ణా జిల్లా

**ముఖ్య అతిథులు**

భారత ప్రధాని **శ్రీ నరేంద్ర మోదీ గారు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ **శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ గారు**

భారత హోమ్ శాఖామాత్యులు **శ్రీ అమిత్ షా గారు**

**విశిష్ట అతిథులు**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు **శ్రీమతి పురందేశ్వరి గారు**

జనసేన అధినేత **శ్రీ పవన్ కళ్యాణ్ గారు**

**అందరికీ స్వాగతం... సుస్వాగతం**

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రజాతీర్పు అపూర్వం

>> నని ప్రతిజ్ఞ చేసి బయటకు వచ్చానన్నారు.ప్రజలు నా శపథాన్ని గౌరవించారు.గౌరవించిన ప్రజల ఆకాంక్షలను నేరవేర్చాలని,అన్ని విధాలుగా వారి స్థితిగతుల్లో మెరుగుదల ఉండాలన్నారు.పోలవరం పనులు 72శాతం పూర్తి చేసామన్నారు. డయాఫ్రమ్ వాల్ కొట్టుకుని పోయింది. కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు.నదులు అనుసంధానించి ప్రతి ఎకరానికి నీరు అందిస్తామన్నారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం అవసరమన్నారు.అందుకే రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వాములయ్యామన్నారు.ప్రజలు మూడు పార్టీల కూటమిని గౌరవించారు.మూడు పార్టీల కార్యకర్తలు సంఘటితంగా పనిచేసారన్నారు.ఎన్నాకల్లో 93శాతం సీట్లు గెలుపొందామన్నారే.బిజెపికి 10 స్థానాల్లో 8 గెలుచుకుందన్నారు .ప్రజలు ఇచ్చిన తీర్పు వల్ల ఢిల్లీలో అందరు గౌరవించారు.ప్రజల తీర్పుతో రాష్ట్ర ప్రతిష్ట పెరిగిందన్నారు.పవన్ కల్యాణ్ సమయస్ఫూర్తిని ఎప్పటికి మరచిపోలేను.నేను జైలుఓ ఉన్నప్పుడు ఆయన వచ్చి పరామర్శించారు.టీడీపీ.జెఎస్పీ పొత్తు పెట్టుకుంటున్నట్లు చెప్పారు. రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని చెప్పారు.రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పొత్తు పెట్టుకున్నాం, ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా కలిసి పనిచేసామన్నారు.ప్రజలందరి సహకారంతో బుధవారం సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాను.కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ, ఎన్డీఏ నేతలు హజరవుతున్నారు.సమిష్టిగా ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర సహకారం అవసరమన్నారు.రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తామని కేంద్ర నేతలు చెప్పారు.నా హోదా సేవ కోసం నేనేప్పుడు ప్రాధాన్యతనివ్వనను.సీఎం పర్యటనల సందర్భంగా షాపు బంద్ చేయడం, రోడ్లు మూసేయడం,పరదాలు కట్టుకోవడం అవన్ని ఉండవన్నారు.సీఎం ఎప్పుడు కుడా మామూలు మనిషే, మాములు మనిషగానే వస్తాను.మిత్రుడు పవన్‌తో పాటు మేమంతా సామాన్య వక్తులుగానే మీ వద్దకు వస్తాం,మీలో ఒకరిగా ఉంటామన్నారు.హోదా సేవ కోసం తప్ప, పెత్తనం కోసం కాదన్నారు.కాన్వాయ్ వచ్చే సమయంలో ప్రజలను ఇబ్బంది పెట్టొదని చెప్పామన్నారు. ఒక సిగ్నల్‌కి మరో సిగ్నల్‌కు గ్యాప్ పెట్టుకొండి.అయిదు నిమిషాలు లేట్ అయినా పర్వాలేదు. ప్రజలు అసౌకర్యం అనుకోకూడదన్నారు.దాడులు చేసి బాధితులపైనే కేసులు పెట్టే పరిస్థితి ఉండదన్నారు.ఏ ఒక్కరి ఆత్మగౌరవానికి భంగం కలుగదు. ప్రజాహితం కోసమే పనిచేస్తామన్నారు. ప్రతి నిర్ణయం,ప్రతి అడుగు ప్రజల కోసమే ఉంటుంది."స్టేట్ ఫస్ట్"తో


మంగళవారం పవన్‌ను ఆప్యాయంగంగా ఆలింగనం చేసుకుంటున్న చంద్రబాబు


మామ బాలకృష్ణను పలకరిస్తున్న లోకేష్

ముందుకు వెల్దామన్నారు.తనకు అపూర్వ విజయం అందించిన అందరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు.

### పవన్‌ను ప్రేమతో ఆలింగనం చేసుకున్న చంద్రబాబు

ఎన్డీఏ కూటమి శాసనసభా పక్ష సమావేశంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్న చంద్రబాబు


మంగళవారం విజయవాడలో జరిగిన ఎన్డీయె శాసనసభాపక్ష సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు

ఎంతో ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు.సభా ప్రాంగణంలో పవన్,చంద్రబాబులు అడుగుపెడుతూనే ఎంతో ఆప్యాయంగా పలు కరించుకున్నారు.రాష్ట్రంలో ఓ అద్భుతాన్ని సాధించడానికి మీరెంతో సహకరించారు.మన కలయిక ఇలాగే ముందుకు సాగాలన్నారు. వేదికపై కుడా సభా కార్యక్రమం జరుగుతున్న సందర్భంలో పవన్,చంద్రబాబు ఎంతో ఉత్సాహంగా కన్పించారు.అనేక అంశాలపై వారు ముచ్చటించారు. సమావేశ ప్రాంగణంలో చంద్రబాబు,పవన్ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

### సందడి,సందడిగా లోకేష్


ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశ ప్రాంగణంలో మంగళగిరి ఎంఎల్ఏ,టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఎంతో సందడి. సందడిగా కన్పించారు. సమావేశానికి హాజరైన టీడీపీ. జనసేన,బీజెపి నాయకులను ఆయన పేరు,పేరున పలు కరించారు.పలువురు ఎంఎల్ఏలు ఆయన పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో ఆయన ఎంతో హుషారుగా ఎంఎల్ఏలు కూర్చున్న ప్రాంతాలకు వెళ్ళి కరచాళనం చేస్తూ పలుకరించారు.సమావేశ ప్రాంగణాని వచ్చిన హిందుపురం ఎంఎల్ఏ. తన మామ నందమూరి బాలకృష్ణ లోకేష్‌ను పలు కరించి. హస్యోక్తులతో నవ్వించారు. మహిళా ఎంఎల్ఏలు,టీడీపీ కీలక నేతలతో లోకేష్ హుషారుగా గడిపారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి బండి సంజయ్

**హైదరాబాద్,నజూన్ 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ విజయవాడకు వెళ్లనున్నారు. మంగళవారం సాయంత్రం విజయవాడకు వెళ్లిన బండి సంజయ్‌కుమార్, బుధవారం ఉదయం ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం తిరిగి ఢిల్లీకి బయలు దేరి వెళ్లనున్నారు.

# చంద్రబాబుకు గవర్నర్ ఆహ్వానం

>> తదితరంశాలపై చర్చించారు.తమ కూటమిలో భాగస్వామ్య పక్షాల గురించి వివరించారు.చంద్రబాబును అభినందించిన గవర్నర్ ఆయనను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. చంద్రబాబు తమ మద్దతుదారులు,ఇతరంశాలకు సంబంధించిన వివరాలను గవర్నర్‌కు అందజేసారరు.అంతకు ముందు గవర్నర్‌ను ఏన్టీఏ కూటమి నేతలు కలిశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ కూటమి ఎమ్మెల్యేల మద్దతు లేఖను అందజేశారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గవర్నర్ కలిశారు. విజయవాడలో మంగళవారం ఎన్డీయే శాసన సభాపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జనసేన, భాజపా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కూటమి శాసనసభాపక్ష నేతగా తెలుగు అధినేత చంద్రబాబును వారంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యం లో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ కూటమి నేతలు గవర్నర్‌ను కలిసి కోరారు.వారి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్ననాయుడు,బిజెపి చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి, జనసేన నేత నాదెండ్ల మనోహర్ ఉన్నారు.


చంద్రబాబును ఆహ్వానిస్తూ లేఖ అందజేసిన గవర్నర్ నజీర్


విజయవాడ విమానాశ్రయంలో సినీనటులు రజనీకాంత్‌తో బందరు ఎంపి బాలశౌరి

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఉ.11.27గం.

>> కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, అల్పాహారం, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నారు. ప్రతి గ్యాలరీకి సబ్‌కలెక్టర్‌స్థాయి అధికారిని ఇన్‌చార్జీగా నియమించారు. సభకు వచ్చే ప్రజలకు 60వేల భోజనం ప్యాకెట్లు సిద్దం చేస్తున్నట్లు విజయవాడ కార్పోరేషన్ అధికారులు తెలిపారు. సభా ప్రాంగణంలో బయోటాయ్‌లెట్స్‌ను అందుబాటులో ఉంచారు. వైద్యశిబిరం ఏర్పాటు చేయటంతోపాటు, అంబులెన్స్‌లను సభా ప్రాంగణంలో సిద్దంగా ఉంచుతున్నారు. సభ జరిగుతున్నంతసేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేలా విద్యుత్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. రాష్ట్రంలో ఋతుపవనాలు ప్రవేశించటంతోపాటు అడపా దడపా వర్షాలు కురుస్తుండటంతో ముందు జాగ్రత్తగా సభకు హాజరైన ప్రజలు వర్షానికి తడవకుండా ప్రత్యేకంగా రెయిన్ ప్రూఫ్ పందిర్లు వేసారు. ఈకార్యక్రమంలో దాదాపు 50వేల మంది కూర్చునేందుకు సీటింగ్ ఏర్పాటు చేసారు. మొత్తం లక్షన్నర మంది ఈకార్యక్రమానికి హాజరు అవుతారని అంచనా వేస్తుండగా, ప్రమాణసీ ్వకారోత్స వం అందరికీ కనిపించేలా సభా ప్రాంగణంలో ఎల్‌ఈడిలు ఏర్పాటు చేసారు.

**భారీభద్రత :** సియం చంద్రబాబు ప్రమాణస్వీకారోత్స వానికి పలువురు వివిఐపిలు హాజరు కానుండటంతో గన్నవరం సమీప ప్రాంతాలను పోలీసులు తమ ఆదీనంలోకి తీసుకున్నారు. సభాప్రాంగణంతోపాటు వివిఐపిలు ప్రయాణించే మార్గాలను ఇప్పటికే పలు దఫాలు జల్లెడ పట్టారు. ప్రతి అంగుళాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. బాంబ్‌స్క్వాడ్ ప్రముఖులు రాకపోకలు సాగించే రహదారుల్లో తనిఖీలు చేసారు. ఈసభ కోసం మొత్తం 7వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు విజయవాడ సిపి రామకృష్ణ తెలిపారు. విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలతోపాటు, సభా ప్రాంగణానికి వెళ్ళే దారుల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఏలూరు వైపు వెళ్ళే వాహనాలను ఇతర మార్గాలకు మళ్ళిస్తున్నారు. ఈరోజు ఉదయం 5గంటల నుండి ఏలూరు-విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్ళిస్తున్నట్లు సిపి తెలిపారు. కేవలం పాస్‌లు ఉన్న వాహనాలు, అంబులెన్స్‌లను మాత్రమే ఈమార్గంలో అనుమతిస్తామని తెలిపారు. ఇప్పటికే వివిఐపిలు ప్రయాణించే మార్గాల్లో కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. సభాప్రాంగణంలోనూ పలు మార్గాల్లోనూ ప్రత్యేకంగా సిసికెమెరాలు ఏర్పాటు చేసి డేగ కళ్ళతో గమనించటంతోపాటు, పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసారు.

**తరలి వస్తున్న వివిఐపిలు :** చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారోత్స వానికి దేశంలోని పలువురు ప్రముఖులు తరలి వస్తున్నారు. హోంమంత్రి అమిత్ షా, మాజీ ఉప రాష్ట్రపతి యం. వెంకయ్యనాయుడు, బిజెపి ఇన్‌ఛార్జ్ సిద్దార్ధనాథ్ సింగ్, సినీనటులు రజనీకాంత్, చిరంజీవి తన కుటుంబసభ్యులతో కలిసి ఇప్పటికే విజయవాడ చేరుకున్నారు.

**విజయవాడలో ప్రత్యేకంగా ఎల్‌ఈడితెరల ఏర్పాటు :** చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారోత్స వాన్ని విజయవాడ నగర ప్రజలు తిలకించేందుకు వీలుగా పలు ప్రాంతాల్లో ఎల్‌ఈడి తెరలు ఏర్పాటు విజయవాడ పట్టణంలోని 20 ప్రాంతాల్లో ఎల్‌ఈడిలు ఏర్పాట్లు చేసి ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర డిల్లీరావు తెలిపారు. ఈకార్యక్రమాన్ని ప్రజలు తిలకించేందుకు వీలుగా గ్రామాలు, పట్టణాల్లోనూ ఎల్‌ఈడి తెరలు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.

**ప్రజాప్రతినిధుల పరిశీలన :** కేసరపల్లి గ్రామంలో సియం ప్రమాణసీ ్వకార కార్యక్రమ ఏర్పాట్లను మంగళవారం ఉదయం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి బాబూరాజేంద్రప్రసాద్ తదితరులు పరిశీలించారు.

## విశిష్ట అతిథిగా చిరంజీవి

>>స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహ పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. తెదేపా, జనసేన, భాజపా కూటమి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ జనసేనకు చిరంజీవి రూ.5 కోట్ల విరాళం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన తర్వాత కూటమి సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెట్టారు. పవన్ కల్యాణ్ కూడా ఎన్నికల ఫలితాల అనంతరం చిరంజీవి నివాసానికి వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు.

# అమిత్‌షాతో బాబు భేటీ

>>మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే, మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొననున్నారు. మెగాస్టార్ చిరంజీవి, సూపర్‌స్టార్ రజనీకాంత్ హాజరుకానున్నారు.

## బాబును చూడాలంటూ కాన్వాయ్ వెంట మహిళ


**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబును చూసేందుకు విజయవాడలో ఆయన కాన్వాయ్ వెంట మహిళ పరుగులు పెట్టింది,అది గమనించిన కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు కారు ఆమెను పలకరించిన ఆసక్తికర ఘటన విజయవాడలో చోటు చేసుకుంది. ఎన్డీయే కూటమి శాసనసభాపక్ష సమావేశం మంగళవారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. సమావేశం అనంతరం ఉండవల్లికి ప్రయాణమైన చంద్రబాబును చూసేందకు ఓ మహిళ కాన్వాయ్ ఆపి దగ్గరకకు పిలిచి మాట్లాడారు. తన పేరు నందిని అని తమరిని చూసేందకుకు మదనపల్లి నుంచి వచ్చానని చెప్పింది. సెక్యూరిటీని వారించి చంద్రబాబు ఆమె వివరాలు తెలుసుకున్నారు. కష్టం ఫలించి మా కోరిక మేరకు సీఎం అయ్యారు సార్ ఒక్కసారి మీ కాళ్లు మొక్కుతానని ఆ మహిళ అనగా చంద్రబాబు సున్నితంగా వారించారు. ఆమెను ఆప్యాయంగా పలకరించి ఫోటో దిగారు. తనకు జ్వరం ఉన్నా చూడటానికి వచ్చానని చెప్పగా ముందు ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఆమె ఎక్కడ ఉంటారో తెలుసుకొని అవసరమైన వైద్యం అందించాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు.

# ఇఎపి సెట్ ఫలితాలు విడుదల

>> లేఖాహర్ష(కర్నూలు),పుటిబ్బ కుశాల్‌కుమార్(అనంతపురం), పరమాధ్యుల సుశాంత్(హనుమకొండ-తెలంగాణా) ,కరిమిశెట్టి ప్రభాస్(అక్కపాలెం-ప్రకాశం) ఉన్నారు.అగ్రికల్చర్ విభాగంలో ర్యాంకులు సాధించిన వారిలో ఎల్లు శ్రీశాంత్‌రెడ్డి(హైదారాబాద్), పూల దివ్యతేజ(తలుపుల -సత్యసాయిజిల్లా). వడ్లపూడి ముఖేష్ చౌదరి(తిరుపతి), పేరా సాత్విక్(పులిచెర్ల -చిత్తూరు), ఆలూరు ప్రణీత( మదనపల్లె-అన్నమయ్య),గట్టుభానుతేజ సాయి(పాపంపేట-అనంతపురం), పెన్నమాడ నిహారికరెడ్డి(హైద రాబాద్), శంబంగి మనో అభిరామ్(గాజువాక-విశాఖ), నాగుదాసరి రాధాకృష్ణ(పార్వతీపురం మన్యం) ఉన్నారు.

# 24 నుంచి ప్రత్యేక పార్లమెంటు!

>> ఎంపిల ప్రమాణస్వీకారం, జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండవచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోడీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న టిడిపి, జెడియు ఆ పదవిని ఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలు సైతం స్పీకర్ పోస్టుకు పట్టుబట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరోపక్క రాజస్థాన్ కోటా స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వవచ్చని అంచనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది.


మంగళవారం గన్నవరం విమానాశ్రయంలో కేంద్రహోం మంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న నారా లోకేష్

## వారం - వర్జ్యం

తేది : 12-06-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి రా. 7.17,
మఖ రా. 2.11,
వర్జ్యం మ. 12.55-2.41,
దు.ఉ. 11.49-12.42,
శుభ సమయం : ఉ.9.00-9.40,
సా. 6.00-6.40,
రాహుకాలం - మ. 12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఋణవత్తిడుల నుండి బయటపడతారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృషభం :** కుటుంబ సమస్యలు ఎదురైనా సోదరుల సహాయంతో తీర్చుకుంటారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. వృత్తి వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం పొందుతారు. సంఘంలో ఆదరణ, బాకీలు వసూలవుతాయి.

**కన్య :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది.

**వృశ్చికం:** భూవివాదాలు తీరి ఊరట చెందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మకరం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి,

**మీనం :** అనుకోనిఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:11/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 254405
2nd Prize Rs.7000/- 26295
3rd Prize Rs.3500/-
15107 15316 22032 37845 42728
49365 50705 66430 81916 99390
4th Prize Rs.200/-
1152 1474 1956 2281 2518 2520 3592
7531 8310 9779
5th Prize Rs.100/-
0430 2743 4499 5755 5991 6418 6448
7160 7299 9448
6th Prize Rs.50/-
0198 1362 3067 4722 5830 7297 8871
0225 1426 3212 4800 6002 7639 8943
0362 1505 3249 4960 6170 7651 8973
0408 1568 3291 4977 6460 7714 9150
0433 1570 3419 5161 6522 7771 9222
0532 1578 3488 5190 6560 7947 9288
0589 1632 3690 5209 6608 8052 9298
0808 1664 3897 5242 6667 8096 9328
0839 1896 3918 5334 6698 8212 9368
1014 2252 4273 5360 6821 8270 9369
1020 2450 4309 5512 6876 8328
1177 2527 4428 5568 6964 8425
1210 2625 4462 5620 7004 8434
1327 2769 4529 5724 7130 8559
1346 2920 4535 5789 7166 8770

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 441264
2nd Prize Rs.7000/- 75937
3rd Prize Rs.3500/-
00095 10170 22184 35060 71606
73533 74000 74759 74897 87058
4th Prize Rs.200/-
1194 2899 3947 5426 5877 6564 7928
8299 9107 9953
5th Prize Rs.100/-
0192 0333 0456 0884 1549 3945 4270
7878 8292 9502
6th Prize Rs.50/-
0211 2042 3107 4457 6243 7429 8705
0252 2055 3213 4465 6348 7450 9024
0357 2153 3469 4915 6460 7549 9140
0405 2165 3580 5215 6501 7637 9181
0414 2183 3582 5371 6506 7822 9235
0595 2284 3735 5375 6673 7863 9333
0731 2364 3768 5379 6701 7917 9541
0872 2550 3823 5393 6906 8041 9602
0939 2554 3876 5479 6980 8048 9756
0985 2607 4084 5584 6982 8070 9888
1006 2613 4295 5672 6999 8102
1440 2795 4344 6004 7085 8143
1536 2885 4399 6024 7135 8201
1573 3001 4411 6046 7146 8218
1734 3030 4436 6067 7293 8419

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:11/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 939721
2nd Prize Rs.7000/- 68413
3rd Prize Rs.3500/-
09478 19280 39341 52638 58285
79462 93309 93647 95023 99542
4th Prize Rs.200/-
0261 0636 1620 2236 4361 5058 5952
8263 8364 9742
5th Prize Rs.100/-
0429 0514 1765 1980 4892 5761 5810
6104 7719 9361
6th Prize Rs.50/-
0141 1610 3752 4982 6083 8026 9419
0331 1646 3987 5045 6208 8027 9453
0466 1981 4071 5117 6270 8102 9457
0548 1985 4118 5132 6411 8119 9592
1064 2204 4200 5194 6518 8255 9612
1065 2494 4357 5281 6714 8295 9629
1141 2523 4372 5317 6800 8507 9649
1150 2530 4542 5377 6868 8812 9695
1335 2649 4560 5519 7048 8821 9784
1357 2727 4681 5599 7375 8846 9855
1394 3020 4744 5659 7519 8876
1419 3233 4748 5748 7612 9044
1421 3285 4783 5793 7741 9109
1436 3344 4876 5904 7799 9192
1474 3385 4974 5940 7951 9379

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 359136
2nd Prize Rs.7000/- 84996
3rd Prize Rs.3500/-
16199 22754 25512 31926 35143
36117 50090 57171 88936 98796
4th Prize Rs.200/-
0354 0447 4945 5614 6431 6858 7439
7496 8446 9882
5th Prize Rs.100/-
2534 3489 3686 4418 4611 6580 6907
7037 7861 8986
6th Prize Rs.50/-
0098 1254 2762 4785 6363 7972 9194
0141 1290 2857 4787 6646 8004 9218
0226 1311 2911 5102 6805 8116 9283
0301 1489 3052 5205 6949 8195 9288
0331 1633 3252 5269 6950 8400 9408
0435 1634 3513 5330 7081 8562 9447
0610 1742 3524 5374 7164 8635 9612
0612 1820 3643 5397 7230 8699 9799
0622 1867 3710 5440 7313 8783 9906
0650 1977 3793 5775 7476 8801 9962
0696 2114 3985 5887 7565 8807
0718 2209 4199 5907 7640 8817
0754 2334 4468 6096 7790 8981
0882 2650 4485 6116 7853 9038
0967 2668 4759 6285 7954 9166

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:11/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 116710
2nd Prize Rs.7000/- 04760
3rd Prize Rs.3500/-
03782 08416 15469 23042 23238
23937 47119 57627 60332 98824
4th Prize Rs.200/-
0264 2408 4395 4969 6018 6091 7201
7767 8945 9941
5th Prize Rs.100/-
0468 2321 5216 5647 6526 6810 7279
7597 9150 9329
6th Prize Rs.50/-
0171 1371 2811 4732 6362 7461 9370
0299 1517 2824 4737 6495 7567 9372
0300 1636 3023 4774 6608 7675 9430
0534 1734 3085 4819 6763 7712 9526
0673 1959 3121 5046 6765 7807 9546
0699 1977 3344 5169 7003 8024 9618
0734 2039 3357 5238 7053 8063 9773
0787 2061 3375 5271 7091 8150 9877
0820 2308 3429 5326 7101 8413 9879
0836 2317 3433 5398 7162 8514 9967
0952 2397 3499 5733 7256 8578
1044 2476 3630 5737 7257 8743
1215 2556 3656 5825 7273 8759
1247 2672 4518 6259 7323 8906
1266 2673 4707 6264 7425 9273

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 276779
2nd Prize Rs.7000/- 06435
3rd Prize Rs.3500/-
20350 24136 31966 38559 69076
72866 72880 85704 89779 95879
4th Prize Rs.200/-
0582 0756 1051 1078 2290 2438 4021
4130 5593 9766
5th Prize Rs.100/-
0291 0668 0853 2348 3186 3264 6456
7797 9662 9998
6th Prize Rs.50/-
0251 2350 3438 5334 6772 7683 8949
0320 2357 3561 5353 6846 7703 9005
0453 2392 3577 5588 6948 7772 9070
0569 2449 3605 5662 6962 7794 9144
0651 2555 3667 5782 7010 7808 9276
0751 2613 3695 5858 7013 7847 9301
0811 2680 3718 5864 7114 8200 9470
1017 2813 3755 6050 7142 8216 9530
1180 2910 3760 6240 7228 8396 9621
1301 3029 4029 6319 7273 8637 9917
1473 3046 4268 6368 7451 8734
1476 3074 4396 6482 7504 8773
1701 3298 5119 6508 7533 8861
1788 3409 5129 6542 7572 8866
2112 3434 5171 6584 7625 8935

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:11/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 419482
2nd Prize Rs.7000/- 83346
3rd Prize Rs.3500/-
07296 17523 49794 53336 63606
68559 69292 69523 73834 75264
4th Prize Rs.200/-
0400 1036 1168 1490 1567 3179 3252
7599 9094 9102
5th Prize Rs.100/-
0068 0162 0379 2130 4719 7285 7368
7369 9467 9493
6th Prize Rs.50/-
0252 1269 2751 4376 6452 7764 8882
0322 1329 2885 4497 6538 7819 8927
0332 1428 2950 4647 6559 7839 9098
0443 1480 3020 4936 6612 7917 9169
0544 1600 3181 4965 6886 7933 9337
0597 1953 3204 5042 6997 8087 9439
0605 1959 3264 5062 7101 8126 9649
0688 1964 3515 5356 7108 8258 9729
0786 2105 3584 5603 7137 8304 9808
0858 2386 3918 5767 7467 8415 9827
1127 2387 4061 5773 7607 8458
1170 2513 4078 5779 7704 8547
1175 2567 4159 5809 7709 8589
1202 2574 4176 5909 7732 8710
1263 2721 4230 5937 7763 8745

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 735823
2nd Prize Rs.7000/- 69192
3rd Prize Rs.3500/-
05371 12238 34025 34080 57502
68295 74555 93697 95403 97346
4th Prize Rs.200/-
0628 0658 2285 3498 5968 6027 7447
7516 8818 9158
5th Prize Rs.100/-
0058 0297 1489 2198 3393 4225 4882
8412 8562 9575
6th Prize Rs.50/-
0031 1608 3772 5759 7023 8108 9438
0032 1731 4265 5846 7181 8191 9441
0198 1956 4362 5972 7191 8214 9456
0483 1958 4463 5973 7224 8233 9495
0704 1971 4585 6119 7477 8257 9504
0728 2063 4914 6317 7482 8349 9516
0754 2341 4960 6325 7487 8365 9523
0797 2441 5100 6373 7503 8764 9714
0911 2609 5180 6577 7751 8847 9721
0933 2705 5193 6650 7756 8869 9976
0942 3106 5279 6719 7770 8932
1017 3163 5315 6797 7799 9044
1333 3415 5367 6814 7829 9074
1482 3750 5559 6902 7888 9080
1495 3767 5755 6970 8095 9284

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:11/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 739611
2nd Prize Rs.7000/- 29838
3rd Prize Rs.3500/-
02049 25914 31146 32040 41114
47580 52146 52728 55343 71691
4th Prize Rs.200/-
1133 2527 4029 4895 5647 6559 6711
7187 8582 9474
5th Prize Rs.100/-
0595 1996 2853 3494 4279 6080 7812
7888 8392 8534
6th Prize Rs.50/-
0049 1773 3211 4237 5943 7460 9008
0060 1925 3220 4578 5957 7509 9171
0158 1982 3228 4660 6009 7707 9326
0468 2048 3268 5051 6104 7737 9331
0517 2052 3324 5128 6147 8090 9415
0526 2066 3372 5195 6148 8099 9543
0564 2325 3393 5302 6182 8135 9673
0768 2374 3511 5339 6325 8154 9691
0777 2489 3547 5507 6333 8436 9699
0853 2648 3704 5567 6482 8444 9832
1087 2769 3871 5599 6532 8638
1203 2879 3911 5654 6672 8701
1331 2897 3943 5662 6695 8717
1347 2976 3961 5829 6824 8787
1576 3177 4151 5918 6966 8808

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 364545
2nd Prize Rs.7000/- 58747
3rd Prize Rs.3500/-
21737 37766 40221 40796 45450
46329 61455 80863 85214 94080
4th Prize Rs.200/-
0909 3574 4426 4558 4598 5491 6976
7223 8804 8832
5th Prize Rs.100/-
1306 2010 3413 3668 4102 5259 5293
7322 9024 9143
6th Prize Rs.50/-
0046 1180 3054 4554 6371 7402 9244
0135 1231 3074 4792 6382 7407 9300
0190 1465 3081 4793 6403 7538 9358
0206 1474 3095 4796 6481 7678 9410
0216 1532 3153 4903 6487 7748 9426
0292 1566 3418 4983 6579 7827 9442
0366 1717 3776 5117 6598 7966 9531
0663 1771 3823 5348 6607 7990 9615
0692 1990 4047 5375 6998 7991 9945
0767 2031 4061 5386 7024 8103 9985
0801 2165 4081 5395 7047 8286
0811 2368 4262 5537 7074 8650
0877 2523 4270 5680 7100 8656
0999 2652 4278 5709 7318 8890
1141 2779 4365 5762 7372 8930

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:11/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 735827
2nd Prize Rs.7000/- 68127
3rd Prize Rs.3500/-
13310 24272 35209 46195 57151
57362 68863 79719 81433 92274
4th Prize Rs.200/-
1442 1960 2245 3333 3581 5670 5781
6231 7196 8937
5th Prize Rs.100/-
3023 3097 3356 3383 3414 3657 4782
5885 6559 7130
6th Prize Rs.50/-
0035 1834 3218 4461 5182 6955 8761
0060 1966 3265 4557 5277 7161 8784
0061 2067 3334 4602 5586 7417 8868
0189 2085 3418 4624 5597 7459 9091
0382 2206 3480 4682 5604 7566 9522
0386 2372 3488 4767 5620 7568 9552
0506 2390 3501 4850 5851 7761 9558
1098 2473 3539 4852 6045 7848 9705
1305 2487 3666 4866 6066 8180 9978
1424 2527 3709 4886 6092 8208 9982
1463 2610 3815 4935 6119 8272
1621 2753 3848 4997 6337 8314
1636 2781 3983 5021 6567 8353
1745 2902 4102 5043 6676 8386
1810 3186 4184 5174 6793 8442

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 256929
2nd Prize Rs.7000/- 56233
3rd Prize Rs.3500/-
12159 23370 34500 34865 45200
56696 67812 78963 89126 91505
4th Prize Rs.200/-
2236 2616 2986 3892 4300 4906 6235
6386 8328 8563
5th Prize Rs.100/-
0350 1599 2498 4846 5676 6326 8359
8467 8861 9993
6th Prize Rs.50/-
0036 1519 2425 3635 5468 6810 9288
0092 1540 2534 3739 5719 6920 9470
0267 1557 2641 3786 5775 7259 9492
0269 1614 2644 3805 5869 7336 9568
0412 1621 2674 4185 5927 7692 9600
0714 1934 2844 4243 5961 7822 9737
0816 1977 2967 4485 6094 7894 9814
1018 2006 3055 4687 6125 8219 9879
1150 2124 3112 4745 6236 8397 9938
1160 2178 3148 4821 6388 8446 9964
1273 2186 3237 5011 6430 8501
1282 2189 3311 5052 6538 8514
1322 2200 3329 5098 6654 8669
1410 2342 3344 5201 6701 8702
1432 2407 3523 5279 6755 9244

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
12-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 133 పేజీలు: 12 వెల: 6.50

వాత్యకేసులో ప్రముఖ నటుడు అరెస్టు 5లో

18న వారణాసికి ప్రధాని మోడీ

# ప్రజాతీర్పు అపూర్వం

## ఎన్డీయె శాసనసభాపక్షనేతగా చంద్రబాబు ఏకగ్రీవం

మన రాజధాని అమరావతే.. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తాం

కేంద్రం సహకారంతో పోలవరం పూర్తి చేస్తాం

ప్రధాని మోడీ, ఎన్డీయె నేతలు వస్తున్నారు

ఇది ఓ అద్భుత కలయిక అంటూ పవన్‌ను ప్రశంసించిన చంద్రబాబు



మంగళవారం విజయవాడలో జరిగిన ఎన్డీయె శాసనసభ పక్ష సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు. చిత్రంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్, రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు ఇవ్వని అపూర్వమైన తీర్పును ప్రజలు అందించారని,ఇది తానెన్నటికి మరువలేని విషయమని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు.ఇక రాష్ట్రంలో మూడు రాజధానుల ఆటలాడే పరిస్థితి లేదన్నారు.అమరావతే రాజధానిగా ఉంటుందన్నారు.విశాఖను ఆర్థిక, ఆధునిక రాజధానిగా చేసుకుందామన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ,బిజెపి మహాకూటమి శాసనసభా పక్ష బేటీ విజయవాడ ఎ-వన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది.ఈ బేటీలో చంద్రబాబు కూటమి శాసనసభా పక్షనేతగా ఎన్నుకున్నారు. సీఎం అభ్యర్థిగా ఎన్నుకున్నారు.ఆయన పేరును జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రతిపాదించగా,మూడు పార్టీల ఎంఎల్ఏలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఆయన కూటమి శాసనసభా పక్షనేతగా చంద్రబాబు ఎన్నికైనట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు.ఈ ఏకగ్రీవ తీర్మానాన్ని కూటమి నేతలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పంపనున్నట్లు వెల్లడించారు.బుధవారం ఉదయం 11.27గంటలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 14 ఏళ్ళు సీఎంగాను,15 ఏళ్ళు ప్రతిపక్షనేతగా ఉన్నాను. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని ముందుకు వెళ్ళాం అన్నారు. ఏపీలో చాలా సమస్యలు ఉన్నాయి. రాష్ట్రం పూర్తిగా శిథిలమైందన్నారు. ఆర్థికంగా సంక్షోభంలో ఉందన్నారు.అన్ని వర్గాలు దెబ్బతిన్నాయి.రైతులు అప్పుల పాలయ్యారు.పదేళ్ళ తరువాత రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితి ఉందన్నారు.కక్షపూరిత రాజకీయాల లేకుండా నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్ళాలన్నారు.మూడు రాజధానులంటూ ఆటలాడే పరిస్థితి ఉండదన్నారు.ఓటర్లు ఇచ్చిన తీర్పు రాష్ట్ర చరిత్రలో నిలుస్తుంది.పదవి వచ్చిందని విర్రవీగితే ఇదే పరిస్థితి వస్తుందన్నారు.తప్పుచేసిన వారిని క్షమిస్తే అలవాటుగా మారుతుంది.వారికి చట్టపరంగా శిక్ష పడాల్సి ఉందన్నారు.విధ్వంస,కక్ష రాజకీయాలను ప్రక్షాళన చేయాలన్నారు. నా కుటుంబానికి తీరని అవమానం జరిగింది.గౌరవ సభకాదు, కౌరవ సభ అని చెప్పి బయటకు వచ్చాను. మళ్ళీ గెలిచి గౌరవంగా సభలో అడుగు పెడతా >>2

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఉ.11.27 గం.

వేదిక: కేసరపల్లి ఐటిపార్క్ గ్రౌండ్స్

ప్రత్యేక అతిథులు: ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, నడ్డా, చిరంజీవి, రజనీకాంత్

## భారీ భద్రతా ఏర్పాట్లు

**గన్నవరం, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాల్గవసారి ప్రమాణస్వీకారం చేస్తున్న చారిత్రక ఘట్టానికి సర్వంసిద్ధం అయ్యింది. గన్నవరం మండలం కేసరపల్లి ఐటి పార్కు సమీపంలో ప్రమాణస్వీకారోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా దేశ ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా తదితర ప్రముఖులు హాజరుకానున్నందున భారీభద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాణస్వీకారోత్సవ బహిరంగసభ వద్ద ప్రధాన వేదికను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. బహిరంగసభా ప్రాంగణంలో భారికేడ్లు ఏర్పాటు చేసి వివిఐపిలు, విఐపిలు, మీడియా, అధికారులు, పార్టీకార్యకర్తలను ప్రజల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలు సిద్ధం చేసారు. గ్యాలరీల్లోకి చేరుకునేందుకు ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేసారు. గత ఐదురోజులుగా వివిధ ప్రభుత్వశాఖల కార్యదర్శులు, కమిషనర్లు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ >>2



చంద్రబాబు ప్రమాణస్వీకారానికి సిద్ధమైన వేదిక



## ప్రమాణోత్సవానికి విశిష్ట అతిథిగా చిరంజీవి

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి అగ్ర కథానాయకుడు చిరంజీవి హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశిష్ట అతిథిగా హాజరుకావాలని కోరుతూ చిరంజీవి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈరోజు సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన విజయవాడ వెళ్లనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లనున్నట్లు తెలుస్తుంది. రామ్‌చరణ్ కూడా హాజరుకానున్నారు. మరోవైపు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం ఉదయం 11.27 నిమిషాలకు సీఎంగా బాబు ప్రమాణ >>2



ఈఏపీసెట్ పరీక్షా ఫలితాలు విడుదల దృశ్యం

## ఇఎపి సెట్ ఫలితాలు విడుదల

ఇంజినీరింగ్: 75.51%

అగ్రికల్చర్: 84.81%

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్,అగ్రికల్చర్,ఫార్మా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీ సెట్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి,ఈ ఫలితాలను ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జె.శ్యామలరావు,ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొపెసర్ కె.రామ్మోహనరావు, జేఎన్టీయూ కాకినాడ వీసీ ప్రొపెసర్ జీవీఆర్ ప్రసాదరాజు తదితరులు విడుదల చేసారు.ఈ పరీక్షకు 3.62 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 3.39లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు.ఇంజినీరింగ్ విభాగంలో 1,95,092 మంది విద్యార్థులు(75.51) అర్హత సాదించగా,అగ్రికల్చర్ విభాగంలో 70,352 మంది(84.11శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. పలువురు విద్యార్థులు అసాధారణ ప్రతిభతో టాప్-10 ర్యాంకుల్లో నిలిచి సత్తా చాటారు. వీరిలో పలువురు తెలంగాణా విద్యార్థులు ఉన్నారు.ఇంజినీరింగ్‌లో టాప్ ర్యాంకుల వివరాలు ఇలా ఉన్నాయి. మాకినేని జిష్ణు సాయి(గుంటూరు జిల్లా),మురసాని సాయి యశ్వంత్‌రెడ్డి(కర్నూలు), బోగాలపల్లి సందేశ్(ఆదోని), పాలగిరి సతీష్‌రెడ్డి(బుక్కరాయ సముద్రం,అనంతపురం),కోమిటినేని మనీష్ చౌదరి(గుంటూరు),యప్పా లక్ష్మీనర సింహారెడ్డి(సిద్దిపేట,తెలంగాణ)గోల్ల >>2



మంగళవారం గవర్నర్ నజీర్‌ను కలుసుకొని లేఖ అందజేస్తున్న కూటమి నేతలు అచ్చెన్నాయుడు, మనోహార్, పురందేశ్వరి

# చంద్రబాబుకు గవర్నర్ ఆహ్వానం

## ఎన్డీయె పక్షనేతగా ఎన్నిక లేఖను అందజేసిన కూటమి నేతలు

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్డీఏ శాసనసభాపక్ష నేత నారా చంద్రబాబుని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆహ్వానించారు. చంద్రబాబునాయుడు సోమవారం సాయంత్రం ఆయనను కలుసుకుని ప్రభుత్వం ఏర్పాటు >>2

# ప్రజలు మెచ్చేపాలన అందిద్దాం

## అభివృద్ధిని సమష్టిగా ముందుకు తీసుకు వెళ్దాం: జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధిని సమిష్టిగా ముందుకు తీసుకుని వెళ్ళాల్సిన బాధ్యత,అవసరం ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలపై ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు.రాష్ట్ర ప్రజలు కూటమికి అద్భుతమైన మేజార్టీని ఇచ్చారు.అయిదు కోట్ల ప్రజలు మన మీద ఆశలు పెట్టుకున్నారన్నారు. వ్యక్తిగతదూషణలకు, కక్షసాధింపులకు ఇది సమయం కాదన్నారు.మనమంతా అపార పరిపాలన దక్షుడు చంద్రబాబు నేతృత్వంలో ముందుకు అడుగులు వేద్దామన్నారు.విజయవాడ ఏ-వన్ కన్వెన్షన్ హాల్:లో జరిగిన ఎన్డీఏ కూటమిలో పవన్ ఉద్వేగంతో మాట్లాడుతూ అహంకారులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.తప్పు చేసిన వారిని వదలం చట్టపరమైన చర్యలుంటాయి.అయితే ఎవ్వరిపైనా వ్యక్తిగతంగా కక్షసాధింపు చర్యలుండవన్నారు.కూటమి అంటే ఎలా ఉండాల్లో ఎలా పనిచేయాలో కలిసికట్టుగా చూపించామని చెప్పారు.ఇదే రీతిలో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకుని వెళ్దామన్నారు.ఈ సమిష్టి విజయాన్ని నేను ముందే చెప్పాను.ఇప్పటంలో నేను నొక్కి చెప్పాను ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వని,అందు కోసం అందరిని కలుపుకుని ముందుకు సాగిపోతానన్నారు.అదే మాటపై నిలబడ్డాం,ఒడిదుడుకులను ఎదుర్కొన్నాం, ధైర్యంగా నిలబడ్డాం,గెలుపును అందుకున్నా మన్నారు.ప్రజల పక్షాన నిలిచినందున చంద్రబాబుగారిని జైళ్ళోపెట్టారు.ఇబ్బందులు పెట్టారు.ఆయన భయపడలేదు.,మనం భయపడలేదు.ఆయనతోనే కలిసి ముందుకు నడుస్తామన్నారు.అనుకున్నవి సాధించి తీరతామన్నారు.ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకునే ఆత్మస్థయిర్యం మాకుంది.అనుకున్నవి చేసి చూపిస్తామన్నారు.మనం విడివిడి పార్టీలుగా ఉన్నా కూటమి భాగస్వాములం ఆ దిశలో కలిసి ముందుకు సాగుదామన్నారు..మనం సాధించిన విజయాలకు ప్రధాని మోడీ,అమిత్‌షా అండగా నిలిచారన్నారు.కేంద్రంలో మన మంత్రులు ముగ్గురు కీలక శాఖలో ఉన్నారు.మన రాష్ట్రానికి రావాల్సిన పథకాలు,నిధులు,హామీలు రప్పించుకుందామన్నారు.ఈ కార్యక్రమానికి ముందు మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ ఎంఎల్ఏల సమావేశంలో పవన్ కల్యాణ్‌ను జెఎస్పీ శాసనసభా పక్షనేతగా ఎన్నుకున్నారు.ఆయన పేరును తెనాలి శాసనసభ్యుడు నాదెండ్ల మనోహార్ ప్రతిపాదించారు.ఈ సందర్భంగాను జనసేనాని మాట్లాడుతూ మన నిర్ణయాలన్ని సమిష్టిగా ఉండాలన్నారు.ప్రతి ఆలోచించిన తరువాత ఆ దిశలో నిర్ణయం తీసుకుం దామన్నారు.



మంగళవారం విజయవాడలో జరిగిన కూటమి సమావేశంలో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్



## 24 నుంచి ప్రత్యేక పార్లమెంటు!

**న్యూఢిల్లీ, జూన్ 11:** కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరింది. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. అంతకంటే ముందుగా కొత్తగా ఎన్నికైన ఎంపిలు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. వీటికోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకు వీటిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జూన్ 24,25 తేదీల్లో >>2



మంగళవారం చంద్రబాబు నివాసంలో కేంద్రమంత్రులు అమిత్‌షా, నడ్డా తదితరులు

# అమిత్‌షాతో బాబు భేటీ

## అమరావతి చేరుకున్న పలువురు కేంద్రమంత్రులు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా,బుధవారం సీఎంగా బాధ్యతలను స్వీకరిస్తున్న చంద్రబాబు నడుమ మంగళవారం రాత్రి పొద్దుపోయే సమయంలో ఓ ప్రత్యేక లాంచ్‌లో కీలక బేటీ జరిగింది.రాష్ట్రంలో టీడీపీ,జనసేన,బిజెపికూటమిగా ఉన్న మంత్రివర్గ కూర్పు,ఆయా వాగ్దానాల అమలుపై స్పష్టతతో పాటు,ల్యాండ్ టైటిల్ యాక్ట్, ముఖ్యంగా మహిళలకు ఉచిత ప్రయాణం ఇతరంశాలకు సంబందించి కార్యచరణను పాటించడం. ప్రమాణ స్వీకారం అనంతరం సంతకం చేసే ఫైల్స్,ఎన్డీఏ జాతీయస్థాయి విధానాలకు భిన్న విధానాలు ప్రకటించకుండాపై అమిత్‌షా,చంద్రబాబు నడుమ చర్చ జరిగిందన్నారు.బేటీ అంశాలపై ఇంకా స్పష్టత లేదు.అమిత్‌షా ఈ రోజు బిజెపి జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జెపీ నడ్డా, కాపు జాగృతి నేత,బిజెపి తెలంగాణ మాజీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి బండిసంజయ్,కింజరపు రామ్మోహన నాయుడుతో పాటు ఈ రాత్రి ప్రత్యేక విమానంలో విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి చేరుకున్నారు.ఆయనకు ఇతర మంత్రులు టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు భారీ స్వాగతం పలికారు.బిజెపి నేతలు సీఎం రమేస్,సుజనా చౌదరి, సత్యకుమార్,టీజీ వెంకటేష్ తదితరులు స్వాగతం పలికిన వారు ఉన్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, జెపి నడ్డా, ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, సిద్ధార్థసింగ్, బిఎల్ సంతోష్‌లకు చంద్రబాబు ఘనస్వాగతం పలికారు. కాగా బుధవారం సిఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అతిరథ మహారథులు హాజరుకానున్నారు. ప్రధాని మోడీతోపాటు కేంద్ర మంత్రులు అమిత్‌షా, జెపి నడ్డా, జితిన్‌రామ్ మంజి, చిరాగ్ పాశ్వాన్, నితిన్ గడ్కరీ, >>2



కాన్వాయ్ వెంట పరుగు తీసిన మహిళతో కరచాలనం చేస్తున్న చంద్రబాబు

# బాబును చూడాలంటూ కాన్వాయ్ వెంట మహిళ

## కారును ఆపి పలుకరించిన చంద్రబాబు 2లో

వార్త

ఏ రాయిని విసిరాం అని కాదు చూడాల్సింది.
యుద్ధానికి అది తనవంతు సాయం
చేసిందా లేదా అనేది చూడాలి.

-విండ్సర్

# సూత్రధారులే మూలం


చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజమనిపిస్తున్నది. ఆర్థిక, అంగ, అధికార రాజకీయ బలం ఉన్నవారుతప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవజాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారాన్ని నియంత్రించడంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలు ఉన్నాయి. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ లాంటి విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. ఇటీవల కాలంలో చెన్నై, ముంబాయి, బెంగళూరు, తదితర నగరాల్లోని విమానాశ్రయాల్లో తరచుగా మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. వాటి విలువ యేడాదికి వెయ్యి కోట్లకుపైనే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ మధ్య ఒకసారి కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అధికార వర్గాల అంచనా. మొన్న బెంగళూరులో ఒక రేవ్‌పార్టీలో పాల్గొన్నవారిలో అధికశాతం మాదకద్రవ్యాలు సేవించిన వారేనని దర్యాప్తులో బయటపడింది. దాదాపు వందమందికిపైగా అక్కడ రేవ్ పార్టీలు చేసుకుంటున్నా పోలీసులు కానీ, నిఘా విభాగం కానీ పసిగట్టలేకపోయాయి. అర్ధరాత్రి మత్తు మైకంలో వారు సృష్టించిన శబ్దాల హోరుతో ఆ ప్రాంతమంతా తల్లడిల్లింది. దీంతో ఆ ప్రాంతంలో కాలనీవాసులు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసులు వచ్చి అక్కడ పరిస్థితి చూసి విస్తుపోయి పైఅధికారులకు సమాచారం ఇచ్చారు. దాదాపు మహిళలతో కలిపి వందమందికిపైగా పాల్గొన్నవారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి పరీక్షలు చేయిస్తే మత్తుసేవించినట్లు బయటపడింది. అందులో ఒక సినీ నటికూడా ఉండడంతో ఆమెనుకూడా అదుపులోకి తీసుకున్నారు. విమానాశ్రయాల్లోపట్టుబడుతున్నది కానీ, ఇలా రేవ్‌పార్టీలతో బయటకు వస్తున్నది కానీ అధికారుల తనిఖీల్లో పట్టుబడుతున్నాయే తప్ప ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవి కావు. ఇంత జరుగుతున్నా కొన్నిసార్లు పట్టుబడి జైళ్లకు వెళ్లినా ఈ రవాణా మాత్రం ఆగడం లేదు. మొన్న ఆ మధ్య ఇద్దరు మహిళలు సూట్‌కేస్‌లో రహస్యంగా వైర్‌బండిళ్ల మాటున తరలించే ప్రయత్నం చేశారు. ఆహారముసుగులో మత్తు పదార్థాలు పంపిణీ చేస్తున్న బాగోతం అసోంలో వెలుగు చూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హర్యానా, తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. ముంబాయి మహానగరం కొకైన్ కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించకతప్పడం లేదు. ఇక గంజాయిసాగు అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగానే సాగు చేస్తున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి గంజాయి పంటను ధ్వంసంచేస్తున్నా మళ్లీ యధావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న రైతులు, రైతుకూలీలు ఈ కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. అత్యంత విలువైన మాదకద్రవ్యాల వ్యాపారంలో కూడా పట్టుబడుతున్నది పాత్రధారులే. వారు వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేక పోతున్నారు. మాదకద్రవ్యాలు ఆఫ్ఘనిస్థాన్ నుండి ఆఫ్రికా మీదుగా భారత్ చేరుకొని వివిధ మార్గాల ద్వారా భారత్‌లోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. కొన్ని మాదకద్రవ్యాల ముఠాలు ఈశాన్య భారతంలో వివిధ తీవ్రవాద బృందాలకు నిధులు అందిస్తున్నాయి. ఇది దేశ భద్రతకు అత్యంత ప్రమాదకరంగా మారింది.మొత్తంమీద సరఫరా ముఠాల కదలికలపై నిఘా వేసి నియంత్రించాల్సిన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, పోలీసులు తదితర శాఖల మధ్య సమన్వయం లేకపోవడం కూడా ఈ మత్తుపదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. తెలంగాణాలో మత్తుపదార్థాల వినియోగం కానీ, రవాణాను కానీ ఉక్కుపాదంతో అణచివేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నారు. ఆచరణలో ఆ పరిస్థితులు కన్పించడం లేదు. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. చాపకిందనీరులా ఈ స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది.ఈ జాడ్యం ఇలా విస్తరించడం మానవజాతికే అత్యంత ప్రమాదకరం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించాల్సిన తరుణమిది. అన్నింటికంటే ముఖ్యంగా దర్యాప్తులో జరుగుతున్న జాప్యం, సాక్ష్యాల సేకరణలో లోపం తదితర కారణాలతో అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. దీంతో చట్టమన్నా, సంబంధిత అధికారులన్నా భయభక్తులు లేకుండాపోతున్నాయి. చట్టానికి మరింత పదును పెట్టాల్సిన సమయమిది. పట్టుబడుతున్న పాత్రధారులు కాకుండా సూత్రధారులను కూడా వెలికితీయాలి. అప్పటివరకు ఇవి ఆగే పరిస్థితులు కన్పించడం లేదు. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా యువతపై తీవ్ర ప్రభావం చూపి నేర ప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

ఒకరితో స్నేహం చేసేటప్పుడు నెమ్మదిగా ప్రారంభించాలి. స్నేహం కలిసిన తర్వాత మరెన్నడూ విడిచిపెట్టకూడదు.




సోక్రటీస్

ఏదైనా పనిలో లీనమైనప్పుడు, ప్రపంచంలోని ఏ విషయమూ నీలో చొరబడకూడదు.



చార్లెస్ కింగ్స్లే

# ప్రజావాక్కు



## చెరువు భూముల రీసర్వే జరగాలి!

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో గతఅయిదు సంవత్సరాలుగా చెరువులు,కుంటలు ప్రభుత్వ పెద్దలసహకారంతో ఆక్రమణలకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. కొన్ని చోట్ల వారి సహకారంతో కూడా ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. మరికొన్ని చోట్ల ఇళ్లస్థలాలకు కూడా కేటాయింపులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. చెరువులు ఆక్రమణలకు గురైతే పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా నీటివనరులు లేకుండాపోయే ప్రమాదం ఉంది. భూగర్భజలాలు అడుగంటి తీవ్ర నీటికొరత ఎదుర్కోవలసిన దుస్థితి దాపురిస్తుంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో చెరువు భూముల సమగ్ర సర్వేచేయించి ఆక్రమణలను తొలగించాలి. అంతే కాకుండా చెరువులకు వర్షపు నీరు పారే వాగులు, వంకలను కూడా ఆక్రమణల నుంచి కాపాడాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి

గత ప్రభుత్వం ద్వారా 6100 బోధనా స్థానాల కోసం జారీ చేసిన డిఎస్సీ నోటిఫికేషన్ 2024లో చాలాలోపాలు ఉన్నాయి. తక్కువ పోస్టులతో టీచర్స్ నోటిఫికేషన్ విడుదల చేయడమే కాకుండానూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు రెండు సంవత్సరాల బోధన,శిక్షణా కాలంలో కేవలం నామమాత్రపు భృతిని మాత్రమే పొందవలసిన గత ప్రభుత్వ ఉత్తర్వుల వలన అనేక మంది నిరుద్యోగుల ఆశ యాలకు అన్యాయం చేయడం జరిగింది. అనేక ఉపాధ్యాయుల ఉద్యమాలు, పోరాటాల ద్వారా సాధించుకున్నహక్కు ఈ అప్రెంటీస్ విధానాన్ని రద్దుచేయడం. ప్రస్తుతం ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వం ఈషరతులను పునఃసమీక్షించి, అప్రెంటిస్ నిబంధనలను రద్దు చేయాలి.

-బడగల సురేష్, శ్రీకాకుళంజిల్లా

## ఉగ్రదాడి పిరికిపంద చర్య

జమ్మూకాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో యాత్రికుల బస్సుపై జరిగిన ఉగ్రదాడిఘటన పిరికి పందచర్య.బస్సు ప్రమాద వార్త ప్రతీ ఒక్కరిని తీవ్రంగాకలచివేసింది. ఈ క్రూరమైన చర్య మానవత్వానికి వ్యతిరేకంగా చేసిననేరం. ఉగ్రవాదులను పూర్తిగా మట్టుబెట్టాలి. ప్రతీ ఒక్కరూ ఈ ఘటనను ఖండించాలి. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో తొలగించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ప్రైవేట్ పెత్తనం

పాఠశాలలు తలుపులు తెరిచాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ని సౌకర్యాలు మెరుగుపరిచినా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకే పంపిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉనప్పటికీ ప్రధాన కారణం ప్రభుత్వ పాఠశాలలో టీచింగ్ ఉంటుంది, ప్రైవేట్ పాఠశాలలో కోచింగ్ ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు లీజర్ ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వాలు మారినప్పుడు ప్రభుత్వ విధానాలు, అత్యంత విధేయత కలిగిన ఉన్నతస్థాయి అధికారుల అత్యాశ,ఉత్తీర్ణత చూపించాలనే నిబంధన, ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థిని విద్యార్థులను రానివ్వకుండా చేస్తున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు ఎక్కువ వర్క్ ఉండేలా ఉపాధ్యాయులకు తక్కువ వరకు ఉండేలాంటి విధానాలు అవసరం. అప్రెంటీస్ విధానం వల్ల డిఎస్సీ 1996 సీనియర్ టీచర్లకు చాలాఅన్యాయం జరిగింది.దాదాపుగా 95 డిఎస్సీ వాళ్లకు మినహా ఎవరికీ పెద్దగా ప్రయోజనం కలగలేదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## అగ్నిమాపక కేంద్రాల కొరత

ప్రాణం పోయాల్సిన ఆస్పత్రులు, వినోదాన్ని అందించాల్సిన ప్లేజోన్లు చిన్నారుల ప్రాణాలను బలిగొనడం అత్యంత విషాదకరం. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో తొమ్మిది మంది చిన్నారులతో సహా 28 మంది బూడిద కుప్పగా మారడం, డిఎన్ఎ ఆధారంగా వారిని గుర్తించాల్సిన దుస్థితి రావడం బాధాకరం. అదే రోజు ఢిల్లీలోని వివేక్ విహార్‌లోని బాలల ఆస్పత్రిలో ఏడుగురు నవజాత శిశువులు సజీవ దహనమయ్యారు. 2018 నాటి ఫిక్కి అధ్యయనం ప్రకారం మనదేశంలోని పట్టణప్రాంతాల్లో అవసరమైన అగ్నిమాపక కేంద్రాలకంటే 40 శాతం కంటే తక్కువగా ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించాలి

చాలా పార్టీలు ఎన్నికలలో అధికారమే లక్ష్యంగా హామీలు ఇస్తుంటాయి. పైసలు అన్ని పప్పు బెల్లాలుగా పంచుతామని హామీలు గుప్పిస్తాయి. అది తమిళనాడులో మొదలు ఆంధ్రా, తెలంగాణ వరకు విస్తరించిన విషయమే. అయితే అలా కాకుండా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, కెసిఆర్ కిట్ లాంటి పథకాలు అమ్మఒడి లాంటి పథకాలు నిరంతరాయంగా చిరంతరాయంగా ఉండి తీర్చాల్సిన పథకాలు. ఉదాహరణకు కల్యాణలక్ష్మీ పథకం వల్ల పేదింటి ఆడబిడ్డ తండ్రికి వేన్నీళ్లలో చన్నీళ్లుగా ఉంటుంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# బాలకార్మిక వ్యవస్థను అంతం చేయడమెలా?

*మారిన కాలానికి అను గుణంగా విద్య నేర్చుకోకపోవడం వలన పనిచేసే రంగంలో నాణ్యతను కోల్పోయి అక్కడినుండి నెట్టబడి నిరుద్యోగులుగా తయారవుతారు. తరువాత వీరికి ఉపాధి దొరకక దొంగలుగా, స్మగ్లర్లుగా, గుండాలుగా, మాఫియా ముఠా సభ్యులుగా తయారయ్యే అవకాశాలుంటాయి. అసంఘటిత రంగంలో పనిచేసే కారణాన్న హక్కులు, కనీస వసతులు మృగ్యమవుతాయి. తేలిగ్గా మోసానికి గురవుతారు. వారికి కష్టానికి తగిన వేతనం లభించదు.శ్రమదోపిడీకి గురవుతారు. సామాజిక భద్రతాచర్యలు వర్తించవు. వేతనాలు అతి తక్కువ. పని పరిస్థితులు భయంకరంగా ఉంటాయి. పేదరికాన్ని తగ్గించాలి. తల్లిదండ్రులు, కుటుంబంలో వయోజనులు జీవనోపాధి పొందితే పిల్లలు పనిచేయాల్సిన అవసరం ఉండదు. పని చేసే బాలకార్మికులను గుర్తించి విద్యనందించాలి. చట్టాలను ఉల్లంఘించే వ్యక్తుల మీద, సంస్థల మీదచర్యలు తీసుకోవాలి. వీళ్లకు ప్రత్యేక పాఠశాలలు తెరవాలి.*

**డి.జయరామ్**

రష్యా, ఉక్రెయిన్, పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధాల వలన ఆయా దేశాల్లో ఎన్నో పాఠశాలలు మూతపడ్డాయి. ఎంతో మంది స్థానభ్రంశం చెందారు. అధిక సంఖ్యలో పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయారు. వీరందరూ బతుకు తెరువుకు తప్పకుండా ఏదో ఒక పని చేయవలసిందే. వీళ్లందరూ రేపటి బాలకార్మికులే. యుయన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యం 8.7ని ప్రపంచదేశాలు 2025 సంవత్సరం నాటికి బాలకార్మికుల నిర్మూలన చేయాలని లక్ష్యించింది. కాని ఇవే పరిస్థితులు కొనసాగితే ఈ లక్ష్యాన్ని చేరుకోవడం అసాధ్యం. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ 2002 సంవత్సరంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జూన్ 12గా నిర్ణయించింది. ఈ సంవత్సరం మన కట్టుబాట్లపై పనిచేద్దాం, బాలకార్మికులను అంతం చేద్దాం' అనే ఇతి వృత్తాన్ని తీసుకున్నారు. ఈరోజు బాలకార్మికులపై అవగాహన పెంచడానికి మార్పుకోసం ఉద్యమానికి, బాలకార్మికులు లేని భవిష్యత్తుకు సహకరించడానికి నిర్ణయాలు తీసుకుంటారు. కొన్ని దేశాలలో ఐదు నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారిని, ఇంకొన్ని దేశాలలో ఐదు నుండి 18సంవత్సరాల మధ్యలో ఉన్న వారిని బాలలుగా పరిగణిస్తారు. బాల్యాన్ని నాశనం చేసే రీతిలో బాలల శారీరక, మానసిక అభివృద్ధికి ఆటంకమై కనీస అక్షరాస్యతను వినోదాన్ని కూడా పొందని వారిని బాలకార్మికులని అంటారు. బాలకార్మిక వ్యవస్థ ఒక భారత దేశానికే పరిమితం కాలేదు.అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం బాలకార్మికులు ఉన్నారు.అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం వ్యాప్తంగా 16 కోట్ల బాలకార్మికులున్నారు. వీరిలో 6.3 కోట్లు బాలికలు, 9.7 కోట్లు బాలురు. వీరిలో 7.9 కోట్లు ప్రమాదకరమైన పరిశ్రమలలో పనిచేస్తున్నారు. ప్రపంచంలో వీరు ప్రతీ పది మందిలో తొమ్మిది మంది ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాలలో ఉన్నారు. అత్యధికంగా సబ్‌సహారాన్ ఆఫ్రికా ప్రాంతంలో 8.66కోట్లు నమోదయ్యారు. వీరిలో 70 శాతం వ్యవసాయరంగంలో 20 శాతం సేవారంగంలో, 10శాతం ఇతర పరిశ్రమలలో పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బాలకార్మికుల ప్రాబల్యం పట్టణ ప్రాంతాల్లో కంటే మూడు రెట్లు ఎక్కువ. నాడు, నేడు ఎప్పుడైనా ప్రధాన కారణం పేదరికమే. ఈ సమస్య 16, 17వ శతాబ్దాల నాటికే ఉందని చరిత్ర చెబుతుంది. పేద దేశాలలో పేద ప్రజలు వారి పిల్లలను ఆర్థిక అవసరాల కోసం వేరొకరికి అమ్మేసేవారు. కొనుగోలుదారులు పనులు చేయించుకునేవారు.ఇలాంటి బానిసలందరూ బాలకార్మికులే. పారిశ్రామిక విప్లవం తరువాత ఫ్యాక్టరీలలో పెద్దల కంటే తక్కువవేతనానికే పిల్లలు పనులలో కుదరడం వలన వీరి సంఖ్య పెరిగింది. తరువాత కాలంలో అన్నిరంగాల్లో బాలకార్మికులు పెరుగుతూ వచ్చారు. కోవిడ్ అనంతరం పెరిగిన ఆర్థిక అవసరాలు,పాఠశాలలు మూసివేతలు,ఇంటిపెద్దఉపాధి కోల్పోవడం, వ్యాపారంలో నష్టాలు, తల్లిదండ్రులమరణాలు, యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు బాలకార్మిక సంఖ్య వృద్ధికి దోహదపడ్డాయి. 2023సంవత్సరం చివరినాటికి వీరి శాతం పెరుగుతుందని ఐయల్ఓ తెలిపింది. నేడు ఎక్కువగా వ్యవసాయరంగం, గృహసంబంధ పనులు, బాణాసంచా, వస్త్ర, బొమ్మలు, గొడుగులు తయారీలోను, గనులు మైనింగ్ లాంటి రంగాలలో అధికంగా ఉన్నారు. ఇంకా వ్యవసాయ,




పాడి, మత్స్య, అటవీ, రిటైల్ రంగాలలో,రెస్టారెంట్, వస్తువులు లోడింగ్, చెత్తఏరుకోవడం, బూట్లు పాలిష్ చేయడం, పారిశ్రామిక యంత్రాల ఆపరేటింగ్‌లో, ఉప్పు,అద్దాలతయారీ పరిశ్రమలలోనూ ఉన్నారు. చైల్డ్‌ట్రాఫికింగ్ వలన అమ్మాయిలు వైశ్యవృత్తులలోకి, అబ్బాయిలను బిచ్చగాళ్లుగా మారుతున్నారు. కొన్నికుటుంబాలలో సంపాదించే వ్యక్తులు తక్కువగానూ, వారి మీద ఆధారపడేవారు ఎక్కువ మంది ఉండడం, చిన్నప్పుడే తల్లిదండ్రులు మరణించడం, రోడ్ల మీద వదిలివేయబడిన పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, తల్లిదండ్రుల నిరక్షరాస్యత, తరచూ పిల్లలతో పనికోసం వలసలు వెళ్లడం, పాఠశాలలు దూరంగా ఉండడం, వ్యవసాయరంగంలో పెద్దలకు సాయంగా పిల్లలను తోడుగా ఉంచుకోవడం మొదలైన కారణాలవలన పిల్లలు బాలకార్మికులుగా తయారవుతున్నారు. పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికి అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ కొన్ని హక్కులు ప్రసాదించింది. వీటిని బాలలకు అందచేయడంలో ప్రపంచం విఫలమైంది. హక్కులలో కొన్ని చూసినట్లయితే లింగ, జాతి, మతం, కులం, హోదాలతో సంబంధం లేకుండా అందరికీ విద్యను అందచేయాలి. పిల్లలకు వారికి నచ్చిన రంగంలో చదువుకోవచ్చు. ఇంకా జీవించే హక్కు, ఆర్థిక సామాజిక, పర్యావరణ, అభివృద్ధి హక్కులున్నాయి. కాని ఇవి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఇక మన దేశంలో రాజ్యాంగం బాలలకు కొన్ని హక్కులు కల్పించింది. ఆర్టికల్ 14లో సమానత్వం హక్కు, ఆర్టికల్ 15లో వివక్షతను వ్యతిరేకంగా ఉండే హక్కు, ఆర్టికల్ 21లో వ్యక్తిగత జీవించే హక్కు, ఆర్టికల్ 21(ఎ)లో ఆరుసంవత్సరాల నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ నిర్బంధ ఉచిత విద్యను పొందేహక్కు,ఆర్టికల్ 23లో శ్రమదోపిడీ నుండి రక్షించబడే హక్కు. ఆర్టికల్ 24లో 14 సంవత్సరాల వయసులోపు గల చిన్నపిల్లల చేత పరిశ్రమలలోనూ, గనులలోనూ, ఇతర ప్రమాదభరిత ఉత్పత్తి ప్రక్రియలలోను పనిచేయించరాదని, ఆర్టికల్ 45లో పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం వంటి హక్కులున్నాయి. అలాగే బాలకార్మిక వ్యతిరేక చట్టం 1986లో మనదేశం రూపొందించింది.మనదేశం చాలావరకూ బాలకార్మికులను తగ్గించింది. బాలకార్మికులు ఎక్కువగా ఉండడం వలన ఆయా దేశాల్లో వీరు విద్యకు నోచుకోకపోవడం వలన పేదరికంలోనికి నెట్టబడతారు. సరైన పోషకాహారం లేకపోవడం వలన శారీరకంగానూ, మానసికంగానూ, మేధోపరంగానూ అభివృద్ధి చెందలేరు. ఇవి అనేక వ్యాధులను కలిగిస్తాయి. మారిన కాలానికి అనుగుణంగా విద్య నేర్చుకోకపోవడం వలన పనిచేసే రంగంలో నాణ్యతను కోల్పోయి అక్కడినుండి నెట్టబడి నిరుద్యోగులుగా తయారవుతారు. తరువాత వీరికి ఉపాధి దొరకక దొంగలుగా, స్మగ్లర్లుగా, గుండాలుగా, మాఫియా ముఠా సభ్యులుగా తయారయ్యే అవకాశాలుంటాయి. అసంఘటిత రంగంలో పనిచేసే కారణాన్న హక్కులు, కనీస వసతులు మృగ్యమవుతాయి. తేలిగ్గా మోసానికి గురవుతారు. వారికి కష్టానికి తగిన వేతనం లభించదు.శ్రమదోపిడీకి గురవుతారు. సామాజిక భద్రతాచర్యలు వర్తించవు.వేతనాలు అతి తక్కువ. పని పరిస్థితులు భయంకరంగా ఉంటాయి.పేదరికాన్ని తగ్గించాలి. తల్లిదండ్రులు, కుటుంబంలో వయోజనులు జీవనోపాధి పొందితే పిల్లలు పనిచేయాల్సిన అవసరం ఉండదు. పని చేసే బాలకార్మికులను గుర్తించి విద్యనందించాలి. చట్టాలను ఉల్లంఘించే వ్యక్తుల మీద, సంస్థల మీదచర్యలు తీసుకోవాలి. వీళ్లకు ప్రత్యేకపాఠశాలలు తెరవాలి.సరైన పోషకాహారం అందేటట్లు చూడాలి.మానసిక వైద్యులచే కౌన్సిలింగ్ ఇప్పించాలి. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ పనిని చేయలేవు. స్వచ్ఛంద సంస్థలు సమాజంలో ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. ఈ అనాగరిక బాలకార్మిక వ్యవస్థను అంతం చేయాలి. ●

# ఢిల్లీలో సామాజికం, గల్లీలో భూస్వామికం!

**బారి అశోక్ యాదవ్**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ప్రచార హస్త్రాలుగా కాంగ్రెస్‌పార్టీ తీసుకున్న రాజ్యాంగ రక్షణ, సామాజిక న్యాయం, కులగణన అనేఅంశాలు ఆ పార్టీకి జీవగంజిపోశాయి. దశాబ్దాలుగా ఆదరణకు నోచుకోని వెనుకబడిన కులాల అభ్యున్నతే కాంగ్రెస్‌ని తిరిగి నిలుపగలదని, చారిత్రకంగా వెనుకబడిన కులాలను వారు విస్మరించిన విధానాన్ని సమీక్షించుకోవడంలో తప్పులేదు. వివిధ రాష్ట్రాల్లో అఖిలేష్ యాదవ్, సిద్ధా రామయ్య, స్టాలిన్ లాంటి నాయకుల సహకారాలతోనే వారు ఈ రోజు గౌరవించదగ్గ సీట్లు గెలిచారన్నది వాస్తవం. ఉత్తరప్రదేశ్‌లో మండల్ ఉద్యమ వారసుడు అఖిలేష్ యాదవ్ ధాటికి రాజకీయ ఉద్దండలు ఎవరు తాలలేకపోయారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌లో ఇటువంటి పరిస్థితులు పరిణమిస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం భిన్న వైఖరిని కనబరుస్తుంది.సామాజిక తెలంగాణ, ప్రజాపాలన పేరుతో ఏర్పడిన ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని కేవలం ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి పరిమితం చేసుకోని వారివారి కుటుంబాలలో సమాన వాటాలు పంచుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మెజారిటీ వర్గపు ప్రజల ప్రాతినిధ్యం లేని ప్రజాప్రభుత్వం నడపడం తెలంగాణ కాంగ్రెస్‌కే సాధ్యమవుతుంది. ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరుతో అగ్రకులాలకే పట్టంకట్టిన పార్టీలు ఎంపి నామినేటెడ్ పదవుల్లో పూర్తిగా విస్మరించి బిసిలను కేవలం ఓట్లేసే యంత్రాలుగానే చూస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దూషించిన నాయకులను,అధికారులనే తిరిగి నియమించుకుంటూ ఆరునెలలోనే ప్రజామన్నలను కోల్పోయిందిప్రభుత్వం. ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా భారీ ప్రజాకర్షణ హామీలిచ్చిన కాంగ్రెస్ వాటి అమలులో సతమతమవుతుంది. ఉద్యమకారులకు ప్రభుత్వం లోభాగస్వామ్యం చేస్తామన్న ప్రభు త్వం వారిని గుర్తించడంలోనే విఫలమైంది. ప్రభుత్వ ఏర్పాటులో విద్యార్థి నిరుద్యోగుల పాత్ర ఎనలేనిది. ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రెండులక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న నాయకులు ఇప్పటికీ




కొత్తగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేకపోవడంవారిప్రభుత్వ ప్రతిష్టకు నిదర్శనం. విద్యావ్యవస్థను పునరుద్ధరిస్తామన్న ప్రభుత్వ నూతన విద్యాసంవత్సరం మొదలవుతున్నా ఇంత వరకు పాఠశాల, ఉన్నత విద్యను పట్టించుకున్న పాపానపోలేదు. రుతుపవనాల ఆగమనంతో గ్రామాలలో వ్యవసాయ పనులుమొదలు పెట్టి సన్న,చిన్నకారు రైతులు పెట్టుబడి సాయానికి ఎదురు చూస్తున్నారు. రైతుభరోసా పేరున యేటా ఎకరానికి 15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ గెలిచాకవస్తున్న రెండో కారుపంటకుకూడా హామీలను అమలుచేసే ఆలోచనచేయట్లేదు. రాష్ట్రంలో 60శాతానికి పైగా ఓట్లు కలిగిన వెనుకబడిన కులాలను ఆకర్షించ డానికికర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధారామయ్య సమక్షంలో కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ని ప్రకటించారు. ఇన్ని రోజులు రాజకీయ అధికార విస్మరణకు గురైన బిసికులాలకు సామాజిక తెలంగాణ నిర్మాణంపేరుతో అధికారంలో భాగస్వాములను చేస్తామన్న హామీలతో ఆశలుచిగురించి కొత్తప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారుప్రజలు. కోరుకోని తెచ్చుకున్న నూతన ప్రభుత్వంలో ఆశించిన హామీలేని ఇంకా ఆచరణకు నోచుకోలేదు. ఎన్నికలముందు కులగణన చేస్తామన్న నాయకులు అధికారమొచ్చాక సాధ్యాసాధ్యా లను పరిశీలించకుండానే కేవలం బిసికులగణన చేస్తామని అసెంబ్లీలో తీర్మానంచేయడం ఆశ్చర్యకరం.అత్యంత వెనుకబడిన కులాలకు మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తామని బిసికార్పొరేషన్ నుండిపదిలక్షల రుణసౌకర్యం కల్పిస్తామన్న ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. స్థానిక సంస్థలతోపాటు ప్రభుత్వసివిల్ కన్‌స్ట్రక్షన్‌లలో మేయింటెనెన్స్ కాంట్రాక్టులలో 42శాతంరిజర్వేషన్లు అమలుచేస్తామన్న ప్రభుత్వం వీటినిఅమలు చేయకుండానే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించి చేతులుదులుపుకునే ప్రయత్నంచేస్తుంది. ఇకనైనా బిసిలు జాగురుకతతో ఉండివారి వాటాకోసం పోరు చేయాలి. ●

# ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకం



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో ఏ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీరాలేదు. గత రెండులోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ స్వయంగాప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించినా ఈ లోక్‌సభ ఎన్నికలలో 240 లోక్‌సభ స్థానాలలో గెలిచి మెజార్టీకి 32 స్థానాల దూరంలో నిలబడిపోయింది. కాబట్టి ఒక దశాబ్దం తర్వాత మరొకసారి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు అయింది. 2014, 2019లో కేంద్రంలో ఏర్పాటు అయిన ఎన్డీయే ప్రభుత్వానికి ప్రస్తుతం ఏర్పాటు అవుతున్న ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వానికి స్పష్టమైన తేడా కనిపిస్తుంది. బిజెపికి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీ లేకపోవడం వలన ఎన్డీయే మిత్రపక్షాల సహకారంతో మాత్రమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. కాబట్టి గత రెండు ఎన్డీయే ప్రభుత్వాలకి భిన్నంగా ఈ ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం కనిపిస్తుంది. ఈ లోక్‌సభ ఎన్నికలకు ముందు జాతీయ స్థాయిలో 28 పార్టీలతో ఏర్పాటైన ఇండియా కూటమి కూడా అనూహ్య విజయాలను సాధించి బలమైన పక్షంగా ఎదగడంతో భవిష్యత్తులో దేశ రాజకీయాలలో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. జాతీయ రాజకీయాలలో రెండు బలమైన కూటములు రాజకీయాలను రక్తి కట్టించబోతున్నాయి. భారతీయ జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మరొక 32 లోక్‌సభ స్థానాలు అవసరమవుతాయి. అయితే భారతీయ జనతాపార్టీతో ఉన్నఎన్డీయే భాగస్వామ్యపక్షాలు 52లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాయి. కాబట్టి ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామ్యపక్షాలు కీలకం కాబోతున్నాయి. మొత్తం ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలిచిన 52 లోక్‌సభ స్థానాలలో తెలుగుదేశం పార్టీ గెలిచిన 16 లోక్‌సభ స్థానాలు, జెడియు గెలిచిన 12 లోక్‌సభ స్థానాలు, శివసేన గెలిచిన 7లోక్‌సభ స్థానాలు, లోక్‌జనశక్తి పార్టీ గెలిచిన 5 లోక్‌సభ స్థానాలు కీలకపాత్ర పోషించబోతున్నాయి. ఈ నాలుగు పార్టీలు గెలిచిన 40లోక్‌సభ స్థానాలే ప్రభుత్వ ఏర్పాటులో కీలక భాగస్వామ్యం. ఈ నాలుగు పార్టీల మద్దతు లేకుండా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలు దాదాపులేవు. ఎన్డీయే గెలిచిన 292 లోక్‌సభ స్థానాల నుండి ఈనాలుగు పార్టీల మద్దతును మినహాయిస్తే ఎన్డీయే బలం 252 లోక్‌సభ స్థానాలకే పరిమితం అవుతుంది.కాబట్టి కేంద్రంలో బిజెపి తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్ ఏక్‌నాథ్ షిండే చిరాగ్ పాశ్వాన్‌ల మద్దతు కీలకంగా మారింది. 38పార్టీల ఎన్డీయే కూటమిలో బిజెపి తరువాత చెప్పుకోదగిన లోక్‌సభ స్థానాలు గెలిచింది కూడా ఈ నాలుగు పార్టీలే. ఈ నాలుగు పార్టీలు తమ 40 లోక్‌సభ స్థానాల బలంతో ఇండియా కూటమికి మద్దతు



ఇచ్చినా ఇండియా కూటమి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. కాబట్టి కొత్త ప్రభుత్వ ఏర్పాటులో ఈ నాలుగు పార్టీలే కీలకం. అలాగే ఈ నాలుగుపార్టీల అధినేతలు దేశ రాజకీయాలలో భవిష్యత్తులో చక్రం తిప్పబోతున్నారు. కాబట్టే కేంద్రమంత్రివర్గ ఏర్పాటులో ఈ నాలుగు పార్టీలకు అవకాశం కల్పించి ఆరుమంత్రి పదవులు కేటాయించారు. దేశంలో ఉన్న ఆరు జాతీయ పార్టీలు 346 లోక్‌సభ స్థానాలలో గెలుపొందితే ప్రాంతీయ పార్టీలు 196 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి ఈ లోక్‌సభ ఎన్నికలలో తమ బలాన్ని పెంచుకున్నాయి. ఎన్డీయే కూటమిలోని ప్రాంతీయ పార్టీలు 52లోక్‌సభ స్థానాలలో విజయంసాధిస్తే ఇండియా కూటమిలో కూడా ప్రాంతీయ పార్టీలదే హవా. ఇండియా కూటమిలోని ప్రాంతీయ పార్టీలు దరిదాపు 128 లోక్‌సభ స్థానాలలో జయకేతనం ఎగరవేసినాయి. ఏ కూటమిలో లేని మరొక ఏడు పార్టీలు 10 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించినాయి. సమాజ్‌వాది లాంటి ప్రాంతీయ పార్టీ 37 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి బిజెపి, కాంగ్రెస్‌పార్టీల తరువాత లోక్‌సభలో మూడవ అతిపెద్ద పార్టీగా అవతరించింది.అలాగే తృణమూల్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం కూడా లోక్‌సభలో తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకొని సత్తాచాటాయి. ప్రాంతీయ పార్టీల సహకారం లేకుండా ఏ కూటమి కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసే స్థితిలో లేకపోవడం ప్రాంతీయ పార్టీలబలాన్ని చాటిచెబుతుంది. మోడీ ప్రధానిగా మూడోసారి ఏర్పడుతున్న ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వ సుస్థిరతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ మనుగడ చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్, ఏక్‌నాథ్ షిండే,చిరాగ్ పాశ్వాన్‌లపై ఆధారపడిఉంది. మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం నిలబడే అవకాశం మళ్లీ గెలిచే అవకాశాలు కనిపించడంలేదు.పల్టీరామ్‌గా పేరుగాంచిన నితీష్‌కుమార్ ఎంతకాలం మోడీప్రభుత్వానికి మద్దతిస్తారో అనే విషయంలో స్పష్టత లేదు. గతంలో మోడీ ప్రభుత్వం రామ్‌విలాస్ పాశ్వాన్ మరణించిన తర్వాత అతని సోదరుడు పశుపతి పాశ్వాన్‌నీ కేంద్రమంత్రివర్గంలోకి తీసుకొని చిరాగ్ పాశ్వాన్‌నీ ఘోరంగా అవమానించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకహోదా లాంటి కీలక హామీ విభజన చట్టంలో ఉన్నహామీలు నెరవేర్చకపోతే చంద్రబాబు నాయుడు మద్దతు కొనసాగడంపైకూడా అనుమానాలు ఉన్న నేపథ్యంలో గతంలో చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్ కాంగ్రెస్‌తోకూడా కలిసిపనిచేసిన నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వమనుగడ ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు. కేంద్రమంత్రివర్గ ఏర్పాటు తరువాత ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి ఒక్క మంత్రి పదవి, అది సహాయ మంత్రి పదవి కేటాయించడంతో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత ప్రఫుల్లపటేల్ అసంతృప్తి వ్యక్తం చేశారు.భాగస్వామ్య పార్టీలకు సముచితమైన స్థానం కల్పించడం కోరుతున్న మంత్రిత్వశాఖలు కేటాయించడం కూడా మోడీకి అంతసులభం కాదు. రాబోయే ఐదుసంవత్సరాలలో భాగస్వామ్య పార్టీలను సంతృప్తిపరచడం వారి డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించడం వారిలో అసంతృప్తి వ్యక్తం కాకుండా చూసుకోవడం ప్రతిపక్షాల నుండి ఎదురయ్యే రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడం మోడీకి కత్తి మీద సాము లాంటిదే. రాజకీయాలు ఎలా ఉన్నా లోక్‌సభలోని రెండు బలమైన పక్షాలు దేశం కోసం దేశ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాయని ఆశిద్దాం. ●

# ఒడిశా తొలి బిజెపి సీఎంగా మోహన్‌చరణ్ మాఝీ

## డిప్యూటీ సీఎంలుగా కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రవతి ఫరీదా

**భువనేశ్వర్, జూన్ 11:**ఒడిశాలో మొట్టమొదటిసారి ఏర్పడుతున్న బిజెపి ప్రభుత్వానికి కొత్త సీఎం అభ్యర్థిని ఎంపికచేసారు. మంగళవారం జరిగిన పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గిరిజన నాయకుడు మోహన్‌చరణ్‌మాఝీని బిజెపిశాసనసభా పక్ష నాయకునిగా ఎంపికచేసారు. కియోంఝర్ నియోజకవర్గం నుంచి మాఝీ నాలుగుసార్లు ఎన్నికయ్యారు. 52 ఏళ్ల వయసున్న మాఝీ ఒడిశా బిజెపికి తొలిసిఎం కావడంతోపాటు పిన్నవయసులోనే సీఎం పదవిని అధిష్టించిన నేతగా రికార్డుసాధించారు. ఆయనతోపాటే కనక్‌వర్ధన్ సింగ్ దేవ్, ప్రవటి ఫరీదాలు డిప్యూటి ముఖ్యమంత్రులుగా ఎంపికయ్యారు. కొత్తసీఎం, డిప్యూటి సీఎంలు బుధవారం సాయంత్రం ప్రమాణస్వీకారంచేస్తారని బిజెపి ఒడిశా ఇన్‌ఛార్జి విజయ్‌పాల్‌సింగ్ తోమర్ చెప్పారు. ముఖ్యమంత్రి ఎంపికకోసం నియమించిన సీనియర్ కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్; భూపేందర్ యాదవ్‌లు ఉదయంనుంచి కూడా భువనేశ్వర్‌లో కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలతో అభిప్రాయాలు స్వీకరించారు. బుధవారం ఉదయం కూడా ఎమ్మెల్యేలతో సమావేశం అనంతరం గవర్నర్‌ను కలిసి లేఖ ఇస్తారు. సాయంత్రం మాఝీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేస్తారని తోమర్ చెప్పారు.



కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన అశ్విని వైష్ణవ్, ధర్మేంద్రప్రధాన్, జువల్ ఓరమ్‌లు కూడా సమావేశానికి వచ్చారు. 147 మంది సభ్యులున్న ఒడిశా అసెంబ్లీలో బిజెపి 78 స్థానాలు గెలుచుకుంది. అయితే ఇప్పటివరకూ పార్టీపరంగా సీఎం అభ్యర్థిని నిర్ణయించడంలో జాప్యం జరిగింది. మోడీ.3.0 ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా ధర్మేంద్రప్రధాన్ ప్రమాణం చేయడంతో ఒడిశా సీఎంం అవకాశాలు లేకుండాపోయాయి. ఆ తర్వాత బ్రజరాజ్‌నగర్ ఎమ్మెల్యే సురేష్ పూజారిపైనా చర్చలు నడిచాయి. ఒకదశలో కాగ్ చీఫ్ గిరిష్ చంద్రముర్మును కూడా ఒడిశా సీఎంగా ఎంపికచేస్తారన్న వార్తలు కూడా నడిచాయి. అయితే ఆయన పేరు ఎక్కడా కేంద్ర పరిశీలకుల వద్దకానీ సమావేశంలో కానీ ప్రస్తావనకు రాలేదు. బిజెపి లెజిస్లేచర్ పార్టీలోనే అభ్యర్థి నిర్ణయం జరుగుతుందని చెప్పిన తోమర్ మంగళవారం సీఎం, డిప్యూటిసీఎంల పేర్లను వెల్లడించడంతో ఒడిశా సీఎం ఎవరన్న సస్పెన్స్‌కు తెరపడింది. ఎమ్మెల్యేల బృందం జగన్నాథ మందిరానికి వెళ్లి ప్రమాణస్వీకారానికి దేదేవుడిని ఆహ్వానించారు. అన్ని శుభకార్యాలకు ఒడిశాలో జగన్నాథుడిని ఆహ్వానించడం సాంప్రదాయం. అందువల్లనే పార్టీ ఆయన ఆశీస్సులు కూడా తీసుకుంటుందని పరీదా చెప్పారు. బిజెపి రాష్ట్ర అద్యక్షుడు మాట్లాడుతూ ఒడిశా పిసిసి చీఫ్‌ను ఇతర రాజకీయ పార్టీలను కూడా ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు. మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌ను కూడా ప్రమాణస్వీకారానికి రావాలని ఆహ్వానించారు. ఐదుగురు సభ్యులున్న బిజెపి ఒడిశా యూనిట్ అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ ఆధ్వర్యంలో నవీన్ నివాసానికి వెళ్లారు. సాయంత్రం ఐదు గంటలకు జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. సీనియర్ నాయకులు సురేష్ పూజారి, బసంత పాండా, సమీర్ మొహభంతి, నిత్యానంద గోండ్ వంటివారు సమాల్ వెంట వెళ్లారు.

## ఒడిశా పిసిసిచీఫ్ భక్తచరణ్‌దాస్ రాజీనామా



**భువనేశ్వర్, జూన్ 11:** ఒడిశా ఎన్నికల్లో పార్టీ పరాజయంపై కాంగ్రెస్ నేత కేంద్రమాజీ మంత్రి భక్తచరణ్‌దాస్ ఒడిశా పిసిసి పదవికి రాజీనామా చేసారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీఘోర పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేస్తున్నట్లుప్రకటించారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కూడా పార్టీ పనితీరు అధ్వాన్నంగా ఉన్న సంగతి తెలిసిందే. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేకు రాసిన లేఖలో భక్తచరణ్‌దాస్ మాట్లాడుతూ తాను ఒడిశా పిసిసి కమిటీకి చీఫ్‌గా ఈ ఏడాది మార్చి 22వ తేదీ నియమితులయ్యానని, తనపై ఎంతో నమ్మకంతో తనకు పిసిసి పదవి ఇచ్చినందుకు సదా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు తనశాయశక్తులా అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పనిచేసానని దురదృష్టం కొద్దీ పార్టీ అఈంచనాలకు తగినట్లుగా ఫలితాలు రాలేదన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా మీనుంచి, మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, ఇతర ఎఐసిసి నాయకులనుంచి అనితరసాధ్యమైన మద్దతు లభించిందని అయినప్పటికీ ఒడిశా ప్రజల తీర్పును శిరసావహించాల్సి వచ్చిందని, తన రాజీనామాను ఆమోదించాల్సిందిగా కోరుతూ దాస్ ఎఐసిసి నేత ఖర్గేకు లేఖరాసారు.

## ముంబయి విమానాశ్రయంలో 33 కేజీల బంగారం పట్టివేత

**ముంబయి, జూన్ 11 :** అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిపిన తనిఖీల్లో భారీగా బంగారం పట్టుబడింది. ముంబయి విమానాశ్రయంలో రూ.19కోట్ల విలువైన 33 కేజీల బంగారు కడ్డీలను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ముంబయి విమానాశ్రయానికి చేరుకున్న నైరోబీకి చెందిన ఇద్దరు మహిళలు బంగారాన్ని లోదుస్తుల్లో దాచి అక్రమంగా తరలిస్తుండటాన్ని అధికారులు గుర్తించారు. విమాన ప్రయాణికుల నుంచి ఇంత పెద్ద మొత్తంలో బంగారం స్వాధీనం చేసుకోవడం ఈ ఏడాది ఇదే మొదటిసారి అని తెలిపారు. విమానం దిగిన తర్వాత గ్రీన్ ఛానల్ నుంచి బయటకు వెళ్తున్న మహిళా ప్రయాణికురాలు అంజల్ అబ్ది కాలా (26)ను అధికారులు అనుమతి లేని వస్తువుల గురించి ప్రశ్నించగా ఆమె దురుసుగా ప్రవర్తించారు.



దాంతో అనుమానం వచ్చిన మహిళా అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళ లోదుస్తుల్లో 8 బంగారు కడ్డీల ముక్కలు, హ్యాండ్‌బాగ్‌లో టేప్‌తో చుట్టిన 20 బంగాఉ కడ్డీల ముక్కలను గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ మొత్తం రూ.19 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విమానంలో వచ్చిన మరో మహిళా ప్రయాణికురాలు సైదా హుస్సేన్ (24) వద్ద టేప్‌తో చుట్టిన దాచిన 61 బంగారు కడ్డీలను గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. ఆమె వద్ద మొత్తం 21.4 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఇద్దరు మహిళలపై కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేసి కోర్డులో హాజరు పరిచి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. ప్రాథమిక విచారణలో వారు బంగారం తమది కాదని తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. అంజల్ తరఫు న్యాయవాది ప్రభాకర్ త్రిపాఠి మాట్లాడుతూ అంజల్ ఎనిమిది నెలల గర్భిణి అని ఈ కేసు అన్యాయంగా ఆమెపై నేరం మోపారని అన్నారు. సైదా అనే మహిళ తన సామాను తీసుకెళ్లమని అంజల్‌ను అభ్యర్థించడంలో ఆమెకు సహాయం చేయబోయి ఈ కేసులో ఇరుక్కున్నారని పేర్కొన్నారు. ఓ గర్భిణి 20 కేజీల బంగారాన్ని శరీరం పైన ఎలా మోయగలదని ప్రశ్నించారు.

## తీరు మారని మొయిజ్జు, ఇటు భారత్‌లో పర్యటన.. అటు ఒప్పందాలపై దర్యాప్తు

**న్యూఢిల్లీ, జూన్ 11:** మహమ్మద్ ముయిజ్జు మాల్దీవులకు అధ్యక్షుడిగా ఎన్నికైన దగ్గరి నుంచి మన దేశంతో దౌత్యపరమైన సంబంధాల్లో ఒడిదొడుకులు నెలకొన్నాయి. ఈక్రమంలోనే కేంద్రంలో కొత్త సర్కార్ ప్రమాణస్వీకర కార్యక్రమంలో కోసం ఢిల్లీ వచ్చిన ఆయన మన నేతలతో కరచాలనాలు చేశారు. అభినందన సందేశాలు పంపారు. ఇక్కడ ఆయన పర్యటిస్తోన్న సమయంలో.. మాల్దీవుల పార్లమెంట్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తమ గత ప్రభుత్వం భారత్ చేసుకున్న ఒప్పందాలను సమీక్షించే ఉద్దేశంతో తీసుకు వచ్చారు. ఇది రెండు దేశాల సంబంధాలను మరింత దిగజార్చుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. హైడ్రోగ్రాఫిక్ సర్వే, ఉతురు థిలా ఫాల్హు డాక్‌యార్డ్ ప్రాజెక్ట్ నిర్మాణం, మానవతాసాయం, సహాయక చర్యల నిమిత్తం మాల్దీవుల సైన్యానికి ఇచ్చిన డార్నియర్ విమానం వంటి వాటి కోసం ఇరుదేశాల మధ్య గత ప్రభుత్వంలో కుదిరిన ఒప్పందాలను



ఇప్పుడు పార్లమెంటరీ కమిటీ పరిశీలించనుంది. ఈ ఒప్పందాలు మాల్దీవుల సార్వభౌమత్వానికి ముప్పు కలిగిస్తాయని ఆరోపించడం గమనార్హం. మరోసారి విదేశాంగ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎస్.జైశంకర్‌ను దీనిపై పాత్రికేయులు ప్రశ్నించారు. ముయిజ్జుతో నేను సమావేశమయ్యాను. ఆయన ప్రధాని మోడీతో కూడా భేటీ అయ్యారు. విదేశాంగ విధానంలో చర్చల ద్వారా ఈ అంశాలపై ముందుకు వెళ్లాలనుకుంటున్నాను అని చెప్పారు. చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి భారత్‌తో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. ఇదివరకటి అధ్యక్షుల్లా భారత్‌లో కాకుండా తన తొలి పర్యటన తుర్కియే, ఆ తర్వాత చైనాలో జరిపారు. ఇంకో పక్క భారత్ బలగాలు మాల్దీవులను విడిచి వెళ్లిపోవాలని షరతు విధించారు. దేశంలో చేపడుతున్న పరిశ్రమలు, నిర్మాణ ప్రాజెక్టుల కోసం చైనా వైపు మొగ్గు చూపుతున్నారు. వీటన్నింటి మధ్య భారత్‌తో సన్నిహిత సంబంధాలను మరింత పటిష్టం చేసుకునే దిశగా ప్రధాని మోడీతో కలిసి పనిచేసేందుకు ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో సాగుతున్నాయనే సందేశం తన పర్యటన ద్వారా నిరూపితం అవుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు చూస్తుంటే ఆయన రెండు నాల్కల ధోరణి తేటతెల్లం అవుతోంది.

## ఎంపిగా ఉంటా.. ఎమ్మెల్యే సీటు వదిలేస్తా

### సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ, జూన్ 11:** సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఘన విజయం సాధించిన యూపిలోని కన్నౌజ్ లోక్‌సభ నియోజకవర్గం ఎంపిగా ఆయన కొనసాగనున్నారు. ఉత్తరప్రదేశ్ కర్హల్ అసెంబ్లీ సీటుకు రాజీనామా చేయనున్నారు. ఈ విషయాన్ని అఖిలేష్ యాదవ్ ప్రకటించారు. కాగా, కర్హాల్, మెయిన్‌పురి కార్యకర్తలను తాను కలుసుకున్నానని, రెండో చోట్ల ఎన్నికల్లో గెలిచినందున ఒక సీటును వదులుకోవాల్సి ఉంటుందని తెలియజేశానని అఖిలేష్ తెలిపారు. త్వరలోనే విధాన సభను వదులుకోనున్నట్లు చెప్పారు. మరోవైపు, సమాజ్‌వాది పార్టీ ప్రధాన ప్రతినిధి రాజేంద్రచౌదరి మీడియాతో మాట్లాడుతూ, అఖిలేష్ యాదవ్ లోక్‌సభలో పార్టీ నేతగా వ్యవహరించనున్నారని, ఇందుకు సంబంధించిన లాంఛనాలను ఢిల్లీలో పూర్తి చేయనున్నారని చెప్పారు. ఇందుకుగాను పార్లమెంటరీ పార్టీ నేత ఎంపిక జరగాల్సి ఉందని, అఖిలేష్ అధ్యతక్షతన కొత్తగా ఎన్నికైన ఎంపి లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి భాగస్వామిగా సమాజ్‌వాది పార్టీ ఇటీవల జరిగిన ఉత్తరప్రదేశ్ లోక్‌సభ ఎన్నికల్లో 37 స్థానాలను కైవసం చేసుకుంది.

## క్రిమినల్ చట్టాలు, భారతీయ న్యాయ సంహిత 2023 అమలుకు తొలి ప్రాధాన్యత: అమిత్ షా

**న్యూఢిల్లీ, జూన్ 11:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలో కేంద్ర హోం మంత్రిగా రెండోసారి అమిత్ షా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2019 నుంచి ఆయన హోంమంత్రిగా ఉన్నారు. తిరిగి మోడీ 3.0 ప్రభుత్వంలోనూ అదే శాఖలో ఆయన కొనసాగుతున్నారు. కొత్తగా రూపొందించిన క్రిమిలన్ చట్టాలు, భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియం 2023లను తక్షణం అమల్లోకి తీసుకురావడం ఆయన ప్రాధాన్యతా క్రమాల్లో ఒకటిగా ఉంది. అమిత్ షా 2019లో 370వ అధికరణ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం తీసుకురావడంలో మోడీ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారు. ఈసారి పదవీకాలంలో భారతీయ శిక్షాస్మృతి, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ అండ్ ద ఇం డి



యన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానే మరింత సమర్థవంతమైన చట్టలాను అమల్లోకి తీసుకురావడంపై దృష్టి సారించనున్నారు. గత అయిదేళ్లలో ఈశాన్య ప్రాంతాల్లో వ్యూహాత్మక శాంతి ఒప్పందాల ద్వారా శాంతి పునరుద్ధరణ మావోయిస్టుల హింసాకాండకు ముకుతాడు వేయడానికి గట్టి కృషి చేశారు. బిజెపి సిద్ధాంతాల పట్ల అంకితభావం, పార్టీ ఎదుగుదలలో కీలక భూమి పోషించిన అమిత్ షా ప్రధాన మంత్రి మోడీ తర్వాత రెండవ కీలక వ్యక్తిగా ఎదిగారు.

## విషవాయువు పీల్చి ముగ్గురు మృతి, మరికొందరి పరిస్థితి విషమం

**పాండిచేరి, జూన్ 11:** కలుషిత వాయువు పీల్చడంతో ఇద్దరు మహిళలు, 15 ఏళ్ల బాలిక మృతి చెందారు. వారి నివాసాల్లోని బాత్‌రూమ్‌లనుంచి వచ్చిన ఈ కలుషిత గ్యాస్ లీక్ అయి ఆ వాయువును పీల్చడం వల్లనే ఈ మరణాలు సంభవించినట్లు అధికారులు నిర్ధారించారు. పుదుచ్చేరిలోని రెడ్డియార్‌పళయంవదనద ఉన్న పుదునగర్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతులు సెంతమరయి (72), ఆమె కుమార్తె కామాట్చి(55) పొరుగుననే ఉన్న 15 ఏళ్ల సెల్వరాణిలుగా అధికారులు గుర్తించారు. మరో ఇద్దరు భాగ్యలక్ష్మి, ఆమె కుమార్తె కామాట్చిలు కూడా ఈ గ్యాస్‌ను పీల్చుడంవల్ల స్పృహ తప్పి పడిపోయారు. వారిని నగరంలోని ఇందిరాగాంధీ ప్రభుత్వ వైద్యకళాశాల పరిశోధనా సంస్థలో చేర్పించారు. మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. సెంతామారై టాయిలెట్‌కు వెళ్లగానే స్పృహ తప్పింది. ఆమె కుమార్తె ఈ వృద్ధురాలిని రక్షించేందుకు మరుగుదొడ్డిలోకి వెళితే ఆమె కూడా ఈ గ్యాస్ పీల్చడంతో స్పృహతప్పి



పడిపెఓయింది. పొరుగుననే ఉన్న ఆరోగ్యదాస్ కుమార్తె సెల్వరాణి కూడా ఇదే పరిస్థితిలో స్పృహ తప్పినట్లు అధికారులు తెలిపారు. భాగ్యలక్ష్మి ఆసుపత్రిలోని ఐసియులో ఉంది. రాజేష్‌ఖన్నా అనే వ్యక్తికి ఇందిరా మెడికల్ కళాశాలలో చికిత్స జకరుగుతోంది. జిల్లా కలెక్టర్ ఎ కులోతుంగన్ ఆప్రాంతంలోని నివాసితులను ఖాళీచేయించారు. సుమారు 40 కుటుంబాలు పుదునగర్ నాలుగో వీధిలో నివసిస్తున్నాయి. నివాసితులు మాస్కులు ధరించాలని, ప్రజా పనులశాఖ సిబ్బంది వెంటనే భూగర్భడ్రైనేజిలో వారి మరమ్మతులు ప్రారంభించారు. పైపులైన్లలో ఏర్పడిన బ్లాక్‌లే ఈ దుర్వాసనకు కారణం అయినట్లుగా అధికారులు చెపుతున్నారు. వైద్యులు, నర్సులతో కూడిన బృందం ఇంటింటా పర్యటించి సర్వేలుచేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎన్ రంగసామి, ప్రజాపనులశాఖ మంత్రి లక్ష్మీనారాయణన్ సంఘటన ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిఇ తెలుసుకున్నారు. నివాసితులు వారి మరుగుదొడ్లను నేరుగా డ్రైనేజి లైన్లకు కలిపారని, మధ్యలో ఎలాంటి టాయిలెట్‌ఛాంబర్ లేకుండానే కనెక్ట్‌చేయడంవల్లనే ఇలా జరిగిందని చెప్పారు. సంఘటనకు సంబంధించి విచారణ జరిపిస్తున్నామని, విషవాయువు లీక్‌వల్ల మరణం జరిగిందా మరే ఇతర కారణాలు ఉన్నాయా అన్నదానిపైనా విచారణ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

## హత్యకేసులో ప్రముఖ నటుడు అరెస్టు



**బెంగళూరు,జూన్ 11:** హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కన్నడ నటుడు దర్శన్ విచారణ నిమిత్తం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం మైసూర్‌లో ఆయనతోపాటు మరో పదిమందిని బెంగళూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం బెంగళూరుకు తరలించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం జూన్ 8న రేణుకాస్వామి అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ కేసు దర్శన్‌పై ఆరోపణలు వచ్చాయి. విచారణలో భాగంగా నిందితుడు దర్శన్ పేరు వెల్లడించారని చెప్పారు. అతడితో నటుడు నిరంతరం టచ్‌లో ఉండేవాడని తెలుస్తోంది. దాంతో దర్యాప్తు నిమిత్తం అయన్ను కస్టడీలోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

## లోక్‌సభకు గెలవడంతో పది రాజ్యసభ స్థానాలు ఖాళీ



**న్యూఢిల్లీ, జూన్ 11:** సార్వత్రిక ఎన్నికల్లో పలువురు రాజ్యసభ సభ్యులు పోటీచేసి విజయం సాధించడంతో ఆసభలో ఇపుడు పదిస్థానాలు ఖాళీ అయ్యాయి. రాజ్యసభ సెక్రటేరియట్ ఈ వివరాలను మంగళవారం వెల్లడించింది. 18వ లోక్‌సభకు ఎన్నికైన నేపథ్యంలో జూఇన్4నుంచి వారిరాజ్యసభ సభ్యత్వం నిలిచిపోయినట్లు తెలిపింది. అస్సాం, బీహార్, మహారాష్ట్రలనుంచి రెండేసి స్థానాలు, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపురలనుంచి ఒక్కొక్కటిచొప్పున ఖాళీ అయ్యాయి. రాజ్యసభ సభ్యులుగా కామాఖ్య ప్రసాద్ తాసా, శరబానంద సోనోవాల్(అస్సాం) బీహార్‌నుంచి మీసాభారతి వివేక్‌కుమార్, మహారాష్ట్రనుంచి ఉదయన్‌రాజే భోంస్లే పియూష్ గోయల్, హరియానానుంచి దీపేందర్‌సింగ్ హుడా, రాజస్థాన్‌నుంచి కేసి వేణుగోపాల్; త్రిపురనుంచి బిప్లబ్‌కుమార్ దేవ్, మధ్యప్రదేశ్‌నుంచి జ్యోతిరాదిత్య సింధియాలున్నారు. వీరంతా లోక్‌సభ ఎన్నికల్లో ఆయా స్థానాలనుంచి గెలిచారు. రాజ్యసభ సెక్రటేరియట్ నుంచి నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఈ ఖాళీలభర్తీకి ఎన్నికల కమిషన్ తేదీలు ప్రకటించేందుకు కసరత్తులుచేస్తోంది.

## 18న వారణాసికి ప్రధాని మోడీ

### రైతులతో సమావేశం!



**లక్నో, జూన్ 11 :** ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఈ నెల 18న తొలిసారిగా తన నియోజకవర్గం వారణాసికి వెళ్లనున్నారు. అక్కడ ఆయన 'కిసాన్ సమ్మేళన్'లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మోడీ వారణాసి వెళ్లడం ఇదే తొలిసారి. వారణాసిలోని రోహానియా లేదా సేవాపురి అసెంబ్లీ నియోజకవర్గంలో రైతుల సదస్సు నిర్వహించే అవకాశం ఉన్నట్లు స్థానిక బీజేపీ నేతలు తెలిపారు. వేదిక ఏర్పాటుకు స్థలం ఎంపిక జరుగుతోందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ వారణాసి పర్యటనకు సంబంధించి ఏర్పాట్ల కోసం గులాబ్ బాగ్‌లోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధికారుల సమావేశం జరిగిందని కాశీ ప్రాంతానికి బీజేపీ అధ్య క్షుడిగా వ్యవహరిస్తున్న దిలీప్ పటేల్ తెలిపారు. అందుకు సన్నాహాలు ప్రారంభించామన్నారు. వారణాసిలో ప్రధానికి ఘన స్వాగతం పలికేందుకు సిద్ధం కావాలని బీజేపీ కార్యకర్తలను కోరామన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోడీ వరుసగా మూడోసారి వారణాసి స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆయనకే ప్రత్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ నేత అజయ్‌రాయ్‌ను 1.5లక్షల ఓట్ల తేడాదో ఓడించారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 9న మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు.

## విమానం అదృశ్యం కథ విషాదాంతం

### మలావీ ఉపాధ్యక్షుడు సౌలస్ షిలియా సహా 10 మంది దుర్మరణం



**బ్లాంటైర్, జూన్ 11:** ఆఫ్రికా దేశమైన మలావీలో విమానం అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. అది పర్వత ప్రాంతాల్లో కూలిపోయిందని, ఈ ఘటనలో ఉపాధ్యక్షుడు సౌలస్ షిలియా సహా 10 మంది దుర్మరణం చెందినట్లు ఆ దేశాధ్యక్షుడు లాజరస్ చక్వేరా వెల్లడించారు. గల్లంతైన విమానం శకలాలను గుర్తించామని.. అందులో ఎవరూ ప్రాణాలతో లేరని తెలిపారు. మలావీ ఉపాధ్యక్షుడు, మరో తొమ్మిది మందిని తీసుకెళ్తున్న సైనిక విమానం జూన్ 10న అదృశ్యమైంది. రాజధాని లిలోంగ్వే నుంచి బయలుదేరిన ఆ విమానం 370 కిలోమీటర్ల దూరంలోని జుజు అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగాల్సి ఉంది. ప్రయాణ సమయం 45 నిమిషాలు. అయితే, ప్రతికూల వాతావరణం కారణంగా అక్కడ దిగవద్దని తిరిగి లిలోంగ్వేకు వెళ్లిపోవాలని ఎటిసి సూచించింది. ఈ క్రమంలోనే రాడార్‌తో విమానం సంబంధాలు తెగిపోయాయి. గల్లంతైన విమానం కోసం మలావీ సైన్యం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ వందల మంది సైనికులు, పోలీసులు, అటవీ అధికారులతో ముమ్మరంగా గాలించింది. పొరుగు దేశాల హెలికాప్టర్లు, డ్రోన్లను రంగంలోకి దించింది. అంగోలా దేశ అంతరిక్ష కేంద్రం సహాయాన్ని కోరింది. అమెరికా, బ్రిటన్, నార్వే, ఇజ్రాయెల్ కూడా సహాయం అందించేందుకు ముందుకు వచ్చాయని మలావీ ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలోనే కూలిపోయిన విమాన శకలాలను గుర్తించినట్లు తెలిపింది.

## 18న జమ్మూ నుంచి వైష్ణోదేవి ఆలయానికి హెలికాప్టర్ సర్వీసులు

**జమ్మూ, జూన్ 11:** జమ్మూ నుంచి త్రికూట పర్వతాల్లోని మాతా వైష్ణోదేవి క్షేత్రానికి ఈ నెల 18 నుంచి నేరుగా హెలికాప్టర్ సేవలను ప్రారంభించనున్నట్లు ఎస్ఎంవిడిబి ప్రకటించింది. భక్తులకు ఉత్తమ సేవలు అందించాలన్న ఉద్దేశంతో డైరెక్టుగా జమ్మూ నుంచి భవన్ వరకు హెలికాప్టర్ సర్వీసులను మొదలుపెట్టినట్లు వైష్ణోదేవి ఆలయ బోర్డు సిఇఒ అన్షుల్ గార్గ్ తెలిపారు. హెలికాప్టర్ సర్వీసు ప్యాకేజీ బుక్ చేసుకున్నవాళ్లకు బ్యాటరీ కార్ సేవ, ప్రత్యేక దర్శనం, ప్రసాదం, రోప్‌వే సేవలు కూడా కల్పించనున్నారు. వైష్ణోదేవి బోర్డు వెబ్‌సైట్ ద్వారా హెలికాప్టర్ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు. ఆలయం వద్ద ఉన్న పంచీ హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయిన తర్వాత భక్తులను నేరుగా



భవన్ కు తీసుకెళ్తారు. దర్శనం తర్వాత భైరన్ ఆలయానికి వెళ్లేందుకు కేబుల్ కార్ టికెట్‌ను కూడా కల్పిస్తారు. ప్రస్తుతం కాట్రా, సంజిచాట్ నుంచి మాత్రమే వైష్ణోదేవి ఆలయానికి హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉన్నాయి. రయిసి జిల్లాలో ఉన్న వైష్ణోదేవి ఆలయానికి ప్రతి యేడాది కోటి మంది భక్తుల వరకు వస్తుంటారు.

## 'సరదా' కోసం విమానానికి బాంబు బెదిరింపు..13యేళ్ల బాలుడు అదుపులోకి

**న్యూఢిల్లీ, జూన్11 :** ఢిల్లీ నుంచి టొరంటో వెళ్లే 'ఎయిర్ కెనడా' విమానానికి బాంబు బెదిరింపు కేసులో 13 ఏళ్ల బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా.. పలు ఆశ్చర్యకర విషయాలు బయటపడ్డాయి. తనను పట్టుకుంటారా? లేదా? అని చెక్ చేసేందుకు సరదా కోసమే ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు తప్పుడు ఈ మెయిల్ పంపినట్లు చెప్పాడని పోలీసులు తెలిపారు.. 'గతంలో ముంబయి విమానాశ్రయంలో చోటు చేసుకున్న ఇలాంటి ఘటన గురించి బాలుడు తెలుసుకున్నాడు. ఈ క్రమంలోనే తప్పుడు బాంబు బెదిరింపు ఈ మెయిల్ పంపాలనే ఆలోచన వచ్చింది. ఇలా చేస్తే పోలీసులు పట్టుకుంటారా లేదా చూడాలనుకున్నాడు. బెదిరింపులకు కొన్ని గంటల ముందే తన ఫోన్‌లో ఈ మెయిల్ ఐడీ సృష్టించాడు. తనతల్లిఫోన్ వైఫై ఉపయోగించి ఉపయోగించి మెయిల్ పంపడు. అనంతరం ఆ ఐడీని డిలీట్ చేశాడు' అని పోలీసులు వెల్లడించారు. భయంతో తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పలేదని మరుసటి రోజు బాంబు బెదిరింపు వార్తలు చూసి ఉత్సాహ పడ్డానని అతడు చెప్పినట్లు తెలిపారు. విమానంలో బాంబు ఉదంటూ ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు జూన్ 4న రాత్రి ఓ ఈమెయిల్ వచ్చింది. దీంతో విమానాశ్రయంలో హై అలర్ట్ ప్రకటించారు. ఫ్లైట్‌లో తనిఖీలు చేపట్టగా.. ఎలాంటి అనుమానస్పద వస్తువు కనిపించలేదు. 'ఎయర్ కెనడా' ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ మేరఠ్‌లో బాలుడిని పట్టుకున్నారు. అతడిని జువనైల్ జస్టిస్ బోర్డు ఎదుట ప్రవేశపెట్టామని తెలిపారు. రెండు ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

## ఇజ్రాయెల్ దళాలు ముందుకు సాగితే బందీలు బతకరు: హమాస్ హెచ్చరిక

**టెల్‌అవీవ్, జూన్ 11:**ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధం ప్రారంభమై పది నెలలు కావొస్తున్నా ఇంకా ఆగలేదు. తగ్గేదే లేదంటూ.. ఒకరిపై మరొకరు పరస్పర దాడులు జరుపు కుంటున్నాయి. మరీ ముఖ్యంగా.. హమాస్‌ను అంత మొందించాలన్న లక్ష్యంతో ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతోంది. అమాయక ప్రజలు చనిపోతున్నా, ప్రపంచ దేశాల నుంచి అభ్యం తరాలు వ్యక్తమవుతున్నా.. వెనక్కు తగ్గకుండా దాడుల పరంపరను కొనసాగిస్తోంది. ఇలాంటి తరుణంలో.. హమాస్ ఓ హెచ్చరిక జారీ చేసింది. ఇజ్రాయెల్ దళాలు ముందుకు సాగితే.. బందీలను చంపాలని హమాస్ నాయకులు ఆదేశాలు జారీ చేశారు. ఇజ్రాయెల్ అధికారుల్ని ఉటంకిస్తూ.. న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. 'ఇజ్రాయెల్ దళాల కదలికలపై అనుమానాలు వచ్చిన వెంటనే..బందీలను హతమార్చండి' అని ముష్కరులకు హమాస్ నాయకుల నుంచి ఆదేశాలు అందాయని ఇజ్రాయెల్ అధికారులు పేర్కొన్నారంటూ న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. ఇటీవల సెంట్రల్ గాజాలోని నుసెయిరత్ నుంచి నలుగురు బందీలను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) రక్షించిన తర్వాత.. ముష్కరులకు ఆ దేశాలు అందినట్లు తెలిసింది. ఇదే సమయంలో..ఇజ్రాయెల్ వైమానిక దాడుల వల్లే ముగ్గురు బందీలు చనిపోయారన్న హమాస్ వాదనల్ని ఇజ్రాయెల్ అధికారులు తోసిపుచ్చారు.



తమ పౌరుల్ని బంధించిన ముష్కరులే.. ఆ ముగ్గురిని హతమార్చారని వాళ్లు ఆరోపించారు. కాగా.. ఇజ్రాయెల్ ఇప్పటిదాకా ఏడుగురు బందీలను విడిపించగలిగింది. కానీ, చాలామంది దాడుల కారణంగా మరణించారు. ఇదిలా ఉండగా ఈ యుద్ధం కారణంగా గాజాలో వేలాది మంది అమాయక ప్రజలు చనిపోతుండటంతో కాల్పుల విరమణకు అమెరికా తీర్మానించింది. దీనిని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదించింది. మే 31న అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ రూపొందించిన ఈ తీర్మానానికి 14 ఓట్లు అనుకూలంగా పడ్డాయి. కాల్పుల విరమణకు పిలుపునివ్వడంతో పాటు బందీలను విడుదల చేయాలని ఈ తీర్మానం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా, ఆలస్యం చేయకుండా నిబంధనల్ని పూర్తిగా అమలు చేయాలని ఈ తీర్మానం కోరింది. ఇందుకు ఇజ్రాయెల్, హమాస్ అంగీకారం తెలిపాయి. అయితే.. ఈ సంఘర్షణకు శాశ్వత ముగింపునకు హామీ ఇవ్వాలని హమాస్ డిమాండ్ చేయగా.. అందుకు ఇజ్రాయెల్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. అందుకే యుద్ధం కొనసాగుతోంది.

## జిల్లా విద్యా, ఆరోగ్య శాఖ అధికారిచే ఆశా డే సమావేశం

భీమునిపట్నం, జూన్ 11, ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాజుల తాళ్ల వలసను శ్రీ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖధి కారి, విశాఖపట్నం వారు ఆశ డే సమావేశాన్ని నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా బిసిజి వాక్సినేషన్ కోసం మోటివేషన్ కార్యక్రమం నిర్వహించి, ఈ కార్యక్రమం బాగా చెయ్యాలని ఎఎన్ఎం ను, ఆశలను హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు, అన్ని జాతీయ కార్యక్రమాలపై రివ్యూ చేసి రికార్డ్స్ పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు అన్ని సందర్శించారు.

## ఫుట్‌బాల్ క్రీడాకారులకు ట్రోఫీలు అందచేత

భీమునిపట్నం, జూన్ 11, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం తగరపువలస జీవీఎంసీ 1వ వార్డులో చిట్టివలస హైస్కూల్ మైదానంలో ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ విజేతలకు 1వ వార్డు యూత్ ప్రెసిడెంట్ గరే సదానంద ట్రోఫీలు స్పాన్సరింగ్ చేశారు. ఈ క్రీడా రంగంలో నాలుగు జట్టులు పోటీపడ్డాయి. అందులో మొదటి విజేతగా వేణు లెవెన్స్ టీమ్, రెండవ విజాతగా చంద్ర లెవెల్స్ టీమ్ విజయం సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి 1వ వార్డు యూత్ ప్రెసిడెంట్ గరే సదానందకు శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంలో 1వ వార్డు ప్రెసిడెంట్ తమ్మిన సూరిబాబు, ఇవిఆర్, గరే సదానంద చేతుల మీదుగా విజేతలకు టోఫ్రీలు అందచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

డుంబ్రిగుడ, జూన్ 11, ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల డుంబ్రిగుడ బాలికల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల హెచ్ఎం సునీత పత్రిక ప్రకటన ద్వారా సోమవారం తెలిపారు. మా పాఠశాలలో మంచి నైపుణ్యత మైన విద్య సౌకర్యాలతో పాటు డిజిటల్ విద్యా బోధన వహిస్తున్నామని ఆమె అన్నారు.

## పొగకు తాగడం ఆరోగ్యానికి హానికరం

### కిల్లో గూడ పిహెచ్‌సీ వైద్యాధికారి నజీబ్

డుంబ్రిగుడ రూరల్, జూన్ 11, ప్రభాతవార్త



పొగకు తాగడం ఆరోగ్యానికి హానికరమని కిల్లోగూడ వైద్యాధికారి నజీబ్ అన్నారు. గిరిజన గ్రామాల్లో పొగకు తాగడం నిర్మూలించుకోవాలని కోరుతూ ఆశా కార్యకర్తల ద్వారా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో నియంత్రణ చేసే విధంగా అందరి సహకారంతోనే సాధ్యపడుతుందని ఆయన అన్నారు. గ్రామంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండే విధంగా గిరిజనులకు అవగాహన కల్పించాలని బీపీ షుగర్ వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించి బీపీటీ చేయించి వారికి కావలసిన మందులను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరి ఆరోగ్యంపై శ్రద్ధతో పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను అందే విధంగా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు జానకి, పడాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం... ఆదమరిస్తే అంతే మరి..

డుంబ్రిగుడ రూరల్, జూన్ 11, ప్రభాతవార్త

మండలంలో గల కొల్లాపుటు పంచాయితీ పరిధి గల నందివలస– బిట్రగండ మధ్య కల్వర్టు ప్రమాదకరంగా మారింది. దీంతో వాహన దారులు ఈ మార్గంలో ప్రయాణించాలంటే భయపడుతున్నారు. బిట్రగండ, బలియాగుడ గ్రామ ప్రజలకు అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు అర కిలోమీటర్ దూరం వరకు నడుచుకుంటూ కల్వర్టు వరకు నడుచుకుంటూ వెళ్లవలసిన దుస్థితి ఏర్పడుతుందని అయ్యా గ్రామ ప్రజలు స్థానిక విలేకరులకు తెలిపారు. గత ప్రభుత్వం ఆయంలో కల్వర్టుకి మట్టి పని మాత్రమే తూతు మంత్రంగా పనులు చేసి గుత్తేదారుడు చేతులు దులుపుకున్నారన్నారు. 104,108, వాహనం కూడా వెళ్లలేని దుస్థితిలో ఈ కల్వర్టు ఏర్పడిందని దానితోపాటు వర్షాల కారణంగా రంధ్రాలు కూడా ఏర్పడడంతో ప్రమాదకరంగా మారింది. రాత్రిపూట వాహనాలు నడిపి వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కల్వర్టును మరమ్మత్తు చేయవలసిందిగా స్థానికులు వాహనదారులు కోరుతున్నారు.

## హత్య కేసులో ముద్దాయికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

అనకాపల్లి, జూన్ 11, ప్రభాతవార్త

ఒక హత్య కేసులో ముద్దాయికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10,00,000 జరిమానా విశాఖపట్నం పి.డి.జె కోర్టు విధించింది. అనకాపల్లి జిల్లాకు చెందిన నాతవరం పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ. 25.10.2014న నమోదైన కేసులో నిందితుడైన పైల రమణపై గౌరవ కోర్టు తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. తేది.25.10.2014న సాయంత్రం 5.30గం.కు ఏ.శరభవరం సంతకు వ్యవసాయానికి ఉపయోగించే ఎరువులు, క్రిమిసంహార మందులు కొనుగోలు చేయడానికి మృతుడు సుర్ల వెంకటరమణ వెళ్లగా అదే గ్రామానికి చెందిన నిందితుడు పైలరమణ, మృతుడిని చూసి గతంలో వీరిద్దరి మధ్య చాలా కాలంగా నలుగుతున్న భూ తగాదాలు దృష్టిలో ఉంచుకొని నిందితుడు, మృతుడు సుర్ల వెంకటరమణను హత్య చేయాలనే ఉద్దేశంతో గొడవపడి రాయితో మొహం పైన, తలపైన కొట్టి గాయపరిచినట్లు, మృతుడు చెవి, నోరు, ముక్కు నుండి రక్తం కారి చనిపోయినట్లు సదరు విషయం తెలిసి మృతుడు తల్లి (ఫిర్యాది), గ్రామస్తులు నాతవరం పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కేసును అప్పటి నర్సీపట్నం రూరల్ సిఐ దాశరథీ నిందితుడిని అరెస్ట్ చేసి, దర్యాప్తు పూర్తి చేయగా, సిఐ గపూర్ న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసును రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ప్రయారిటీ కేసుల్లో భాగంగా ఈ కేసును జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో విచారణ జరపడం జరిగిందని తదుపరి విచారణ పూర్తయిన తర్వాత పి.డి.జె కోర్టు (జిల్లా కోర్టు), విశాఖపట్నం ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ ముద్దాయి అయిన పైల రమణకు 10సం.లు కఠిన కారాగార శిక్ష, రూ.10,00,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని, జరిమానా రూ.10,00,000లో రూ.9,50,000 మృతుని కుటుంబానికి నష్ట పరిహారంగా ఇవ్వాలని, రూ.50,000 ప్రాసిక్యూషన్ ఖర్చులు క్రింద జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ హత్య కేసులో పి.పి కాండ్రేగుల జగదీశ్వరరావు వాదనలు సమర్థిస్తూ గౌరవ పి.డి.జె కోర్టు, విశాఖపట్నం ఈ తీర్పును వెల్లడించడం జరిగింది. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ దర్యాప్తు అధికారులు ఇన్‌స్పెక్టర్స్ దాశరథీ, గఫూర్, వాదనలు వినిపించిన పీ.పీ కాండ్రేగుల జగదీశ్వరరావుని, నర్సీపట్నం రూరల్ సిఐ, నాతవరం ఎస్ఐ, పోలీసు సిబ్బంది, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందిని, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను ఎస్పీ అభినందించారు.

## చేతి వృత్తులకు.. చేయూతను ఇవ్వండి...

### బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై టేకు కలప ఇప్పించాలి : రామకృష్ణ

ఎటపాక, జూన్ 11, ప్రభాతవార్త



ముంపు మండలాల్లో ఉన్న కలప డిపోల నుంచి కార్పెంటర్లకు బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై టేకు కలప ఇప్పించాలని చింతూరు డివి జన్ సూర్యచంద్ర కార్పెంటర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి రామకృష్ణ మంగళవారం నెల్లిపాక గ్రామంలో జరిగిన పత్రిక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏజన్సీ ప్రాంతాల్లో ఎన్నో ఏండ్లుగా చేతి వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న కార్పెంటర్ లా పరిస్థితి అధ్వానంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతి వృత్తి చేస్తేనే జీవనోపాధి లేకుంటే లేదని అన్నారు. కార్పెంటర్‌లకు బ్యాంక్ రుణాలు ఇప్పించాలని అన్నారు. ముంపు మండలాల్లో కార్పెంటర్‌ల పరిస్థితి దయనీయంగా ఉందని దీనిని అధికారులు దృష్టిలో ఉంచుకొని వారికి ఉపాధి కల్పించే విధంగా తీసుకోవాలని అన్నారు. కలప డిపోలో కలప కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత లేక చేతి వృత్తి పనులు కుంటు పడుతు వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. చేతి వృత్తులను చేతిలో ఉంచుకున్న నాయకుల చేతి నుంచి అధికారం చేజారదని హితవు పలికారు. వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అలాగే టీడిపి ప్రభుత్వం హయంలో కార్పెంటర్‌ల సంక్షేమం కోసం అమలు చేసిన ఆదరణ పథకం ద్వారా మిషన్ టూల్స్ కిట్స్ కోసం ముంపు మండలాలు చేతివృత్తి వారి వద్ద నుంచి డిపోజిట్ చేసిన నగదుతో కార్పెంటర్‌లకు కిట్స్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాదె వీర భద్రచారి మద్దోజు విశ్వనాధం, పి.వి.రమణచారి, వీరయ్య, రాము, శ్రీను, అప్పాల స్వామి, ఈశ్వరచారి భాస్కర్, అప్పారావు, వీర భద్రచారి, సన్నీ బాబు, రవి కుమార్ పాల్గొన్నారు.

## నామిటేటెడ్ పోస్టులకు రాజీనామాలు సమర్పించిన వైసీపీ నాయకులు

యలమంచిలి, జూన్11, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు నామినేటెడ్ పదవుల్లో కొనసాగు తున్న నాయకులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు కార్యాలయంలో సుకుమార్ వర్మ ఆధ్వర్యంలో తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సుకుమార్ వర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పదవులు పొంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఐదు సంవత్సరాలు తోడుగా ఉండి కృషి చేయడంతో మాకు అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ పార్టీ అధినేత జగన్కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఎన్నికల్లో ఓటమిపాలవడంతో తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నామినేటెడ్ పదవులకు రాజీనామా చేసిన వారిలో యలమంచిలి నాలుగు మండలాలకు చెందిన పిఏసిఎస్ అధ్యక్షులు సుకుమార్ వర్మ, మల్ల కొండబాబు సరసపల్లి రామారావు శెట్టి నాగేశ్వరరావు జంపన అచ్యుత రామరాజు కోనపల్లి రామ్మోహన్రావు కాండ్రేగుల అప్పారావు జనపరెడ్డి శ్రీనివాసరావు పెంటకోట హరే రామ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్య దొర సభ్యులు రాజీనామా సమర్పించారు.

## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముస్తాబైన ప్రభుత్వ కార్యాలయాలు

యలమంచిలి, జూన్ 11, ప్రభాతవార్త



నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారాన్ని సందర్భంగా యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాల తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు. మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూసేందుకు ఎల్ఈడి స్క్రీన్‌ని ఏర్పాటు చేశారు. కార్యాలయ ఆవరణలో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు అందరూ వీక్షించేందుకు వీలుగా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు.

## తాళ్లమ్మ తల్లికి మొక్కులు తీర్చిన కూటమి నేతలు..

యలమంచిలి, జూన్11, ప్రభాతవార్త



యలమంచిలి ఎమ్మెల్యేగా సుందరపు విజయ్‌కుమార్ అఖండ విజయం సాధించాలని కోరుతూ మండలంలోని పోతిరెడ్డి పాలెం గ్రామంలో గల తాళ్లమ్మ తల్లికి కూటమి శ్రేణులు వేడుకున్న మొక్కులను మంగళవారం తీర్చుకున్నారు. టీడీపీ జనసేన నాయకులు అమ్మవారికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టీడీపీ నాయకులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు యలమంచిలి జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీను కాళ్ల సత్యనారాయణ జన సైనికులు పాల్గొన్నారు.

## యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి రాజీనామా చేసిన ఎర్రయ్య దొర

యలమంచిలి, జూన్11, ప్రభాతవార్త



యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఎర్రయ్య దొర మంగళవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఎర్రయ్య దొర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టులకు గాను యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నాకు అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజుకి కృతజ్ఞతలు తెలిపారు. గత ఎన్నికల్లో వైసిపి పరాజయం పాలవడంతో ఈ రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనతోపాటు కమిటీ సభ్యులు కూడా రాజీనామాలు సమర్పించారని ఆయన తెలిపారు.

## ప్రమాదవశాత్తు నీటి మునిగి ఇద్దరు యువకులు మృతి

యలమంచిలి, జూన్ 11, ప్రభాతవార్త

యలమంచిలి మండలం తేరువుపల్లి గ్రామ శివారులో శారదానది కాలువలో ఈతకు దిగి ఇద్దరు యువకులు మృతి చెందినట్లు రూరల్ ఎస్సై సింహాచలం తెలిపారు. సింహాచలం తెలుగు వివరాలు ప్రకారం దిమిలి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు గాజువాక చెందిన జగన్ మంగళవారం ఉదయం తేరువుపల్లి గ్రామ శివారులో గల శారదా నది నీరు ఉధృతికి తట్టుకోలేక మృతి చెందినట్లు వాళ్ల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇద్దరు యువకులు శ్రీనివాసరావు వయస్సు(22) సంవత్సరాలు జగన్(18) సంవత్సరాలు ఇద్దరు యువకులు మృతి చెందడంతో వారి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## ఘనంగా బంగారమ్మతల్లి వారాలు

భీమునిపట్నం, జూన్ 11, ప్రభాతవార్త



విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం అమనాం పంచాయితీలో బంగారమ్మతల్లి వారాలు సందర్భంగా సోమవారం ఎర్నమ్మ, రాయిలక్ష్మమ్మ అమ్మవార్లకు, ఇవాళ దుర్గాలమ్మ, బంగారమ్మ తల్లి అమ్మవార్లను పూజారి గొర్సు రామిరెడ్డి జంగిడీలో గ్రామమంతా తిరుగాడారు. పసుపు, కుంకాలు, ఫలాలతో మహిళలు జంగిడీలో అమ్మవార్ల ప్రతిమలకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దుర్గాలమ్మ, బంగారమ్మ తల్లి అమ్మవార్ల అనుపు అనంతరం పోలమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల ప్రతిమలను జంగిడీలో పూజారి గొర్సు రామిరెడ్డి గ్రామంలో తిరుగాడారు. భక్తి ప్రపత్తులతో ప్రజలు పూజలు నిర్వహించారు. రాత్రి సమయంలో పోలమ్మ, ముత్యాలమ్మ అనుపుతో బంగారమ్మ వారాల పండుగ ముగుస్తుంది. బంగారమ్మ తల్లి గుడి వద్ద పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి కోళ్లు, పొట్టేళ్లను నైవేద్యంగా మొక్కులు చెల్లించుకున్నారు.

## భక్తులకు పులిహార ప్రసాదం పంపిణీ

భీమునిపట్నం, జూన్ 11, ప్రభాతవార్త



శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మ వారి పసుపు కుంకాలు సందర్భంగా వచ్చిన భక్తులకు తెలగా సేవా సంఘం చిట్టివలస వారి ఆధ్వర్యంలో మూడు వేల మంది భక్తులకు పులిహార ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. వైస్ ప్రెసిడెంట్ రంగూరి గిరిధర్ సెక్రటరీ నార్ల వాసు మేకల రమేష్ నక్కన రమేష్ దేశెట్టిలీల సుశీల పాల్గొన్నారు.

## డా.సందీప్ పంచకర్లని మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు

భీమునిపట్నం, జూన్11, ప్రభాతవార్త




పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు భీమ్లా నాయక్ (పవన్ కళ్యాణ్) విజయానికి అహర్నిశలు శ్రమించి చారిత్రాత్మక భారీ విజయాన్ని అందించి తిరిగి మన నియోజకవర్గానికి విచ్చేసిన భీమిలి నాయక్ డా.సందీప్ పంచకర్లని జనసేన పార్టీ భీమిలి మండల ఉపాధ్యక్షులు ఎరుసు సూరిరెడ్డి, తాళ్ళవలస పంచాయితీ జనసేన పార్టీ సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం..

నక్కపల్లి, జూన్ 11, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం, చిన్నతీనార్ల గ్రామం ప్రసిద్ధి చెందిన అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్వాహకులు కంబాల అమ్మోరయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. యువకులు, మహిళలు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. ఈపూజా కార్యక్రమంలో ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పీక్కి. కోదండరాం, రాష్ట్ర కార్యదర్శి వాసుపల్లి నూకరాజు, ఉమ్మిడి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు అర్రిజిలి శ్రీను, అనకాపల్లి జనరల్ సెక్రటరీ జనరల్ శ్రీనివాసు, అనకాపల్లి జిల్లా ఉద్యోగ వీబాగ్ కార్యదర్శి కాంబల. రాజు, నక్కపల్లి మండలం అధ్యక్షులు పీక్కి నూకనాథము, పెద్ద తీనర్ల జనసేన పార్టీ ప్రసిడెంట్ మైలపల్లి గిరిష్, శ్రీను, జగదేస్ తదితరులు దర్శించుకున్నారు.

### సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన

## పద్మనాభ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు

భీమునిపట్నం, జూన్ 11, ప్రభాతవార్త



సీఎంగా చంద్రబాబు నాయుడు చేసే ప్రమాణ స్వీకారోత్సవానికి వీక్షించడానికి తమ అభిమానాన్ని చాటుకోవడానికి పద్మనాభ మండలం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్లలో ప్రమాణ స్వీకార ప్రదేశం గన్నవరానికి బయలుదేరి వెళ్లారు. ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన వారిలో పద్మనాభ మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కే.నగేష్ కుమార్ అనంతరం గ్రామ సర్పంచ్ గొర్రెపోటు పెద ఎర్రి నాయుడు కొవ్వాడ గ్రామం నుండి తెలుగుదేశం సీనియర్ నాయకులు కోన శ్రీను మద్ది గ్రామము నుండి కనకల శ్రీను పాండ్రంగి గ్రామపంచాయితీ నుండి తెలుగుదేశం సీనియర్ నాయకులు మహంతి అప్పల రమణ పిన్నింటి రమణ తునివలస గ్రామం మాజీ ఎంపీటీసీ రేవల్ల చిన్ని బాంధవుపురం గ్రామ మాజీ సర్పంచ్ సాగి కృష్ణ మూర్తి రాజు ఉన్నారు.

## విద్యాకానుక కిట్ల నాణ్యతపై అధికారులు దృష్టి పెట్టాలి..!

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, జూన్11, ప్రభాతవార్త



ప్రతీ ఏడాది మొదటి విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పంపిణీ చేసే విద్యా కానుక కిట్ల నాణ్యత విషయంలో అధికారులు దృష్టి పెట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతీ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యా కానుక కిట్లు పంపిణీ చేస్తుందని అన్నారు. కానీ వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత రంగులకు, ఫోటో స్టిక్కర్లకు ప్రాధాన్యత ఇచ్చారే తప్పా నాణ్యతపై శ్రద్ధ తీసుకోలేదని అన్నారు. స్కూల్ బ్యాగులు, బెల్టులు, షూలు విద్యార్థులకు ఇచ్చిన మొదటి నెలనుండే చిరిగిపోవడం మొదలవుతుందని అన్నారు. నాటి ప్రభుత్వ పెద్దలు వారి అనుచరగనాలకు కాంట్రాక్టులు ఇచ్చి నాసిరకం మెటీరియల్ వాడారని గంటా నూకరాజు ఆరోపించారు. దోచుకోవడం దాచుకోవడం తప్ప జగన్ రెడ్డి సర్కార్ చేసిన నిర్వాకం ఏమి లేదని అన్నారు. దయచేసి విద్యాశాఖ అధికారులు పునరాలోచన చేసి ప్రస్తుత ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాలని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందించే ఏ కానుక అయినా నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంలో తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం వేరని అన్నారు. విద్యకు సంబంధించి నారా చంద్రబాబు నాయుడు చరిష్మా అధికారులు గుర్తించాలని గంటా నూకరాజు అన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

ఎస్.రాయవరం, జూన్ 11, ప్రభాతవార్త

మేజర్ పంచాయితీ తిమ్మాపురం శివారు గోకులపాడు గ్రామం వద్ద జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుప్రమాదం తప్పినట్లు స్థానిక ఎస్ఐ విభీషణరావు తెలిపారు. మంగళవారం తెల్లవారు ఝూమున ఐదున్నర గంటల సమయంలో యలమంచిలి నుండి తుని వైపు వెళ్ళే లారీ జాతీయ రహదారి ప్రక్కనున్న ఇంట్లోకి దూసుకెళ్ళినట్లు తెలిపారు. డ్రయివర్ నిద్రమత్తులో ఒక్కసారిగా ఇంట్లోకి దూసుకెళ్ళిందన్నారు. అయితే రహదారి ప్రక్కన కాలువ డివైడర్ ఉండడంతో పెనుప్రమాదం తప్పింది. కాలువ మీదకు లారీ వెళ్ళగానే కాలువ గోడలు కృంగిపోవడంతో లారీ ఇంటిలోపలికి వెళ్ళకుండా ఆగిపోయిందన్నారు. దీంతో ఇంట్లో నివసిస్తున్న వారంతా క్షేమంగా బయటపడ్డారన్నారు. ఈ ప్రమాదంలో క్లీనర్‌కు చిన్నపాటి గాయాలు కావడంతో నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం రమేష్, అనితలను కలిసిన టీడీపీ, జనసేన నాయకులు

నక్కపల్లి, జూన్ 11, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సభ్యురాలు వంగలపూడి అనితులను విజయవాడలోని పార్టీ కార్యాలయంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన టీడీపీ, జనసేన పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారికి విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కలసిన వారిలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జనసేన, టీడీపీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, నల్లప్ప రాజు వెంకటరాజు, కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు) రమాకుమారి, కర్రి వెంకట సత్యనారాయణ, చిక్కాల శ్రీను, యల్లవరహాలు, గోసల చిన్న తాతారావు, గోసల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న ప్రభుత్వ కార్యాలయాలు..

నక్కపల్లి, జూన్ 11, ప్రభాతవార్త




ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్నాయి. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రభుత్వం తరఫున ప్రత్యేక బస్సుల్లో విజయవాడకు మంగళవారం రాత్రి పలువురు ప్రతినిధులు బయలుదేరి వెళ్లారు. ఎండిఓ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎండిఓ కార్యాలయంలో మండలానికి సంబంధించిన పలువురు డ్వాక్రా సంఘాలు ప్రతినిధులు ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరి వెళ్లారు.

## వాహనాలు తనిఖీ -డ్రైవర్లకు సూచన..

నక్కపల్లి, జూన్11, ప్రభాతవార్త




ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా వాహనాలు రద్దీని గుర్తించి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాల మేరకు వాహనాలు రద్దీ లేకుండా సీఐ అంబటి విజయకుమార్ ఆధ్వర్యంలో క్రమబద్ధీ కరిస్తున్నారు. నక్కపల్లి టోల్‌ప్లాజా వద్ద ప్రధాన రహదారుల జంక్షన్‌ల వద్ద ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే వాహనాల డ్రైవర్లకు సీఐ అంబటి విజయకుమార్, పాయకరావుపేట సీఐ అప్పలరాజు, ఎస్.రాయవరం, సీఐ అప్పన్నలు కలిసి వాహనాల తనిఖీలతో పాటు ట్రాఫిక్ నియంత్రణను తెలియజేస్తూ రాత్రి సమయాల్లో ప్రయాణం విషయంలో డ్రైవర్లు చాకచక్యంగా వ్యవహరించాలని, వేగవంతమైన ప్రయాణం వద్దని నిద్రపోకుండా చూసుకోవాలని, ఒకవేళ నిద్ర వస్తే వాహనం పక్క వాహనం నిలుపుదల చేసి ఫేస్ వాష్ చేసుకుని మళ్లీ వాహనాన్ని వెళ్ళేటట్లు చూసుకోవాలని పలు సూచనలు చేశారు. ఎంత భద్రతగా వెళ్తున్నామో అంత భద్రతగా తిరిగి వచ్చినట్లు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ వల్ల వేరే మార్గాల్లో వాహనాలు వెళ్ళేటట్లు ఏమాత్రం కూడా ప్రయత్నించవద్దని ఆచితూచి వాహనాలను ముందుకు వెళ్లేటట్లు చూసుకోవాలని వారందరికీ సూచనలు ఇచ్చారు. ఇదే కాకుండా వేంపాడు టోల్ ప్లాజా వద్ద మేనేజర్ కృష్ణ ప్రత్యేకంగా వాహనదారులకు పలు సూచనలు తెలిపారు.

## నేడు సంపత్ వినాయక 6వ ఆలయ వార్షికోత్సవం

నక్కపల్లి, జూన్ 11, ప్రభాతవార్త




నక్కపల్లి మండల కేంద్రం వెంకట్ నగర్ కోలనీలో గల సంపత్ వినాయక 6వ వార్షికోత్సవం ఘనంగా జరుగునని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 7గం.ల నుండి సామూహిక అభిషేకాలు, మండపారన, సహస్ర నామార్చన, లక్ష్మి గణపతి హెూమం, పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్పములు, అనంతరం ప్రసాదం వితరణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# పన్నీరుసెల్వంకి ఘన స్వాగతం




తమిళనాడు మాజీ సీఎం పన్నీరు సెల్వంను విజయవాడ విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్. అనంతరం శాలువాను కప్పి సత్కరించారు. తర్వాత బిజెపి రాష్ట్ర చీఫ్ పురందేశ్వరిని కలిశారు.
-విశాఖపట్నం, ప్రభాతవార్త

## పల్లా శ్రీనివాస్‌కు అభినందనలు




9లో



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను మాజ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకన్న చిత్రపటాన్ని అందజేశారు.
- అనకాపల్లి, ప్రభాతవార్త

# విశాఖ ప్రాధాన్యత పెరుగుతుంది..

ఆర్థిక ఆధునిక నగరంగా అభివృద్ధి -ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు



విశాఖ మహా నగరానికి విశేష ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విశాఖను ఆర్థికంగానూ, ఆధునిక గొప్ప నగరం గాను తీర్చి దిద్దుతానని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో రేపటి నుంచి ప్రజా పరిపాలన.. ప్రతి అడుగు ప్రజల కోసమేనని ఆయన అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు అధికారం కాదు.. ఉన్నతమైన బాధ్యత అని, 93 శాతం సీట్లు, 57 శాతం ఓట్లతో విజయం గతంలో ఎప్పుడూ లేదు అన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడదాం.. తెలుగు జాతిని నెంబర్-1 చేద్దాం అని పిలుపునిచ్చారు. విజయవాడలోని ఏ కనెక్షన్‌లో మంగళవారం జరిగిన కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్, పురంధరేశ్వరి పాల్గొన్నారు.

8లో

# కోర్కెలు తీర్చే తల్లి కల్పవల్లి.. మోదకొండమ్మ

- పాడేరులో ఘనంగా ముగిసిన అమ్మవారి జాతర మహోత్సవాలు - అనుపోత్సవంలో లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు



9లో








పాడేరు, జూన్ 11, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి మూడురోజుల మహోత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిసాయి. చివరిరోజు మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా రాష్ట్రం నలుమూల నుంచి వేలాది భక్తులు హాజరుకావడంతో ఉత్సవాలు ఘనంగా ముగియడమే కాకుండా విజయవంతం అయ్యాయి. మోదకొండమ్మ ఉత్సవాలు అనుపు చివరిరోజు మంగళవారం లక్షలాది మంది భక్తులు పాడేరు పట్టణానికి రావడంతో రహదారులన్ని ప్రజలతో కిక్కిరిసిపోయాయి. పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు మంగళవారం ఉదయం నుంచే భారీ ఎత్తున భక్తులు వచ్చి మ్రొక్కులను తీర్చుకున్నారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఘటాలతో డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆలయాన్ని చేరుకొని ఘటాలతో అమ్మవారిని దర్శించుకొని ఘటాలను ఆలయం ప్రాంగణంలో విడిచి పెట్టారు. అనంతరం ఆలయ సమీపంలో కోళ్ళను, మేకలు, గొర్రెపోతులను అమ్మవారికి చూపుతూ మ్రొక్కులను తీర్చుకున్నారు. మంగళవారం సాయంత్రం సతకంపట్టులో కొలువుదీరి ఉన్న అమ్మవారి పాదాలు, ఘటం, ఉత్సవ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం. విజయసునీత, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు, తాజా మాజీ ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జెసి భావన, ఐటిడిఎ పిఒ అభిషేక్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు తదితరులు మిగతా 8లో

# గంటాను కలిసిన టిడిపి నేతలు



విజయవాడలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును పాయకరావుపేట టిడిపి, జనసేన నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జనసేన, టిడిపి నాయకుడు కొప్పిశెట్టి వెంకటేష, పెద్దిరెడ్డి చిట్టిబాబు, నల్లప్పరాజు, వెంకటరాజు, కల్లేపల్లి చిన్నప్పలరాజు (బాజ్జీరాజు), రమాకుమారి, కర్రి వెంకటసత్యనారాయణ, చిక్కాల శ్రీను, యల్ల వరహాలు, గోసల చిన్నతాతారావు, గోసల శ్రీకాంత్, డాక్టర్ రవి, తదితరులు ఉన్నారు.
- నక్కపల్లి, ప్రభాతవార్త

# వైభవంగా సింహాద్రినాథుని కల్యాణం



సింహాచలం, జూన్ 11, ప్రభాతవార్త :

శ్రీవరహాలక్ష్మీనృసింహస్వామివారి నిత్యకల్యాణాన్ని మంగళవాం విశేషంగా నిర్వహించారు. ఆర్జితసేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవింద రాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతనయజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాలు ప్రక్రియను కమనీయంగా జరిపించారు. భక్తులకు వేదాశీర్వచనం, శేషవస్త్రాలు, స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.

# అక్రమ నిర్మాణాల జాతర

చక్రం తిప్పుతున్న సచివాలయ వార్డు ప్లానింగ్ సెక్రటరీలు
-చోద్యం చూస్తున్నజోన్-5 టౌన్ ప్లానింగ్ అధికారులు
-తప్పుడు నివేదికలతో చీఫ్ సిటీ ప్లానర్‌ను మభ్య పెడుతున్నఉద్యోగులు



8లో

# తృటిలో తప్పిన ప్రమాదం

జాతీయ రహదారి పక్కనున్న ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ... డ్రైవర్ నిద్ర మత్తే కారణం



6లో

# 13 నుంచి స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు

మాధవధార, జూన్ 11, ప్రభాతవార్త

ఈనెల 13వ తేదీ నుంచి పాఠశాలలు పున: ప్రారంభమవుతున్నందున ఆ రోజు నుంచి స్కూలు, పాఠశాలల బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ ఫిట్నెస్ చేయని బస్సులను సీజు చేయడంతో పాటుగా పాఠశాల, కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలు ఈనెల 30 వరకు కొనసాగుతాయన్నారు. అందువల్ల యాజమాన్యాలు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలకు సంబంధించి ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందిన తర్వాతనే వాహనాన్ని నడపాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 1089 స్కూల్ బస్సులకు సర్టిఫికెట్ జారీ చేయడమైనదని చెప్పారు.



# ఆదమరిస్తే.. అంతే సంగతులు!

ప్రమాదకరంగా నందివలస, బిట్రగండ మధ్య కల్వర్టు - పట్టించుకోని అధికారులు



6లో

# నదిలో ఈతకు దిగి.. ఇద్దరు యువకుల మృతి



6లో

యలమంచిలి మండలం తేరువుపల్లి వద్ద ఘటన
- దిమిలికి చెందిన శ్రీనివాస్, గాజువాకకు చెందిన జగన్‌గా గుర్తింపు
- ఆయా గ్రామాల్లో విషాదఛాయలు
- పోలీస్ కేసు నమోదు

## నేడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం

### కళకళలాడుతున్న ప్రభుత్వ కార్యాలయాలు

యలమంచిలి, జూన్11, ప్రభాతవార్త

నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని సందర్భంగా యల మంచిలి పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయాన్ని విద్యుత్ దీపాల తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు. మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూసేందుకు ఎల్ఈడి స్క్రీన్‌ని ఏర్పాటు చేశారు. కార్యాలయ ఆవరణలో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు అందరూ వీక్షించేందుకు వీలుగా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు.



## కోడ్ ముగిసినా.. ముసుగు తీయరేం..

అనకాపల్లి, జూన్ 11, ప్రభాతవార్త



ఎన్నికల కోడ్ ముగిసినా రాజకీయ నాయకుల విగ్రహాలకు మాత్రం మోక్షం కలుగలేదు. ప్రభుత్వం మారడంతో అధికారుల లో ఎందుకో ఉదాసీనత కనిపిస్తుంది. జిల్లాలో అధికశాతం మండలాలలో విగ్రహాలకు ముసుగు తొలగించలేదు. వైసీపీ కేడర్ నుంచి అంతగా స్పందన కనిపించలేదు కానీ తెలుగు దేశం పార్టీ వర్గాలు మాత్రం ఈ ముసుగులు తొలగించాలని కోరుతున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే అధికారులు శ్రద్ధగా అన్ని విగ్రహాలకు ముసుగులు తొడిగారు. సుదీర్ఘమైన ఎన్నికల ప్రక్రియ ముగియడంతో చాలామంది అధికారులు సెలవుల్లో ఉన్నారు. కొంతమంది అధికారులు డిప్యుటేషన్‌పై వచ్చారు. వీరిలో చాలామంది రిలీవ్ కాలేదు. దీంతో మండల కార్యాలయాల్లో అందుబాటులో లేని కారణంగా విగ్రహాలకు ముసుగులు తొలగించలేదని దిగువ స్థాయి సిబ్బంది చెబుతున్నారు. ఉన్నతాధికారుల కూడా ఈ అంశంపై దృష్టి సారించలేని కారణంగా మహా నాయకులు ముసుగులో ఉండడంతో ఆయా పార్టీల కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 12న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం

### ప్రతి నియోజకవర్గం నుండి ప్రత్యక్ష ప్రసారం : జిల్లా కలెక్టర్ విజయ సునీత

పాడేరు, జూన్11, ప్రభాతవార్త



ఈ నెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న ప్రత్యక్ష కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి నియోజకవర్గం పరిధిలో ప్రజలంతా వీక్షించడానికి వీలుగా ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం 11.27 నిమిషాలకు మేధ ఐటి పార్క్ (గన్నవరం విమానాశ్రయం ఎదురుగా) కేసరపల్లి విజయవాడలో ప్రమాణ స్వీకార మహోత్సవం జరుగనున్న విషయం విధితమే. ఈ నేపధ్యంలో జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో ఆయా మండల అభివృద్ధి కార్యాలయాలలో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తామని, వాటితో పాటు నియోజక వర్గాల ప్రధాన కేంద్రాలలో బిగ్ టివి ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. పాడేరు నియోజకవర్గంలో పాత బస్ స్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద, అరకు నియోజకవర్గంలో గిరిజన మ్యూజియం దగ్గర, రంపచోడవరం నియోజకవర్గంలో ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా ఏర్పాటు చేసినట్లు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించకోవాలని కలెక్టర్ సూచించారు.

## శ్రీ మోదకొండమ్మ వారి సహస్ర మూర్తుల దివ్య దర్శనం

పాడేరు,జూన్11,ప్రభాతవార్త



శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారి గుడి ఎదురుగా ఉన్నటు వంటి ఓపెన్ ఆడిటరియం నందు ఒక్క సారి చూస్తే వందల, వేలసార్లు చూసిన అనుభూతి కల్గించే అద్భుత మైన శివలింగం సహిత శ్రీ మోద కొండమ్మ వారి సహస్ర మూర్తుల దివ్య దర్శనం, నిరంతర అభిషేక మహా శివలింగం దర్శనం, ప్రముఖ ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం భక్తులకు ఏర్పాటు చేశారు. వీటితో పాటు శివ పరమాత్ముని ద్వారా వినిపించబడిన అద్భుతమైన ఆత్మ పరమాత్మ, కాలచక్ర జ్ఞానం, మానవ జీవిత లక్ష్యం మొదలైన ఆధ్యాత్మిక జ్ఞాన రహస్యాలతో కూడిన ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శిని ఏర్పాటు చేయబడింది. ఉత్సవాలు మూడు రోజుల పాటు సాయంత్రం నుండి అమ్మవారి గుడి ఎదురుగా ఉన్నటువంటి ఆడిటోరి యం వద్ద సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, చైతన్య నవ దుర్గల దర్శనం, చైతన్య శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య దర్శనం మొదలైన కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి. ఈ కార్యక్రమాల నిర్వాహకులు బ్రహ్మ కుమారీస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు బికె.విజయ, బికె.లక్ష్మి, బికె.శారద, బికె. చంద్రలతో పాటు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం కాకినాడ నుండి రాజయోగిని రజని దీదీ, అమలాపురం రాజమండ్రి, విశాఖపట్నం మొదలగు ప్రాంతాల నుండి వివిధ బ్రహ్మకుమారీస్ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఐటీడీఏ పీవో



పాడేరు, జూన్ 11, ప్రభాతవార్త

ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ మోద మంగళవారం కొండమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్ ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం.హేమ లత, ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో ఆరేళ్ల పాపపై గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం?

పాడేరు, జూన్11, ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర కు వచ్చిన ఆరేళ్ల బాలికపై గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం పాల్పడినట్టు తెలిసింది. జాతరకు కుటుంబం రాగా తల్లిదండ్రులు నిద్రించిన సమయంలో పాపను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుని వెళ్లి అత్యాచారం చేసి అక్కడ నుంచి పరారు అయినట్టు తెలిసింది. పాప ఏడుస్తూ విషయం పెద్దవారికి చెప్పడంతో పాడేరు ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ అత్యాచారంపై పోలీసులు కేసు నమోదు చేసి అత్యాచారంకు పాల్పడిన గుర్తు తెలియని వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ప్రతిభ కనబరిచిన కళాకారులకు ప్రశంస పత్రాలు

విశాఖపట్నం, జూన్ 11, ప్రభాతవార్త



భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఒరిస్సా రాష్ట్రం పూరిలో జరిగిన జగన్నాథ స్వామి ఉత్సవ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలో నగరానికి చెందిన సిరి డాన్స్ అకాడమీ ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన కళాకారులకు నిర్వాహకులు జ్ఞాపికలు అందజేశారు. ఈ ప్రదర్శనలో కళాకారిని కావ్య శ్రీ పద్మిని, సిరి డాన్స్ అకాడమీ మాస్టర్ సిరి తదితర కళాకారులు పాల్గొన్నారు.

## విశాఖ ప్రాధాన్యత పెరుగుతుంది..

### ఆర్థిక ఆధునిక నగరంగా అభివృద్ధి -ఏపి సీఎం నారా చంద్రబాబు నాయుడు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

అమరావతే రాజధాని అని పోలవరం పూర్తి చేసి ప్రతి ఎకరాకూ నీళ్లు ఇస్తామని చెప్పారు. కూల్చివేతలకు, కక్షసాధింపులకు మా ప్రభుత్వంలో చోటు లేదని, అలా అని తప్పు చేసిన వాళ్లను వదిలేది లేదు.. చట్టప్రకారం శిక్షిస్తాం అని ఆయన ఉద్ఘాటించారు. సీఎం పర్యటనలు ఉంటే పరదాలు కట్టడం.. షాపులు మూసేయడం.. చెట్లు నరికేయడం ఉండదని, కూటమికి ఘనవిజ యాన్ని అందించిన ప్రజలకు శిరసువంచి నమస్కరిస్తున్నా అని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని ఎన్నుకుంటూ కూటమి ఎమ్మెల్యేలు మంగళవారం నిర్ణయం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో రేపటి నుంచి ప్రజాపాలన సాగుతుం దని, ప్రతి నిర్ణయం ప్రతి అడుగు ప్రజల కోసమే ఉంటుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయు డు స్పష్టం చేశారు. ప్రజా వేదికలా కూల్చివేతలు, మూడు రాజధానుల పేరుతో ఆటలు ప్రజా ప్రభుత్వం లో ఉండవని ఉద్ఘాటించారు. బాధ్యతాయుతమైన, ఒక పాజిటివ్ గవర్నమెంట్ ఉంటుందని చంద్రబాబు అన్నారు. ప్రజలు తమకు ఇచ్చింది అధికారం కాదని... అత్యున్నతమైన బాధ్యతని పేర్కొన్నారు. అశాంతికి తావు లేకుండా రాష్ట్రంలో పాలన ఉంటుందన్నారు. "నేను చాలా ఎన్నికలు చూశాను కానీ ఈ ఎన్నికల్లో ప్రజలు రాష్ట్ర చరిత్రలో లేని విధంగా తీర్పు ఇచ్చారన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును నిలబెట్టుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. కూటమికి ఘన విజయాన్ని అందించిన ప్రజలకు శిరసువంచి పాదాభివందనం చేస్తున్నాను అన్నారు. ప్రమాదంలో ఉన్న రాష్ట్రాన్ని కాపాడుకోవాడానికి ప్రజలు చొరవ చూపారని ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలి అనేది మన లక్ష్యమని ఎన్నికల ముందు ప్రచారం చేశాం అన్నారు. ప్రజలు గెలిచారు.. రాష్ట్రాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనపై ఉందనీ, అరాచక, విధ్వంసకర పాలనను ఐదేళ్లు ప్రజలు భరించారు అన్నారు. మూడు పార్టీలు అత్యున్నత ఆశయాలతో పొత్తు పెట్టుకున్నాయని, ఎన్నోసార్లు కలయిక జరిగినప్పటికీ ఇప్పటి పొత్తును నూటికి నూరుశాతం కార్యకర్తలు, నేతలు స్వాగతించి సమిష్టిగా పని చేశారన్నారు. కూటమి విజయానికి కష్టపడ్డ మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నా అని చంద్రబాబు అన్నారు.

### ప్రజలు పెట్టుకున్న నమ్మకంతోనే ఇంతటి విజయం..

"1994లో జరిగిన ఎన్నికలు ఏకపక్షంగా జరిగినప్పటికీ ఇన్ని ఓట్లు, సీట్లు రాలేదనీ, ఈ ఎన్నికల్లో మనం ఓడిపోయింది కేవలం 11 సీట్లలో మాత్రమే. 93శాతం స్ట్రైక్ రేట్‌తో 57శాతం ఓట్లను కూటమి సాధించిందని చెప్పారు. ఇది గెలుపు మాత్రమే కాదు.. మనపై ఉన్న బాధ్యత. శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి, అమలాపురం, ఏలూరు, రాజమండ్రి, మచిలీపట్నం, కృష్ణా, గుంటూరు, నరసరావుపేట, నెల్లూరు, అనంతపురం, హిందూపురం, చిత్తూరు, నంద్యాల పార్లమెంట్ స్థానాల పరిధిలో కూటమి క్లీన్ స్వీప్ చేసిం దన్నారు. జనసేన 21సీట్లలో పోటీ చేసి 21స్థానాలనూ గెలించిందనీ బీజేపీ 10స్థానాల్లో పోటీ చేస్తే 8 చోట్ల విజయం సాధించిందన్నారు. 95వేల ఓట్ల మెజార్టీతో గాజువాకలో టీడీపీని గెలిపించారని గుర్తు చేశారు.

### కష్టకాలంలో పవన్ కళ్యాణ్ మద్దతు ఎప్పుడూ మర్చిపోలేను...

"అక్రమ కేసులతో నన్ను జైల్లో పెట్టినప్పుడు పవన్ కళ్యాణ్ ఇచ్చిన మద్దతును ఎప్పుడూ మరిచిపోను అని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని గతంలో చెప్పినప్పటికీ జైల్లో నన్ను కలిసిన అనంతరం పొత్తును పవన్ కళ్యాణ్ ప్రకటించారు అన్నారు. మూడు పార్టీలు కలిసి పోటీ చేసేందుకు చొరవ తీసుకున్నారని, ఎన్నికల సమయంలో ధర్మవరంలో పర్యటించిన అమిత్ షా వైసీపీ ప్రభుత్వ అవినీతిని ఎండగట్టడంతో పాటు ఏపీకి ఏం అవసరమో చెప్పారన్నారు. దీంతో కూటమిపై నమ్మకం పెరిగిందన్నారు. చిలకలూరిపేట, రాజమండ్రి, అనకాపల్లి, రాజంపేట సభలతో పాటు విజయవాడ రోడ్ షోలో మోదీ పాల్గొన్నారని, ఈ సభలు, రోడ్ షోలకు ప్రజల నుండి విశేషమైన స్పందన వచ్చిందని కూటమి నేతలు, కార్యకర్తలు ఈ ఎన్నికల్లో కష్టపడ్డ విధానం ఎప్పుడూ చూడలేదు అన్నారు. మీ సహకారంతోనే 4వ సారి సీఎంగా రేపు ప్రమాణస్వీకారం చేస్తున్నానని, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతాం. మళ్లీ ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని చెప్పారు. రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో కేంద్ర సహకారం కూడా అవసరం అని ఆశగా మోదీ, అమిత్, నడ్డాతో పాటు కేంద్ర నాయకత్వాన్ని వారిచ్చిన హామికి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా అని చంద్రబాబు అన్నారు. జగన్ ప్రవర్తన చూశాక ఇలాంటి వ్యక్తి పాలనకు పనికి రాడని ప్రజలు నిర్ణయించుకుని తీర్పునిచ్చారన్నారు. పాలన ఎలా ఉండకూడదో.. గత పాలన ఒక కేస్ స్టడీ." అని చంద్రబాబు వివరించారు.

### గౌరవసభగా శాసనసభను నడుపుదాం..

"కక్ష తీర్చుకోవాలని ముందకెళ్తే సమస్యలే వస్తాయని అలాగని తప్పు చేసిన వారిని క్షమించి పూర్తిగా వదిలేస్తే మళ్లీ అదే దారికి వస్తారని చంద్రబాబు నాయుడు చెప్పారు. చట్ట పరంగా శిక్షించడంతో పాటు విధ్వంసం, కక్ష రాజకీయాలు చేయకుండా సరైన దారిన పెట్టాలన్నారు.

### కక్షపూరిత రాజకీయాలు కాదు.. నిర్మాణాత్మక రాజకీయాలు చేద్దాం..

"రాష్ట్రానికి ఎంత అప్పు ఉందో తెలీదు...ఎక్కడ నుండి తెచ్చారో తెలీదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. సాగునీటి వ్యవస్థ నిర్వీర్యం అయింది అని చంద్రబాబు నాయుడు వివరించారు. వ్యవసాయం రంగం పూర్తిగా సంక్షోభంలో ఉందనీ, ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. పదేళ్ల తర్వాత కూడా రాజధాని ఏది అంటే చెప్పుకోలేని పరిస్థితి ఉందని, కక్ష పూరిత రాజకీయాలు కాకుండా నిర్మాణాత్మక రాజయాలు పాటిద్దాం అన్నారు.

### రాజధానిగా అమరావతి...ఆర్థిక రాజధానిగా విశాఖ..

"ఏపీకి రాజధానిగా అమరావతే ఉంటుందని, విశాఖ ఆర్థిక రాజధానిగా ఉంటుందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మూడు పార్టీలకు విశాఖపట్నం ముఖ్యమైన నగరం అని, 2014లో ఎంపీగా విశాఖలో హరిబాబు భారీ మోజారిటీతో గెలిచారని తర్వాత 2019లో విశాఖపట్నంలోని 4 సీట్లు గెలిచాం అని గుర్తు చేసిన చంద్ర బాబు ఇప్పుడు విశాఖ పార్లమెంట్‌ను క్లీన్ స్వీప్ చేశాం అన్నారు. విశాఖను రాజధానిగా చేస్తామని, ప్రమాణ స్వీకారం అక్కడే చేస్తానని జగన్ చెప్పినా ప్రజలు ఇక నువ్వు రావొద్దని తీర్పు ఇచ్చారన్నారు. నేను సీఎంగా ఉన్నా, నా మిత్రుడు పవన్ కళ్యాణ్ ఏ పదవిలో ఉన్నా సామాన్యుల్లా ప్రజల్లో ఒకరిగానే ఉంటాం అన్నారు. హోదా సేవ కోసం తప్ప పెత్తనం కోసం కాదని, మేము బయటకు వచ్చినప్పుడు ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదన్నది మా విధానం." అని చంద్రబాబు అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ మోదీ కల అని, మనందరి కల వికసిత్ ఏపీ అనే లక్ష్యంతో ముందుకు వెళ్దాం అన్నారు. పేదరికం లేని దేశం, రాష్ట్రంగా మారాలని, పేదరికం లేని సమాజం ఎన్టీఆర్ కల అని చంద్ర బాబు నాయుడు వక్కాణించారు. తనకు తెలిసిన ఒకే ఒక్క ఇజం హ్యూమనిజం అని ఎన్టీఆర్ చాటి చెప్పారన్నారు. సమాజమే దేవాయలం- ప్రజలే దేవుళ్లు అని ముందుకెళ్లిన ఎన్టీఆర్ కలలను సాకారం చేద్దాం." అని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

## అక్రమ నిర్మాణాల జాతర

### చక్రం తిప్పుతున్న సచివాలయ వార్డు ప్లానింగ్ సెక్రటరీలు -చోద్యం చూస్తున్న జోన్-5 టౌన్ ప్లానింగ్ అధికారులు -తప్పుడు నివేదికలతో చీఫ్ సిటీ ప్లానర్‌ను మభ్య పెడుతున్న ఉద్యోగులు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధి జోన్-5 పరిధిలో అక్రమ నిర్మాణాల జాతర కొనసాగుతుంది. ముఖ్యంగా 51వ వార్డు, 53వ వార్డు, 60వ వార్డులలో విచ్చలవిడిగా నిర్మిస్తున్న ఈ నిర్మాణాలను అదుపు చేయడంలో సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ప్రతి కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై పరిశీలించి టౌన్ ప్లానింగ్ చేయాల్సిన అధికారులు మొద్దు నిద్ర వీడకపోవడంతో ఎడా పెడ చట్ట విరుద్ధంగా నిర్మిస్తూ అక్రమాలకు ఆజ్యం పోస్తున్నారు. బిల్డర్స్‌తో లాలూచి పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఎంతైనా కట్టుకోండి మాకు ఇచ్చేది ఇవ్వండి అంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం.

### ఫిర్యాదులు బుట్టదాఖలే.. పరోక్ష సహకారంలో జీవీఎంసీ అధికారులు...

మహా విశాఖ నగరపాలక సంస్థ పరిది జోన్-5 పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. ముఖ్యంగా 60వ వార్డు హరిహర క్షేత్రం ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తు నిర్మాణం జరుగుతుంది.. అలాగే అదే ప్రాంతంలో ఎం.ఐ.జీ లో గెడ్డ స్థలాన్ని ఆక్రమించి కనీసం అడుగు స్థలం కూడా సెట్ బ్యాక్స్ వదలకుండా సింగల్ యూనిట్ పర్మిషన్‌తో డబల్ యూనిట్స్ గ్రూప్ హౌస్ నిర్మాణం జరుగుతుంది. వీటిపై జోన్-5 టౌన్ ప్లానింగ్ టిపిఒ విజయ కుమార్‌కు, సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీకి పలు ఫిర్యాదులు అందినా పట్టించుకోలేదు. దీంతో స్థానిక ప్రజలు చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్‌ను నేరుగా కలుసుకొని సదరు అక్రమ నిర్మాణాలపై ఫిర్యదు చేశారు. ఈ మేరకు అక్ర మ నిర్మాణాలపై విఆర్రణ ఇవ్వాలని సిసిపి సురేష్ కుమార్ సంబంధిత ఎసిపికి ఆదేశాలు జారే చేశారు. అయి నప్పటికీ అక్రమ నిర్మాణాలకు బ్రేక్ పడలేదు. అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారే తప్పా చర్యలు తీసుకోలేదు. బిల్డర్స్ దగ్గర నుండి సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా ముడుపులు తీసుకోవడం వలెనే చర్యలకు వెనకడుగు వేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### 51వ వార్డు, 53వ వార్డులలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు..

మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధి జోన్-5 పరిధిలో 51వ వార్డు. 53వ వార్డులలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ముక్యంగా ఈ వార్డులలో పనిచేసే సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీలు అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాస్తునట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. 51వార్డు సచివాలయ సెక్రెటరీ పవన్, 53వ వార్డు సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీ గణేష్‌లు బిల్డర్స్‌తో లాలూచి పడి అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తునట్టు స్థానికంగా గట్టి ప్రచారమే జరుగుతుంది.

### టీడీఆర్‌లు ఎగ్గొట్టినా అదనపు అంతస్తుల నిర్మాణాలకు అనుమతులు

రప్పించడంలో సదరు ప్లానింగ్ సెక్రటరీలు చక్రం తిప్పుతున్నట్టు విమర్శలు లేకపోలేదు. అలాగే సెట్ బ్యాక్స్ లేకుండా నిర్మాణాలు జరిపించడంలోనూ కూడా ఆ ఉద్యోగులు చక్రం తిప్పుతారని విమర్శలు ఉన్నాయ్. ఇంత జరుగుతున్న జోన్-5 టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనే విమరస్లు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు భారీగా అక్రమ నిర్మాణదారులతో లంచాలు దండు కోవడంతో కేవలం నోటీసులు ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటూ అక్రమార్కులకు పరోక్షంగా సహకారం అందిస్తున్నారని విమర్శలు కోకొల్లలు.. జోన్-5 టౌన్ ప్లానింగ్ అధికారుల లోపాయికారి ఒప్పందాలతో జీవిఎంసీకి రావాల్సిన ఆదాయం భారీగా గండి పడుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, సిసిపి సురేష్ కుమార్‌లు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అత్యంత రమణీయం.. భీమునిపట్నం..



విశాఖపట్నం, ప్రభాతవార్త

భీమునిపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లా, మహా విశాఖ నగరపాలక సంస్థ చెందిన పట్టణప్రాంతం. విశాఖపట్నం నగరపాలక సంఘంలో విలీనం కాక ముందు భారతదేశంలో ఇది రెండవ పురపాలక సంఘం (మునిసిపాలిటీ) ఆంధ్రప్రదేశ్‌లోని మొట్టమొదటి పురపాలక సంఘం. (భారత దేశంలో మొట్టమొదటి మునిసిపాలిటీ గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ నగరం). ఇప్పటికి కుడా పూర్వపు మునిసిపాలిటీ కార్యాలయం పెంకులతో నిర్మించబడి ఉంది. ప్రాంతీయులు ఈ గ్రామాన్ని భీమిలి అని పిలుస్తారు. భీమిలి విశాఖపట్టణానికి 24 కి.మీ. దూరంలో విశాఖ - భీమిలి బీచ్ రోడ్డుపై చివరన ఉంది. భీముని పట్టణం పశ్చిమం వైపు ఎత్తుగా ఉండి క్రమంగా తూర్పు వైపు సముద్రతీరానికి వచ్చేటప్పటికి పల్లం కావడం వల్ల పశ్చిమం నుండి తూర్పుకు సముద్రతీరం వైపు చూస్తే కనిపించే పకృతి దృశ్యం అత్యంత రమణీయంగా ఉంటుంది. ఈ పట్టణంలోని లాటిరైటు శిలలపై ప్రాచీనమైన బౌద్ధకేత్రం పావురాళ్ళకొండ ఉంది. ఈ కొండ దిగువన తూర్పునకు నరసింహ స్వామి దేవాలయం ఉంది. ఇంకో విశేషం ఇక్కడ ఇప్పటికీ డచ్ వారి వలస స్థావర అవశేషాలు ఉన్నాయి. భీమిలీ బీచ్ లోతు ఉండదు కాబట్టి ఈత కొట్టడం క్షేమదాయకం.

### చరిత్ర..



బుద్ధుని అవశేషాలలోని ఎనిమిదవ భాగం భీమిలి సమీపంలోని తిమ్మాపురం బావికొండ బౌద్ధకేత్రంలో లభ్యమైందట. 1641వ సంవత్సరంలో హైదరాబాదు నవాబు మహమ్మద్ కులీకుతుబ్ షా నుండి అనుమతి పొందారు డచ్ దేశస్థులు. 1754లో జరిగిన మరాఠీ దాడుల్లోనూ, 1781లో ఫ్రాన్స్, బ్రిటన్‌ల మధ్య జరిగిన యుద్ధంలోనూ డచ్‌కోట పాక్షికంగా ధ్వంసమైంది. 1825లో భీమిలి రేవు పట్టణం బ్రిటిష్‌వారి వశమైంది. 1854లో రిప్పన్ కంపెనీని ప్రారంభించారు. యాత్రా చరిత్ర, రచయిత మండ పాక పార్వతీశ్వర శాస్త్రి తన గ్రంథంలో.... పుట 6లో భీముని పట్నం గురించి ఇలా వ్రాసి యున్నారు. సముద్రతీరమందు భీముని పట్టణమున్నది. ఇందులో మునసబు వగైరాల ఖచేరీలున్నవి. దొరలు సైతమున్నారు. రేవుస్థలమైనందున ధనిక వర్తక భూయిష్టమైయున్నది. ఇది కొండదిగువనున్నందున నిమ్నోన్నతముగా నున్నది. భీమిలి ఆకర్షణలు... భీమిలి సాగరతీరం వద్ద పడవలు.. పావురాళ్ళకొండ బౌద్ధ విహారం వద్ద రాతిలో తొలచబడిన తొట్లు.. భీమిలి బీచ్‌లో జీవ సందీప్తి (బయోల్యూమినిసెన్స్) కారణంగా వెలుగులీనుతున్న కెరటాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. పావురాళ్ళకొండ లేదా పావురాళ్ళబోడు భీమునిపట్నం వద్ద నరసింహస్వామి కొండగా ప్రసిద్ధమైన కొండ స్థానికనామం. ఈ కొండ సముద్రమట్టానికి 150 మీటర్ల ఎత్తున ఉంది. పావురాళ్ళకొండ, ఆంధ్ర ప్రదేశ్ బౌద్ధమత క్షేత్రాల్లో అవశేషపు ధాతువుల దొరికిన ముఖ్య క్షేత్రం, ఇక్కడ బౌద్ధ విహారం యొక్క శిథిలాలు ఉన్నాయి. ఇక్కడ క్రీ.పూ మూడవ శతాబ్దం నుండి సా.శ. రెండవ శతాబ్దం వరకు జనవాసాలు ఉండి ఉండవచ్చని అంచనా. ఉత్తర తీరాంధ్రలోని అతిపెద్ద బౌద్ధ విహార క్షేత్రాల్లో ఇది ఒకటి. ఈ కొండపై నున్న క్షేత్రంలో హీనయాన బౌద్ధం ప్రభవించి ఉండవచ్చు.

### పావురాళ్లకొండపైన ఉన్న భీమిలి నరసింహస్వామి ఆలయం..

1226 శాలివాహన శకంలో ఈ దేవస్థాన పునరుద్ధరణ మింది రామ రమజోగి చేత జరిగింది. ఆ తరువాత ముగుగప్ప శెట్టి, అలగప్ప శెట్టి స్వామి వారికి కాంస్య కవచాన్ని బహుకరించారు. నారాయణుని దశావతారాలలో నర, మృగ మిశ్రమ రూప అవతారం ఇదొక్కటే. మన రాష్ట్రంలో నారసింహ మూలక్షేత్రాలు, 32 క్షేత్రాల పరంపరలో, చివరిదిగా విరాజిల్లుతున్న క్షేత్రం, భీమునిపట్నంలోని ప్రహ్లాద వరద శ్రీకాంత నృసింహస్వామి దివ్యసన్నిధి. లక్ష్మీనారాయణ స్వరూపంగా నృసింహుడు అలరారే ఈ దేవస్థానంతోపాటు, భీమసేన ప్రతిష్ఠిత భీమేశ్వరాలయం గూడా ఇక్కడే ఉంది. 16-18 శతాబ్దాల మధ్య ఐరోపా ఖండం వారు భారతదేశానికి వర్తకం చేసుకోవడానికి వచ్చిన భాగంగా భీమిలిలో డచ్ వారు దిగారు. 1624 డచ్ వారు ఇక్కడ మొదట వలస వచ్చినప్పుడు ప్రాంతీయులకు డచ్ వారికి మధ్య ఘర్షణలు జరిగాయి. ఆ ఘర్షణలలో 101 మంది డచ్ సైనికులు 200 మంది ప్రాంతీయులు మరణించారు (విశాఖ శాసనాల వల్ల తెలుస్తోంది). ఆ తరువాత ప్రాంతీయులకు డచ్ వారికి సంధి కుదిరి వర్తకం చేసుకోవడానికి 1661లో 4కొమంలతో ఒక కోట 234ః400 వైశాల్యంతో నిర్మించుకొన్నారు. ఈ కోట ఇప్పుడు శిథిలమై పోయి అవశేషాలు మిగిలాయి. ఈ కోటలో గడియార స్తంభం, టంకశాల ఉన్నాయి. పట్టణ మధ్యలో ఉన్న ఈ గడియార స్థంబాన్ని ప్రతి పర్యాటకుడు దర్శించి తీరాలి...

### భీమిలి సాగరతీరం...


1855-1864 సంవత్సరాల మధ్య ఈ చర్చి నిర్మాణం రాయి రెవరెండు జాన్ గ్రిఫిన్స్ ద్వారా అప్పటి జిల్లా కలక్టరు, జిల్లా మెజిస్ట్రేటు రాబర్ట్ రీడ్ ఆధ్వర్యంలో జరిగింది. తరువాత 17-3-1864 న భిషప్ గెల్ చేత ఈ చర్చి తెరువబడింది. ఈ చర్చి నిర్మాణ శైలి, లోపలి వస్తువులు, తూర్పు కిటికి మీద ఏసుక్రీస్తుని శిలువ వేస్తున్న సంఘటను చిత్రించిన విధానం చాల విశేషంగా ఉంటుంది. ఈ చర్చిలో ఎంతో కాలం ముందు నిర్మించిన పాలరాతి శిల్పాలు నేత్రానందాన్ని అందిస్తాయి. పట్టణానికి పశ్చిమంగా నిర్మించబడిన ఈ శ్మశానవాటిక డచ్ వారి ఈ పట్టణంలో నివసించారని చెప్పడానికి, వారి జీవితం ఇక్కడే పూర్తి చేసారని చెప్పడానికి ఋజువు. ఈ శ్మశానంలో వారిని ఖననం చేసిన ప్రదేశంలో వారి మరణానికి కారణాలను తెలుపుతూ రాతి ఫలకాలు ఉన్నాయి. ఈ అతిథి గృహం చిట్టివలస జూట్ కర్మాగారం ఆధీనంలో ఉంది. పూర్వం ఈ అతిథి గృహంలో ఇంపీరియల్ బ్యాంకు ఉండేది. ఆ తరువాత ఈ గృహాన్ని చిట్టివలస ఝూట్ మిల్లు వారు దత్తత తీసుకొని ఈ గృహం చెక్కు చెదరకుండా కాపాడుతున్నారు. ఈ పట్టణ వైభవాన్ని చెప్పడానికి ఈ అతిథి గృహం ఒక తార్కాణం. భీమిలి దర్శించడానికి వచ్చిన ప్రతి సందర్శకుడు ఈ అతిథి గృహాని చూసి తీరవలసిందే. మునిసిపాలిటీ సత్రం రెండు రాళ్లపై మద్రాసు పెంకులతో కట్టబడింది... పురపాలక సంఘ కార్యాలయము, నౌకాశ్రయ రవాణా కార్యాలయం ఒకే సముదాయములో ఉన్న ఈ రెండు భవనాలు ఇక్కడి నౌకాశ్రయము యొక్క ఎగుమతులు, దిగుమతుల పూర్వవైభవాన్ని గుర్తు చేస్తాయి. ఈ విశాల భవనాలలో ఎత్తైన పైకప్పుతో ఇక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది.

### భీమిలి దీపస్తంభం..

కాకినాడకు శ్రీకాకుళానికి మధ్య నిర్మించబడిన ఎనిమిది దీప స్తంభా లలో (లైటు హౌసు) ఇది ఒకటి. ఈ దీప స్తంభం 18వ శతాబ్దపు భీమిలి నౌకాశ్రయ వైభవాన్ని తెలుపుతుంది. పట్టణ ముఖ్య రహ దారిపై ఉన్న దేవాలయ సముదాయంలో ఉన్న ప్రాచీన దేవాలయం 1170 శాలివాహన శకంలో ఈ ఆలయ నిర్మాణం జరి గింది. దీనికి అనుబంధంగా చోళేశ్వరాలయం చోళులచే నిర్మించబడింది.

### చేరుకొను విధానం..

భీమిలీ నుండి విశాఖకు తరచూ, ఆర్.టి.సి. సిటి బస్సులు 999, 900 టి, 900 కే నడుస్తుంటాయి. 24 కి.మీ.ల పొడవున్న ఈ బీచ్ రోడ్డు భారతదేశంలోని పెద్ద బీచ్ రోడ్డులలో ఒకటిగా చెబుతారు. ద్విచక్రవాహనాల పైన కూడా విశాఖ నుండి భీమిలికి చేరు కొవచ్చు. విశాఖ నుండి తరచు అద్దె కారులు అందుబాటులో వుంటాయి.



# శరణమా రణమా తేల్చుకోవాల్సి పరిస్థితి

## వైసీపీ నేతలు కార్యకర్తలకు తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్ హెచ్చరిక

విశాఖపట్నం,జూన్11 ప్రభాతవార్త



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయమని అందుకే అనేక మంది వైసీపీ కిగుడ్‌బై చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. వైసీపీ నేతలు ప్రస్తుత పరిస్థితులలో శరణమా రణమా అని తెల్చుకోవాలని ఆయన హెచ్చరించారు. ఇదే అంశం పై వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు ఆ పార్టీ ముఖ్యనాయకులు వైసీపీ వీడ్కోలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సాక్షాత్తు నెల్లూరు మేయర్‌కి వీడ్కోలు చెబుతున్నారని ప్రస్తావించారు. వైసీపీలో ముందు నుంచీ కూడా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియంత పాలన కొనసాగిందని కనీసం ఆ పార్టీ ముఖ్య నాయకులకు కూడా అపాయింట్మెంట్ లభించేది కాదన్నారు. పార్టీ అధినేతతో ఇతర నాయకులు కలవకుండా ధనుంజయ రెడ్డి అడ్డుకునేవారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లోనే వైసీపీ పూర్తిగా నిర్వీర్యం కావడం ఖాయమని బివి రామ్ జోస్యం చెప్పారు. అధికారం పోయినా ఆచారకం ఆగడం లేదు. గతంలో గతంలో వైసీపీ చేసిన తప్పిదాలే ఆ పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. మరోవైపు అధికారాన్ని కోల్పోయినప్పటికీ ఆరాచకాన్ని, హత్యా రాజకీయాలను వైసీపీ కొనసాగిస్తోందని ఆరోపించారు. ఇందుకు ఉదాహరణగా కర్నులులో గౌరీనాథ్ చౌదరి అనే తెలుగుదేశం పార్టీనాయకుడిని దారుణంగా దారుణాలకు ఒడి కట్టారని ప్రస్తావించారు. వైసీపీ నాయకులే అక్రమాలకు పాల్పడతూ మరోవైపు తెలుగుదేశం పై నిబందలు మోపుతున్నారని విమర్శించారు.

# జపాన్ ఇండియా మారిటైమ్ ఎక్సర్‌సైజ్

విశాఖపట్నం,జూన్11 ప్రభాతవార్త



భారత నౌకాదళానికి చెందిన స్వదేశీ స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ శివలిక్ జపాన్‌లో ద్వైపాక్షికజపాన్ - ఇండియా మారిటైమ్ ఎక్సర్‌సైజ్ 2024 కోసం యోకోసుకాకు చేరుకుంది. జీమెక్స్ 2012 లో ప్రారంభమైనప్పటి నుండి ఇది ఎనిమిదవ ఎడిషన్. నౌకకు నౌకకు హిరోషి,కమాండర్ యోకోసుకా డిస్ట్రిక్ట్ అండ్ అంబాసిడర్ సిబిజార్జ్,జపాన్‌లో భారతరాయబారి ద్వారా ఘన స్వాగతం లభించింది. ఈ వ్యాయామంలో నౌకాశ్రయం సముద్ర దశలు రెండూ ఉంటాయి. నౌకాశ్రయ దశ వృత్తిపరమైన క్రీడలు,సామాజిక పరస్పర చర్యలను కలిగి ఉంటుంది. ఆ తర్వాత రెండు నౌకాదశాలు సముద్రంలో తమ యుద్ధ నైపుణ్యాలను సంయుక్తంగా మెరుగుపరుస్తాయి ఉపరితలం, ఉప ఉపరితలం వాయు డొమైన్‌లలో సంక్లిష్టమైన బహుళ క్రమశిక్షణా కార్యకలాపాల ద్వారా వారి పరస్పర సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఐఎన్ఎస్ శివాలిక్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జేఎమ్ఎస్‌డిఎఫ్ కి గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ జెఎస్‌యుగరి ప్రాతినిధ్యం మహిస్తున్నారు. రెండు నౌకాదళాలకు చెందిన సమగ్ర హెలికాప్టర్లు కూడా ఉమ్మడి విన్యాసాల్లోపాల్గొంటాయి.

# అమీనాబాద్‌లో 57 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త



అమీనాబాద్‌లో మంగళవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. 57 మంది రోగులకు జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారి డా.నాగార్జున వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, ఎఎన్ఎమ్ మల్లేశ్వరి, యంయల్‌హెచ్‌పి కుమారి, హెచ్‌వి చిన్నయ్యమ్మ, 104 డిఇఒ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# ప్రమాణస్వీకారానికి కొయ్యూరు టిడిపిశ్రేణులు





కొయ్యూరు, జూన్11, ప్రభాతవార్త

నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఈనెల12న అమరావతి కేశరపల్లిలో చేయనున్న ప్రమాణస్వీకార కార్యక్రమానికి మండలనలుమూలల నుండి టిడిపిశ్రేణులు బయలుదేరివెళ్లారు. జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్‌డిఎకూటమి విజయఢంకా మోగించడంతో హుషారుమీదున్న టిడిపిశ్రేణులు ప్రమాణస్వీకార కార్యక్రమానికి అంతే హుషారుగా బయలుదేరివెళ్లారు. బయలుదేరేముందు మండలకేంద్రంలో టిడిపినేతలు గొలిసింగిసత్యనారాయణ, తోటదొరబాబు, సర్పంచ్ పీటాసింహాచలం, వై.వరహాలబాబు, వాసం రాంబాబు, జిలకర్రశ్రీను, మేడిబోయినసత్తిబాబు, బెల్లంకొండరాజు, బంటులక్ష్మణ్, దిబ్బారత్నం, కాకరచిన్నారావు తదితరులు జైచంద్రబాబు, జై అమరావతి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ హడావుడిచేసారు.

# మోదకొండమ్మ జాతర 'రక్తదానశిబిరం'

## ఎంపిడిఒ కార్యాలయంలో ప్రమాణస్వీకార లైవ్‌టెలికాస్ట్

కొయ్యూరు, జూన్11, ప్రభాతవార్త




పాడేరు శ్రీశ్రీ శ్రీ మోదకొం డ మ్మతల్లి జాతర సంధర్భంగా పా డేరు సబ్‌కలెక్టర్, కొయ్యూరు ఎంపిడిఒ ఆదేశాలమే రకు మండలం నుండి పలువురు రక్తదాన శిబిరానికి హాజరై రక్తాన్ని దానంచేసారు. అంతేగాక ఇండి యన్ రెడ్‌క్రాస్ లైఫ్‌టైం ఫుల్‌మెంబర్‌షిప్ తీసుకోవడం జరిగిందని, రక్తం అత్యవసరంగా కావాల్సినవారు తమను సంప్రదించాలని మండలంలోని అంతాడ గ్రామసచివాలయ పంచాయితీకార్యదర్శి, డిజిటల్ అసిస్టెం టు కురుజుప్రసాద్ తెలిపారు.

**ఎంపిడిఒ కార్యాలయంలో ప్రమాణస్వీకార లైవ్‌టెలికాస్ట్ :**

ఈనెల12న నూతన సిఎంగా చంద్రబాబునాయుడు చేయనున్న ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని మండలపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో లైవ్‌టెలికాస్ట్ చేయనున్నట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య ఒకప్రకటనలో తెలిపారు. దీనికి మండలప్రజాప్రతినిధులు, నాయకులు, పత్రికావిలేకరులు హాజరై వీక్షించాలని ఎంపిడిఒ సీతయ్య కోరారు.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, REYYA RAMU** S/O RAYYA SUBBA RAO, R/O 63-1-164/8, ASHOK NAGAR, SRIHARIPURAM, VIZAG changing my name from REYYA RAMU to **RAYYA RAMU** S/O RAYYA SUBBA RAO, henceforth being called as **RAYYA RAMU** for all purposes.
(Ro.No.10604)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# గిరిజన రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ

రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త



గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీపై వచ్చిన వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం రాజవొమ్మంగి రైతు బరోసా కేంద్రం వద్ద మంగళవారంజరిగింది. ఎమ్మెల్యే శిరీషాదేవి రైతులకు వెంటనే విత్తనాలను అందించాలనే ఆదేశాలతో విత్తనాల పంపిణీ చేసినట్లు ఏఓ తెలిపారు. రైతులకు వరి విత్తనాలతో బాటు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను కూడా ప్రజాప్ర తినిధులు రైతులకు అందజేసారు. ఈసందర్భ ంగా ఏఓ రమేష్‌నాయుడు మాట్లాడుతూ వరి విత్తనాలు 1061 రకం, 1318 రకం, 1121 రకం, నెల్లూరు సన్నాలు విత్తనాలు కొమరాపురం, జెడ్డంగి, శరభవరం, రాజవొమ్మంగి గ్రామ రైతుబరోసా కేంద్రాలు వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. పచ్చిరొట్ట విత్తనం వలన తన యొక్క వేరుతో గాలిలో నత్రజనిని భూమిలో నిక్షిప్తం చేస్తుందన్నారు. జీలుగు విత్తనాలను ఏపంటలో నైనా సాగు చేయవచ్చునని అన్నారు. ఒక ఎకరం పొలంలో 10 కిలోలు నుండి 15 కిలోలు జీలుగు విత్తనాలు వేయవచ్చునని రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు గొల్లపూడి రమణి, చీడి శివ, కొంగర మురళీకృష్ణ, లోతా రాజ్యలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిటిసిలు నల్లా సత్తిబాబు, కనిగిరి గంగాదుర్గ, మీనవల్లి సుబ్బారావు, మూడు పార్టీల నాయకులు బొదిరెడ్డి త్రిమూర్తులు, ముప్పన కేశవ్, చీడిపల్లి అప్పారావు, లోతా లక్ష్మణరావు, ముప్పన సావిత్రి, తోలాటి దుర్గాప్రసాద్, కనిగిరి వీరబాబు, వార్డుమెంబర్లు, అన్ని సచివాలయాల వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# 5126 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు రాక

## యంఇఓలు రాంబాబు, సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి, జూన్ 11, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయానికి 5,126 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తుల క్లాత్ వచ్చినట్లు యంఇఓలు రాంబాబు, సూరయ్యరెడ్డి తెలిపారు. ఈవిద్యాసంవత్సరంలో ఒకటో తరగతి నుండి పదోతరగతి వరకూ విద్యాబ్యాసం చేయనున్న 2,427 మంది విద్యార్థులు, 2,699 విద్యార్థినులకు ఒకొక్కరికీ రెండు జతలకు సరిపడా కుట్టని దుస్తులను రావడంతో భద్రపర్చడం జరిగిందని యంఇఓ సూరయ్యరెడ్డి అన్నారు. ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాలు వచ్చిన తదుపరి కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో యంఇఓలు ఎల్.రాంబాబు, టి.సూరయ్యరెడ్డి, సిఆర్పీలు విష్ణువర్ధన్, శ్రీనివాస్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

# అడవివరంలో వైశవంగా ముత్యాలమ్మ పెద్దింటమ్మ పండుగ

సింహాచలం, జూన్ 11, ప్రభాతవార్త



అడవివరం పరిసర గ్రామ ప్రజలు ఆరాధ్య దేవత పైడితల్లి అమ్మవారి పండుగ మహోత్సవం ఈనెల 18న ఉత్సవ కమీటి అద్యక్షుడు లండ.వెంకటరమణ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఏడుగురు సోదరిమణులు పండుగలు వరుసుగా లండ.వంశీయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో గత ఆదివారం మరిడమాంబ పండుగ వైభవంగా జరిపించగా తాజాగా మంగళవారము ముత్యాలమ్మ పెద్దింటమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. లండగరువు, విజినగిరిపాలెం మధ్య పోలాల్లో ఉన్న సతకం పట్టు ఆలయంలో అమ్మవారికి తెల్లవారుజాము నుంచి పెద్ద ఎత్తున పూజారి వంశీయులు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు గావించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పుసుపు,కుంకుమలుసమర్పించుకోని ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ నేపథ్యంలో పెద్దింటి లండ.శ్రీనివాసరావు, గంట.వెంకటరమణ,లండ.సోమ నాయుడు, లండ.సత్తిబాబు, లండ.ఈశ్వరరావు, ఆధ్వర్యంలో అన్న సమారాధన వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు,ప్రారంభించారు. ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పూజారి లండ.వెంకటరమణ ,లండ.త్రినాథ్ ,గావించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వార్డు అద్యక్షుడు పంచదార్ల .శ్రీనివాస్, లండ.శ్రీనివాస్, బంటుపల్లి మహేష్, బోట్ట.శ్రీనివాసరావు, పలువురు నాయకలు లండ.వంశీయులు, స్థానిక యువత పాల్గోన్నారు.

# త్వరలో ప్రారంభం కానున్న జగదాంబ వాచ్‌టవర్

జగదాంబ, జూన్ 11, ప్రభాతవార్త



విశాఖ నగరానికి జగదాంబ జంక్షన్ ప్రధాన జంక్షన్, అయితే ఈ ప్రాంతానికి మరింత ప్రాముఖ్యత ఉంది. జగదాంబ జంక్షన్ నుంచి అటు కెజిహెచ్,ఎవిఎన్‌కాలేజీ, పూర్ణామార్కెట్, బంగారం షాపులు, కనకమహాలక్ష్మి గుడి,వన్‌టౌన్, కొండగుడి, పోర్టు తదితర ప్రాము ఖ్యత కలిగిన ప్రాంతాలుండడం విశేషం. అయితే విశాఖ నగరం మరింత అభివృద్ధి చెందుతు ఒడడంతో జగదాంబ జంక్షన్‌కు మరింత గుర్తింపు పెరిగింది.అందువల్ల ఈ ప్రాంతంలో వాచ్‌టవర్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సుమారు 80 లక్షల రూపాయలతో ఈ వాచ్‌టవర్‌ను చైతన్య కనస్ట్రక్షన్స్ నిర్మిస్తున్నారు. జివిఎంసి గత మూడు నెలలుగా జగదాంబ జంక్షన్లో వాచ్‌టవర్ పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నారు.ఇప్పటికే వాచ్‌ను కూడా ఏర్పాటు చేసారు. దీంతోపాటు స్టీల్‌ప్లాంట్ ఉద్యమ నేత తెన్నేటి విశ్వనాథం విగ్రహం ప్రాంతాన్ని కలుపుతు పూలకుండీలతో ఆకర్షణీయంగా కలర్‌ఫుల్ రంగులతో ఈ వాచ్‌టవర్ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఇటీవల జివిఎంసి కమిషనర్ ఈ ప్రాంతాన్ని సందర్శించి పనులు వేగవంతంగా చేయాలని సూచించారు.

# పల్లా శ్రీనివాసరావుకు అభినందనలు

గాజువాక, ప్రభాతవార్త :

గాజువాక ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన పల్లా శ్రీనివాసరావును పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ కార్యదర్శి ఆదపు రెడ్డి గోవిందరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలియజేసి మాట్లాడుతూ గతంలో పల్లా శ్రీనివాసరావు తలపెట్టిన చెరువులు అభివృద్ధి, పలు వార్డుల్లో నీటి సమస్యను పరిష్కరిం చవలసినదిగా కోరారు. అలాగే గాజువాకను గ్రీన్‌జోన్‌గా ఉండేలా ప్రయత్నం చేయాలన్నారు.

# కోర్కెలు తీర్చే తల్లి కల్పవల్లి ...మోదకొండమ్మ

7వ పేజీ తరువాయి..



సకతంపట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించి మాదిగ డప్పువాయిద్యాలతో,మందుగుండు సామాగ్రి కాల్చుతూ సతకంపట్టు నుంచి అమ్మవారిఘటం,పాదాలను,ఉత్సవ విగ్రహాన్ని శిరస్సు పై పెట్టుకొని బయటకు తీసుకువచ్చారు. ముగింపు ఉత్సవాలు సందర్భంగా ఉత్సవకమిటి భారీఎత్తున నేలవేశాలు ఏర్పాటు చేసారు. వివిద కళాకారుల నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకున్నాయి. అమ్మవారి పాదాలు, ఉత్సవ విగ్రహం, ఘటాలను శిరస్సు పై పెట్టుకొవడానికి భక్తులు పోటీ పడ్డారు. ఉత్సవాల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాడేరు ఎస్పీ తుహిన్ సిన్హా,ఆదేశాలు మేరకు ఎఎస్పీ కె.ధీరజ్ పర్యవేక్షణలో పాడేరు సిఐ నవీన్‌కుమార్,పాడేరు ఎస్ఐలు లక్ష్మణరావు,రంజిత్ బందోబస్తును అప్రమత్తం చేస్తూ ఉత్సవాలను విజయవంతం చేసారు. ఎత్సవాల్లో ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగకుండా అమ్మవారి ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.అమ్మవారి అనుపు మహోత్స వాల్లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శులు తమర్బ కొమ్మోజి వెంకటరమణ,యాదగిరి శ్రీనివాస్,తమర్భ ప్రసాదనాయుడు, సభ్యులు రాజబాబు,లకే నానిపాత్రుడు,రాజబాబు, కొట్టగుల్లి నాగేంద్ర,ధర్మారావు, సత్యవరపు సోమరాజు. బాలన్నమాస్టార్, బాబురావు,పోతురాజు,ఉప్పల వెంకటరత్నం,ఇందలశ్రీను, కొట్టగుల్లి



రమేష్‌నాయుడు,నాగు,నాని,దిలీప్,తదితరలు పాలొన్నారు. ఉత్సవాల్లో మందుగుండు కాల్చిన కలెక్టర్,జెసి, పిఒ:-ఉత్స వాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయసునీత,జెసి బావన వశిష్ట్,ఐటిడిఎ పిఒ అభిషేక్ ఉత్సవాల్లో ఉల్లాసంగా పాల్గోని మందుగుండు కాల్చుతూ సందడి చేసారు.అమ్మవారి అనుపు ఊరేగింపులో నేల వేషాలు ఆకట్టుకున్నాయి.అమ్మవారి పాదాలు,ఘటం,ఉత్సవ విగ్రహం ఊరేగింపుగా అమ్మవారి ఆలయంవరకూ వచ్చి అమ్మవారి ఆలయంలో విడిచిపెట్టారు.ముగింపు ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు,అన్ని వార్గల ప్రజలు పాల్గోన్నారు.

# గ్రాఫైట్ సిరీస్‌ను ఆవిష్కరించిన హాయర్

ఆరిలోవ, జూన్ 11, ప్రభాతవార్త

గృహెూపకరణాలు విభాగంలో హాయర్ ఇండియా ఎన్నో ఉత్పత్తుల్ని భారతదేశానికి అందించిదని మీడియా ప్రతినిథి తెలిపారు. వరుసగా 15 ఏళ్లపాటు నెంబర్ వన్ గ్లోబల్ మేజర్ అప్లయెన్సెస్ బ్రాండ్‌గా చరిత్ర సృష్టించిందని, ఇప్పుడు తాజాగా ప్రస్తు సీజన్ కు ఎంతగానో ఉపయోగపడే విధంగా గ్రాఫైడ్ సిరిస్‌ను ఆవిష్కరించిందని, ఇది ఆధునిక భారతీయ గృహాల సౌందర్యాన్ని మరో స్థాయికి తీసుకు వెళ్ళి అద్భుతమైన మ్యాట్టే ఫినిషింగ్ తో వస్తుందన్నారు. అన్నింటికి మించి ఇవి సమకాలీన డిజైన్లో ప్రీమియం రేంజ్ స్టీల్ డోర్ రిఫ్రిజిరేటర్‌లు, ఈ సిరిస్ 205 లీటర్ల నుంచి 602 లీటర్ల వరకు సామర్థ్యంలో అందుబాటులో ఉంటుందని ఇంటికి కావాల్సిన అన్ని స్టోరేజ్ అవసరాలను తీరుస్తుందన్నారు. తాజాగా ఆవిష్కరించిన సరికొత్త రేంజ్ రిఫ్రిజిరేటర్లు సొగసైన మ్యాట్టే ఫినిషింగ్ డిజైన్ను కలిగి ఉంటాయని, డైరెక్ట్ కూల్, టాప్ - మౌంటెడ్, బాటమ్ - మౌంటెడ్, 2 -డోర్ సైడ్ - బై - సైడ్ మరియు 3-డోర్ సైడ్-సైడ్ వంటి అనేక రకాల కాన్ఫిగరేషన్లలో ఈ సిరీస్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా హాయర్ అప్లయన్సెస్ ఇండియా అధ్యక్షులు ఎన్.ఎస్. సతీష్ మాట్లాడుతూ హాయర్‌లో రోజువారీ జీవితాలను సుసంపన్నం చేసే కస్టమర్-ప్రేరేపిత విన్నూత పరిష్కారాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

# వినియోగదారులకు అనుగుణంగా స్కోడా

ఆరిలోవ, జూన్ 11, ప్రభాతవార్త

స్కోడా ఆటో ఇండియా తమ నిరంతర వ్యూహా ల్లో భాగంగా, 5 - స్టార్ సేఫ్ ఫ్లీట్ లో మరో అప్ డేట్‌ను అందించిదని మీడియా ప్రతినిధి తెలిపారు. కుషాక్ ఆనిక్స్ ఏటీ స్కోడా అభిమానులు వినియోగదారులకు అధిక విలువను అందించే లక్ష్యంతో ఆనిక్స్‌ను అందిస్తుందని ఈ కారుని 2023 మొదటి త్రైమాసికరంలో విడుదలచేశారని ఇప్పుడు స్కోడా ఆటో ఇండియా తాజాగా వినియోగాదారుగా ఫీడ్ బ్యాక్ ఆధారంగా, ఇప్పుడు కుషాక్ ఆనిక్స్ ఆటోమేటిక్ టోన్స్‌మిషన్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ సందర్భంగా స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా మాట్లాడుతూ ఆనిక్స్‌పేరియంట్ మా లైనప్ అద్భుతమైన కారు అని అధిక వేరియంట్ లఫీచర్లతో కలిపి ఒక కీలకమైన జోడింపుగా ఉందని ఈ కొత్త కుషాక్ ఆనిక్స్ కస్టమర్‌ల నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్‌కు అనుగుణంగా రూపొందించామన్నారు. అందరికీ అందుబాటులో ఉండే ధరవద్ద ప్రారంభమవుతుందని అన్నింటికి మించి ఆటో మేటిక్ వేరియంట్‌లో ఇదే అత్యంత తక్కువ ధర ఉన్న కారు అన్నారు.













## సీఎం ప్రమాణ స్వీకారోత్సవ ప్రత్యక్ష ప్రసారం నేడు



నెల్లిమర్ల, జూన్ 11, ప్రభాతవార్త

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు కూటమికి చెందిన పలువురు మంత్రులు ప్రమాణస్వీకార మహోత్సవ ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట కళ్యాణ మండపంలో ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతుందని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి, అలాగే నగర పంచాయితీ నుంచి టిడిపి,జనసేన, బిజెపి కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన సూచించారు.

## రక్తదానం చేసి.. చిన్నారి రోగిని కాపాడి ..

### ప్రశంసలు అందుకున్న జరజాపుపేట యువకులు

నెల్లిమర్ల, జూన్ 11, ప్రభాతవార్త



సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతూ ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న చిన్నారి బి.రోషిణి (6)కి జరజాపుపేటకు చెందిన ఇద్దరు యువకులు ఎబి పోజిటివ్ రకం రక్తాన్ని దానం చేసి ఆ బాలికను కాపాడి ప్రశంసలు అందుకున్నారు. రోగి బంధువులు తమ పరిస్థితిని సాధన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్‌కు తెలియజేయడంతో వెంటనే ఆయన స్పందించి ఎబి పోజిటివ్ రక్తదాతలను సంప్రదించడంతో జరజాపుపేటకు చెందిన గర్భాపు శ్రీను మిమ్స్ ఆసుపత్రిలోనూ, మద్దిల రాంబాబు విజయనగరం ఎన్‌విఎన్ బ్లడ్ బ్యాంకులోనూ రక్తదానం చేసి వారికి ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను రోగి బంధువులతో పాటు మిమ్స్ హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ ఆరిపాక శ్రీనివాసరావు, ఎన్‌విఎన్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధి నాగేశ్వరరావు, యం.రమణ,డాక్టర్ దివ్య, సాధన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్ తదితరులు అభినందించారు. వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

## ప్రభుత్వ మద్యం దుకాణాలుగా కొనసాగించాలి..

దత్తిరాజేరు, జూన్ 11, ప్రభాతవార్త



దత్తిరాజేరు ప్రభుత్వం మద్యం షాపులను ప్రైవేటు పరం చేస్తే రాష్ట్రంలో 40 వేల కుటుం బాలు రోడ్డున పడతాయని ప్రభుత్వ దుకాణాలుగా కొనసాగించి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని దత్తిరాజేరు మెంటాడ మండలాల్లో పనిచేసే ప్రభుత్వ మద్యం దుకాణాల సిబ్బంది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు. మంగళవారం పెదమానాపురం సంతతోట వైన్‌షాప్ ముందు స్థానిక విలేకర్లతో మాట్లాడారు. వారి సమస్యలను ప్రభుత్వమే పరిష్కారం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలు నుంచి మద్యం షాప్‌లో పనిచేసే కుటుంబాన్ని నెట్టుకొస్తూ జీవనం సాగిస్తున్నామని ఈ షాపులను ప్రభుత్వం ఎత్తివేస్తుందని ప్రచార నేపథ్యంలో తమ ఉద్యోగాలు కోల్పోతామని తీవ్ర ఆందోళన గురవుతున్నారు. ప్రభుత్వం మా పొట్ట కొట్టకుండా మంచి మనస్సుతో ఆలోచించి మమ్మల్ని కొనసాగిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం


విజయనగరం, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి




సాధారణ, అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో బుధవారం ఎన్డీఎ కూటమి ప్రభుత్వం కొలువు దీరనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం వద్ద కేసారపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా ప్రజలంతా వీక్షించేందుకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలో ్ల ప్రారంభమవుతుంది. ముఖ్య మంత్రిగా చంద్రబాబునాయుడు ఉదయం 11.27 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. దీనిని ప్రత్యక్షంగా తిలకించేందుకు మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో బారీ ఎల్ఈడీ స్క్రీన్లు, టీవి సెట్లను ఏర్పాటు చేశారు. విజయ నగరంలోని కలెక్టరేట్ ఆడిటోరియంతో పాటు ఆనందగజపతి ఆడిటోరియంలో కూడా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

**చారిత్రాత్మక కట్టడాలకు విద్యుత్ దీపాలు :**

ఒక పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇతర మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కేంద్రంలోని చారిత్రక కట్టడాలకు ప్రభుత్వ భవనాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయం, గురజాడ స్వగృహం, విజయనగరం కోట, మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల, మహారాజా సంస్కృత కళాశాల, కలెక్టరేట్, కాంప్లెక్స్, జిల్లా పరిషత్ కార్యాలయం, మర్రి చెన్నారెడ్డి భవనం (డిఆర్‌డిఎ) ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ కాంప్లెక్స్ నగరపాలక కార్యాలయం, ఆర్. అండ్‌బి కార్యాలయం, పంచాయతీరాజ్ భవనం, దేవాదాయశాఖ కార్యాలయం సోమవారం రాత్రి నుంచే ఈ కట్టడాలు విద్యుత్ వెలుగుతో వెలుగు తో కాంతులీను తున్నాయి.










## 13న నవజీవన్‌లో ఉచిత వైద్య శిబిరం స్వాతిశ్రీ



సాలూరు, జూన్ 11, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్‌పూర్ చిల్డ్రన్ హాస్టల్‌లో విశాఖపట్నం మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇనిస్టి ట్యూట్ సహకారంతో ఈ నెల 13వ తేదీ గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రీసెర్చ్ కోఆర్డినేటర్ చిక్కాల స్వాతిశ్రీ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఆమె చెప్పిన వివరాల ప్రకారం ఈ శిబిరంలో వైద్య నిపుణులతో ఉచితంగా స్త్రీలకు కేన్సర్ నిర్థారణ వైద్య పరీక్షలు ఇంకా పురుషులకు చిన్నారులకు వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతండని చెప్పారు. అంతేకాకుండా 25 ఏళ్ళు పైబడిన స్త్రీలకు మాత్రమే బ్రెస్ట్ క్యాన్సర్ వైద్య పరీక్షలు అలాగే క్యాన్సర్ స్కీనింగ్ టెస్ట్ చేయ బడుతుందని తెలిపారు. ఆర్థిక స్థోమత లేక ఇలాంటి వైద్య పరీక్షలు చికిత్స చేయించుకోలేనివారు ఈ క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మహిళా ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు : నారా లోకేష్ బాబు



శృంగవరపుకోట, జూన్ 11, ప్రభాతవార్త

నమస్కారానికి ప్రతి నమస్కారం సంస్కారం అంటారు. ఇందులో ఏ హోదాలో ఉన్న వ్యక్తి అయిన సరే సంస్కారం గౌరవం ఉండాలిసందే. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వారసుడు టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు మహిళా ఎమ్మెల్యేలు కూడా లోకేష్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాల్లో జరిగిన టీడీపీ, జనసేన, బీజేపి పార్టీల కూటమి సమావేశంలో ఎస్.కోట కూటమి ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి అలాగే పరిటాల సునీత, గుమ్మిడి సంధ్యారాణి తదితర ఎమ్మెల్యేకు లోకేష్‌బాబు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు

రామభద్రపురం, జూన్ 11, ప్రభాతవార్త



మండలంలోని మందకృష్ణ మాదిగ ఆధ్వ ర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ మంగళ వారం ఏర్పాటైంది. ఎమ్మార్పీఎస్ మండలా ధ్యక్షుడు యజ్జల రవికుమార్ మాదిగ మాట్లాడుతూ మండల పరిదిలో ఏ విధమైన సమస్యలు, ఇబ్బందులు మా టీమ్ దృష్టికి వస్తే మాత్రం తక్షణమే ఆ సంఘటన స్థలానికి వెళ్ళి సమస్య ఏంటో తెలుసుకుని నిస్వార్థంతో మానవత దృక్పథంతో న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బోగి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు మాదిగ, సెక్రటరీ యండవరవి, అధికార ప్రతినిధి పొందూరు రామారావు పాల్గొన్నారు.

## మానసిక రోగులు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే లోపాలు మటుమాయం

గరివిడి, జూన్ 11, ప్రభాతవార్త



మానసిక రోగులు ముందుస్తు జాగ్రత్తలు పాటిస్తే సమస్యలు నుంచి బయట పడేందుకు అవకాశం ఉంటుందని మానసిక వైద్య నిపుణులు స్పష్టం చేశారు. మానసిక రోగులు పట్ల సామాజికులు ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలని వారు సూచించారు. మండలంలోని బొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బొండపలిల పిహెచ్‌సిలో మానసిక ఆరోగ్య స్థితిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్లినికల్ సైకాలజిస్ట్ సి.హెచ్.రాజు, డాక్టర్ అనిల్ కుమార్‌లు మాట్లాడుతూ పనిపై ఆసక్తి లేకపోవడం నిద్ర పట్టకపోవడం ఆకలి లేకపోవడం, మతిమరుపు, గజిబిబి జీవినం వంటి లక్షణాలు కలిగిన వారు ముందుస్తుగా వైద్య సేవలు పొంది ఆరోగ్యం మెరుగు పరుచుకోవాలని కోరారు. అందుకు ఆయా మానసిక రోగ సంబందిత వ్యక్తుల కుటుంబీకులు వైద్య సిబ్బందితో వైద్యసేవల పొందేందుకు ముందుకు వెళ్లాలన్నారు. కాగా కార్యక్రమంలో మానసిక వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. గతంలో మందులు వాడుతున్న వారికి మందులు ఇవ్వడంతోఓ పాటు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సైక్రాటిస్ట్ పి.మంగమ్మ, వైద్య సిబ్బంది, ఎ.ఎన్ఎం, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొండపేటలో యువకుడు హత్య?

### రంగంలోకి దిగిన పోలీసులు -పోలీసుల అదుపులో ఇద్దరు?



నెల్లిమర్ల, జూన్ 11, ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని తూర్పు మహారాజుపేట (కొండపేట)లో యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందడం స్థానికంగా సంచలనం రేకెత్తించింది.కొండపేటకు చెందిన కారెపు చైతన్య (16) అనే యువకుడు గ్రామం సమీపంలోని తుప్పల్లో విగత జీవిగా పడిఉండడం, శరీరంపై గాయాలు ఉండడాన్ని బట్టి హత్యగా భావిస్తున్నారు. హత్యకు కారణా లేంటి? హంతకులు ఎవరు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంబించారు. చైతన్య పదో తరగతి పరీక్షల్లో (సప్లిమెంటు) పాసై ఇంటర్‌లో ప్రవేశానికి సన్నద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఇంటికి రాలేదు. దీంతో తల్లి భారతి వీధిలో వాకబుచేసింది. అయినప్పటికి ఆచూకీ తెలియకపోవడంతో బంధువుల సహాయంతో రాత్రి గ్రామ పరిసరాల్లో వెదికినప్పటికి ప్రయోజనం లేకపోయింది. కుమారుడు అదృశ్యంపై నెల్లిమర్ల పోలీసులకు కూడా సమాచారం ఇచ్చింది. ఇంతలోనే మంగళవారం ఉదయం కొండపేటకు పైభాగాన కొండప్రాంతంలో ఉన ్న రోడ్డు పక్కన తుప్పల్లో చైతన్య విగత జీవిగా పడిఉన్నట్లు స్థానికులు గమనించారు. వెంటనే బంధువులు అక్కడికి చేరుకుని చైతన్య మరణించి ఉండడాన్ని చూసి లబోదిబో మన్నారు. ఈ విషయాన్ని నెల్లిమర్ల పోలీసులకు తెలియజేయడంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు.

**ముమ్మాటికీ హత్యే !**

చైతన్య ఒంటిపై గాయాలతో పాటు తలకు బలమైన గాయమై రక్తం కారినట్లు పోలీసులు గుర్తించారు. కొద్ది సేపు నలుగులాట జరిగినట్లు కూడా ఆనవాళ్లు ఉన్నట్లు గురి ్తంచారు. దీన్ని బట్టి హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. సంఘటనా స్థలానికి బొబ్బిలి డిఎస్‌పి పి.శ్రీనివాసరావు, విజయనగరం టూటౌన్ సిఐ రామారావు సిబ్బందితో చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. విజయనగరం నుంచి డాగ్ స్క్వాడ్‌ను, క్లూస్ టీమ్‌ను రప్పించి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితుల ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు సిఐ రామారావు చెప్పారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం విజయనగరం సర్వ జన ఆసుపత్రికి తరలించారు.

**అదుపులో ఇద్దరు ?**

చైతన్య మృతి సంఘటనపై పోలీసులు అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను అదుపులోనికి తీసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిసింది.చైతన్య స్నేహితులు ఎవరు? శత్రువులు ఎవరైనా ఉన్నారా ? ఇటీవల చైతన్యతో ఏమైనా వివాదాలు జరిగాయా ? అనే కోణంలో పోలీసులు దరా ్యప్తు చేసు ్తన్నారు.

**ఒక్కడే కొడుకు**

కొండపేటకు చెందిన కారెపు సూర్య నారాయణ,భారతి దంపతులకు కుమారుడు చైతన్య, కుమార్తె జయశ్రీ ఉన్నారు. సూర్య నారాయణ గత పదేళ్ల కిందటే మృతి చెందారు. ఈ పరిస్థితుల్లో ఇద్దరు పిల్లలను తల్లి భారతి ఎంతో కష్టపడి పెంచుతున్నారు.జయశ్రీ ఇటీవలే ఫార్మా కంపెనీలో ఉద్యోగం సాధించి బయటి ప్రాం తంలో ఉంటున్నది. కుమారుడు చైతన్య, తల్లి భారతి కొండపేటలో నివసిస్తున్నారు. చైతన్య ఇటీవల పదో తరగతి పాస్ కావడంతో ఇంటర్‌లో చేర్చేందుకు ఆమె ప్రయత్నిస్తున ్నది.ఇంతలోనే చైతన్య మరణ వార్త తెలి యడంతో ఆమెతో పాటు బంధువులు తీవ్ర స్థాయిలో రోదిస్తున్నారు. దర్యాప్తులో డెంకాడ, టూ టౌన్ ఎస్ఐ లు కృష్ణమూర్తి, దుర్గాప్రసాద్ కూడా పాల్గొన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామారావు తెలిపారు.

## లోకేష్‌ను కలిసిన బేబీ నాయన

విజయనగరం, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను బొబ్బిలి నియోజక వర్గం నుంచి కూటమి అభ్యర్థిగా గెలిచిన బేబీ నాయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సంద ర్భంగా నారా లోకేష్‌కు బేబీ నాయన శుభా కాంక్షలు తెలియ చేశారు. అనంతరం ఇరువురూ కొద్ది నిముషాలు తాజా రాజకీయ పరిణామాలపై ముచ్చటించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## జగన్‌ని కలిసిన చిన్న శ్రీను



విజయనగరం, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

వైసీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌ని వైసీపీ ఉత్తరాంధ్రా జిల్లాల డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్ చిన్న శ్రీను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు ఉత్తరాంధ్రా జిల్లాలకు చెందిన పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు కూడా జగన్‌ని కలిశారు. కొద్ది నిముషాల పాటు పార్టీ నేతలు తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.



## చంద్రబాబును కలిసిన అదితి గజపతిరాజు

విజయనగరం, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని విజయనగరం నుంచి కూటమి అభ్యర్థిగా గెలిచిన పూసపాటి అదితి గజపతి రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా ఆమె చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆమెకు చంద్రబాబు ఆశీస్సులు అందచేశారు.




## లారీ బోల్తా

రామభద్రపురం, జూన్ 11, ప్రభాతవార్త

మండల కేంద్రంలో సుమారు గంట ప్రాంతంలో జడ్పీ హైస్కూల్ హైవే రోడ్డుపైన బొత్తు లారీ లోడు వెళతోంది. లారీ ఒక్కసారిగా అదుపుతప్పడంతో బోల్తాపడింది. లారీలో వున్న డ్రైవర్‌కు, క్లీనర్‌కు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## ఆదర్శపాఠశాలలో ఖాళీ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

దత్తిరాజేరు, జూన్ 11, ప్రభాతవార్త

మండలంలోని షికారుగంజి ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంత్సరానికి సంబందించి 7,8,9 తరగతుల వివిధ కేటగిరిల ఖాళీ సీట్లు భర్తీ చేసేందుకు దరఖాస్తులు కోరుతున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ఈ నె 15వ తేదీన ప్రవేశ పరీక్షలు మోడల్ స్కూల్లో నిర్వహించడం జరుగుతుందని పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరుగుతుందని అదేవిధంగా ఆరో తరగతి నుంచే ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి బైపీసీ ఎంఈసీ కోర్సుల్లో ప్రవేశాలకు నేరుగా ఆడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9177951662 సంప్రదిం చాలన్నారు.






## చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



కొత్తూరు, జూన్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నూతన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడును ఉండవల్లి నివాసంలో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గ పరిస్థితులు గురించి తెదేపా అధినేత, రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంజీఆర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. నియోజకవర్గ అభివృద్ధిపై సుమారు అరగంటకు పైగా అధినేత చంద్రబాబుతో చర్చలు జరిపినట్లు ఎమ్మెల్యే ఎంజీఆర్ వర్గాలు స్థానిక విలేకర్లకు తెలిపాయి. అనంతరం రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## అచ్చెన్నాయుడును కలిసిన కోటబొమ్మాళి యువత



కోటబొమ్మాళి, జూన్ 11, ప్రభాతవార్త

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకు అమరావతిలో కోటబొమ్మాళికి చెందిన యువత మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు ఘనంగా సన్మానించారు. బుధవారం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా అమరావతి చేరుకున్న యువత అక్కడకు చేరుకుని మంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న అచ్చెన్నాయుడును ముందస్తుగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన సత్యశ్రీనివాస్, బోయిన రుత్విక్, తంగుడు సునీల్, లొట్టి రాహుల్, ఎస్.లక్ష్మణరావు, తదితరులు కలిశారు. అలాగే నందిగాం, టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన టీడీపీ శ్రేణులు, జనసైనికులు, బిజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో మంగళవారం చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ప్రత్యేక వాహనాలలో బయలుదేరారు.

## అచ్చెన్న సోదరుడుకి అభినందనల వెల్లువ



కోటబొమ్మాళి, జూన్ 11, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో అలాగే కోటబొమ్మాళి మండలంలో టీడీపీకి అత్యధిక మెజార్టీ రావడం, కింజరాపు అచ్చెన్నాయుడు, రామ్మోహన్నాయుడు భారీ మెజార్టీతో గెలుపొందడంతో మండలం కురుడు పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు నాళ్ల ఆదినారాయణ (చిన్ని), టీఎన్టియుసీ కార్యదర్శి నర్సింగరావు, బోర అప్పారావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం అచ్చెన్నాయుడు సోదరుడు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్‌ను నిమ్మాడలో కలిసి పూలమాలలు వేసి దుశ్శాలువ కప్పి సత్కరించారు. అలాగే మండల టీడీపీ అధ్యక్షుడు బోయిన రమేష్ నివాసానికి వెళ్లి ఆయనకు పూలమాల వేసి దుశ్శాలువ కప్పి సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి అక్కడ నుంచి విజయవాడ బయలుదేరారు.

## నవధాన్యాల సాగుతో నేలతల్లి ఆరోగ్యం బాగు : ఏపీఎం



ఆముదాలవలస, జూన్ 11, ప్రభాతవార్త

మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో సభ్యులంతా అవగాహన పెంచుకుని ఖరీఫ్‌కు ముందుగా నవధాన్యాలు సాగు చేస్తే మీ నేల తల్లి ఆరోగ్యం బాగుంటుందని, ఆముదాలవలస ఏపీఎం పైడి కూర్మారావు తెలిపారు. మంగళవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సేంద్రీయ వ్యవసాయ సిబ్బంది సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పంటలకు యూరియా వాడకం తగ్గించే ఉద్దేశంతో ప్రతి రైతు నవధాన్యాల సాగుతో పచ్చిరొట్ట ఎరువులు కలియ దున్నడం ద్వారా భూమి గుల్లబారి సారవంతం కావడంతో పాటు పంటకు కావల్సిన నీటిని పొలంలో నిల్వ ఉంచుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని వివరించారు. గ్రామాల్లో వెలుగు, వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో నవధాన్యాలైన ఈ తొమ్మిది రకాల విత్తనాలను తొలకరిలో చల్లి దమ్ము చేయడం ద్వారా నేలకు, పంటకు చాలా ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య సిబ్బంది, క్లస్టర్ కోఆర్డినేటర్లు రామప్పుడు, సుభద్ర, చంద్రరావు, రమణతో పాటు ఏపీసీఎఫ్ సిబ్బంది తిరుపతిరావు, లక్ష్మి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వంజంగిలో అన్నదానం

ఆముదాలవలస, జూన్ 11, ప్రభాతవార్త

మండలంలో వంజంగి గ్రామంలో మెయిన్‌రోడ్డులో ఉన్న ముకుంద తిరుమల ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, విశేష అలంకరణ, విశేష దర్శనం, లక్ష్మీపద్మావతి వెంకటేశ్వరస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర యువజన సంఘం సభ్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కనుల పండుగగా శ్రీఉమా పాలేశ్వర కళ్యాణం





సంతబొమ్మాళి, జూన్ 11, ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో వెలసిన శ్రీఉమా పాలేశ్వరస్వామి కళ్యాణం మంగళవారం కనుల పండుగగా జరిగింది. వేద పండితులు విశ్వనాధశర్మ (పలాస) ఆధ్వర్యంలో పలువురు పండితులు ఈ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు, పాలేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏటా జరగనున్న ఈ కళ్యాణ మహోత్సవం ఈసారి రెండు రోజుల పాటు నిర్వహించారు. ముందు రోజు ఉమా పాలేశ్వర స్వామికి మహా రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. అలాగే ఈ రోజు ఉదయం సప్తసతి మహచండి హోమం దాదాపు నాలుగు గంటల పాటు నిర్వహించారు. సాయంత్రం ఉమా పాలేశ్వరస్వామి కళ్యాణం, గణపతి పూజతో ప్రారంభమై అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగగా వేద పండితులు నిర్వహించారు. ఈ స్వామి కళ్యాణానికి మండల కేంద్రం సంతబొమ్మాళితో పాటు కోటబొమ్మాళి నుంచి భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణంలో పాల్గొన్న వందలాది మంది భక్తులకు తీర్థప్రసాదాలు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

## సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలిన కూటమి నేతలు

ఇచ్ఛాపురం, జూన్ 11, ప్రభాతవార్త



ఎన్‌డిఎ కూటమి ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్ర మానికి ఇచ్ఛాపురం కూటమి నేతలు తరలి వెళ్లారు. రెండు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. ఈ బస్‌లను పలాస ఇన్‌చార్జ్ ఆర్‌డిఓ బి.సుదర్శన దొర తెలుగుదేశం పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ నెల 6వరకు సుదర్శన దొర నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహించారు.

## స్నేహితునికి పూర్వ విద్యార్థుల వితరణ



ఇచ్ఛాపురం, జూన్ 11, ప్రభాతవార్త

పురుషోత్తపురం గ్రామానికి చెందిన గాలి కృష్ణారావు గత కొద్ది రోజులు క్రితం బస్ ఢీకొట్టడంతో రెండు కాళ్లు తొలగించారు. ఇంటికి జీవనాధారం అయిన కృష్ణారావు నిరుపేద కుటుంబం కావడంతో పూట గడవడం కష్టంగా ఉండడంతో విషయం తెలుసుకున్న ఈదుపురం హైస్కూల్ 1999 పదో తరగతి పూర్వ విద్యార్థులు 7వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

## మూడు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్

కొత్తూరు, జూన్ 11, ప్రభాతవార్త



కొత్తూరు మండలం పారాపురం గ్రామానికి చెందిన నిమ్మక రామారావు డ్రైవింగ్ చేస్తూ పేదరికంతో కుటుంబాన్ని పోషించుకుని సాఫీగా నడుస్తున్న సమయంలో అనుకో కుండా ఒక రోజు రామారావుకి బ్రెయిన్ స్ట్రోక్ రాగా వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లారు. తనిఖీలు చేపట్టిన ఆసుపత్రి సిబ్బంది బ్రెయిన్ స్ట్రోక్‌గా నిర్ధారించారు. మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్‌కి వెళ్లగా కేన్సర్‌గా గుర్తించడం జరిగింది. పలు రకాల టెస్టులు డాక్టర్లు సూచించగా, టెస్టులకు సరిపడా స్థోమత లేక ఇంటికి తిరిగి వచ్చేసారు. పేదరికంతో బాధ పడుతూ వైద్యం కోసం అవస్థలు పడుతున్న సమయంలో కొత్తూరుకు చెందిన భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విషయాన్ని తెలుసుకుని మంగళవారం రామారావు కుటుంబానికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయంగా రూ.20వేలును చెక్కు రూపంలో అందించారు. అలాగే అదే గ్రామానికి చెందిన పెనుగొండ అప్పన్న (టైలర్) పక్షవాతం బారిన పడి కుటుంబంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 20వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అలాగే మండలానికి చెందిన గొట్టిపల్లి గ్రామానికి చెందిన గొర్లె రమేష్ (వీఆర్ఓ) ఇటీవల అనారోగ్యంతో చనిపోగా మృతుడు రమేష్ కుటుంబానికి కూడా 20వేల రూపాయలు సాయమందించిన భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సేవలకు మండలంలో సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కార్యక్రమంలో భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతో పాటు పారాపురం గ్రామ మాజీ సర్పంచ్ గర్భాక రామారావు, సాయి బసవ ప్రసాద్, కనుగుల సతీష్, పారాపురం గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన త్రినాధరావుకు సన్మానం



మెళియాపుట్టి, జూన్ 11, ప్రభాతవార్త

మెళియాపుట్టి మండల కేంద్రంలో గల ఎంపీపీ స్కూల్‌లో హెచ్ఎంగా విధులను నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేయు చున్న కిల్లంశెట్టి త్రినాధరావు ఉద్యోగ విరమణ అభినందన సభలో మండలస్థాయి అధికా రులు మరియు నాయకులు, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి కిల్లంశెట్టి త్రినాధరావు, పూర్ణచంద్రావతి దంపతులకు మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు.

## నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



కొత్తూరు, జూన్ 11, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యిరద్శి నారా లోకేష్‌బాబును పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సోమవారం ఉండవల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానం చేస్తూ పాతపట్నం నియోజకవర్గంలో తెదేపా తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి పార్టీ అండదండలు అందించి ప్రప్రథమంగా ఎమ్మెల్యేగా గెలుపొందడంతో అన్ని విధాలా సహకరించిన పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు మామిడి వర్గీయుల సమాచారంగా తెలిసింది. అలాగే నాపై నియోజకవర్గంలో ఉత్తమ పాలన అందించి పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్న భరోసాను నారా లోకేష్‌కు ఇచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు కూడా అభినందించినట్లు తెలిసింది.

# శ్రీకాకుళం వార్త



## ఆశాలు గర్భిణులకు సకాలంలో వైద్య సేవలు అందించాలి..

పాచిపెంట, జూన్ 11, ప్రభాతవార్త



చంటిపిల్లలకు గర్భిణీలకు, బాలింతలకు సకాలంలో వైద్యసేవలు విధిగా అందించాలని ఆశలకు రీజనల్ ప్రోగ్రాం అధికారి మోహనరావు అన్నారు. మండలంలో గురువునాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆశ డే సందర్భంగా మంగళశారం ఆశలు హెల్త్ వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీ పరిధిలో ఉన్న గ్రామాలలో, గర్భిణీలకు సకాలంలో పోషక పదార్థాలు తీసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా రక్తఈనత లేకుండా వారికి ఐరన్ టాబ్లాట్లు సకాలంలో వేసుకునే విధంగా పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శివకుమార్, స్థానిక వైద్యాధికారి సురేష్ చంద్ర దేవి సిబ్బంది పాల్గొన్నారు.

## బకాయి జీతాలు నెలాఖరులో చెల్లిస్తాం : కమిషనర్

సాలూరు, జూన్ 11, ప్రభాతవార్త



పట్టణ మున్సిపల్ కాంటాక్ట్ పారిశుద్ధ్య కార్మికులకు బకాయి ఉన్న జీతాలు ఈ నెలాఖరు లోగా చెల్లిస్తామని కమిషనర్ ప్రసన్నవాణి మంగళవారం కార్మిక నాయకులకు హామీ ఇచ్చారు. దీంతో వారు చేపట్టిన నిరవధిక సమ్మె విరమించినట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. వారి చెప్పిన వివరాలు ప్రకారం వెయ్యి రూపాయలు పండుగ అలవెన్స్, జనవరి నెల జీతం బకాయి మూడు వేలు, ఫిబ్రవరి నెల జీతం బకాయి ఆరు వేలు, ఈ నెల జీతంతో కలిపి విడుదల చేసేందుకు కృషి చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే డ్రైవర్ల వెతనాలు పెంపు, చనిపోయిన కుటుంబాల సమస్యలు పరిష్కారానికి శాఖాపరంగా చర్యలు చేపడతామన్నారన్నారు. సిఐటియు ఎన్.వైనాయుడు, శంకరరావు, స్వప్న, అర్జున, రవి, శ్రీను, సామయ్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పురందేశ్వరిని కలిసిన ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట, జూన్ 11, ప్రభాతవార్త



విజయవాడలోని ఎ కన్వెన్షన్ హాల్లో మంగళవారం జరిగిన కూటమి సమావేశంలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారితో, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితిగజతిరాజు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా ఎమ్మెల్యే పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాస్



గజపతినగరం, జూన్ 11, ప్రభాతవార్త

గజపతినగరం నూతన ఎంఎల్ఎ కొండపల్లి శ్రీనివాస్ తన తండ్రి, మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావుతో కలిసి మంగళవారం విజయవాడలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎంఎల్ఎ నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కూడా ఎంఎల్ ఎ శ్రీనివాస్‌ను అబినందించారు.

## ఎంసెట్‌లో జయంత్‌కుమార్‌కు 29వ ర్యాంకు

గజపతినగరం, జూన్ 11, ప్రభాతవార్త



స్థానిక పురిటిపెంట న్యూకాలనీలో ఉంటున్న కనకల జయంత్‌కుమార్ ఈ రోజు విడుదల అయిన ఎంసెట్ ఫలితాల్లో 29వ ర్యాంకు సాధించాడు. దీంతో ఆ కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొంది. జయంత్‌కుమార్ మొత్తం 141 మార్కులు సాధించి, ఈ ర్యాంకు సాధించాడు. మాథ్స్‌లో 69.9, ఫిజిక్స్‌లో 35.6,కెమిస్ట్రీలో 35.5 మార్కులు సాధించాడు. విజయవాడ శ్రీచైతన్యలో జయంత్ కుమార్ ఇంటర్‌మీడియేట్ చదివాడు. ఈయన తండ్రి చంద్రరావు గజపతినగరం మండలంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు తల్లి లక్ష్మి గృహిణి.

## సీఎంగా చంద్రబాబునాయుడి ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం

లక్కవరపుకోట, జూన్ 11, ప్రభాతవార్త

నారాచంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు వీక్షించేందుకు ప్రదర్శిస్తున్నామని ఎంపిడిఓ రూపేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 12 జూన్ 2024న ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని 11.15 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ప్రత్యక్ష ప్రసారం ప్రజలు చూసేందుకు గాను మండ కేంద్రంలోని భద్ర మహంకాలమ్మ ఆలయం ఎదురుగా ఉన్న గ్రౌండ్లో పెద్ద స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజలందరూ హాజరు కావాలన్నారు.

## పదవికి రాజీనామా చేసిన ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్



లక్కవరపుకోట, జూన్ 11, ప్రభాతవార్త

మండలానికి చెందిన దూదేకుల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌గా ఉన్న షేక్ మదీనా వైసీపీ ప్రభుత్వం ఓడి పోవడంతో తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. రాజీనామా పత్రాన్ని మెయిల్ ద్వారా ప్రభుత్వ ప్రదాన కార్యదర్శికి మంగళవారం పంపినట్లు తెలిపారు. తనకు నామినేటెడ్ పదవి దక్కేందుకు సహకరించిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి ఇతర పార్టీ పెద్దలకు తనకు గౌరవం ఇచ్చి అన్ని విదాల సహకరించిన పార్టీ పెద్దలకు ముస్లిం మైనారిటీ సోదరులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాల్య వివాహాలు నిషేధించాలి..

పాచిపెంట, జూన్ 11, ప్రభాతవార్త



వయస్సు నిండని ఆడపిల్లలకు చిన్నతనంలో బాల్య వివాహాలకు స్వస్తి పలికే విధంగా ప్రతి ఒక్కరూ ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ పిఓ బొత్స అనంతలక్ష్మి అన్నారు. బాల్య వివాహాలు చేసినట్లయితే చట్టరీత్యా నేరమని ఆమె అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఐసిడిఎస్ పిడి ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రమైన పాచిపెంట గ్రామంలో బేటీ బచావో, బేటీ పడావో అనే ఆడపిల్లల రక్షణ కార్యక్రమం స్థానిక పివో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షిద్దాం ఆడ పిల్లలను చదివిద్దాం అలాగే బాలికల హక్కులపై మహిళలకు తెలియజేశారు. ముఖ్యంగా మంచి చెడు గురించి మహిళలకు అవగాహన కల్పించారు. కష్టం ఆపద సమయంలో మగవారి నుంచి ఎలాంటి రక్షణ అవసరమో వివరించారు. అంగన్వాడీల అవశ్యకత గురించి కళాజాత బృందంచే అవగాహన కల్పించారు. సెంటర్లకు వస్తున్న గర్భిణీలు బాలింతల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి తెలియజేశారు. పాచిపెంట, బొబ్బిలి చీపురువలస, తదితర గ్రామాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## వాసు జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

బొబ్బిలి, జూన్ 11, ప్రభాతవార్త

ఎంసెట్ ర్యాంకులలో వాసు జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ పలితాలు సాధించారని కళాశాల కర్సస్పాండెంట్ రౌతువాసుదేవరావు తెలియజేసారు. మంగళవారం ఎంసెంట్ 2024లో జరిపిన పరీక్షలో వి .వరుణ్ 3458 ర్యాంకు, సిహెచ్ పావనీ5524 ర్యాంకు సాధించి కళాశాలకు మంచి పేరు తెచ్చారని కళాశా వ్యవస్థాపకులు రౌతు రామమూర్తినాయుడు విద్యార్థును అభినందించారు. కళాశాలకు ఉత్తమ ఫలితాలు అందజేయడంలో మాయొక్క ఉపాధ్యాయులు కృషి ఎంతైనా ఉందని అన్నారు. పలితాలు సాదించిన విద్యార్థి తల్లిదండ్రులు ఉవిద్యాయులు కృతజ్ఞితలు తెలియజేసారు.

# ఎలిమినేషన్ అంచున పాక్

## క్లిష్ట పరిస్థితుల్లో దాయాది జట్టు

## టి 20లో తలకిందులైన అంచనాలు

## సూపర్ 8 రేసులో భారత్, అమెరికా



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, 9వ షెడ్యూల్ టోర్నీలో దాయాది పాకిస్థాన్ జట్టు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. అంచనాలను తల్లకిందులు చేస్తూ సూపర్ 8 రేసులో వెనుకబడి పోయింది. దీంతో దాదాపు ఎలిమినేషన్ అంచు వరకూ చేరుకుంది. ఈ వరల్డ్ కప్ టోర్నీలో మొత్తం 20 టీములు నాలుగు గ్రూపులుగా తలపడుతున్నాయి. ఆయా గ్రూపుల్లో టాప్ టూ పొజిషన్‌లో నిలిచిన జట్లు సూపర్ 8లోకి అడుగుపెడతాయి. టోర్నీ ప్రారంభంలో గ్రూప్ ఎ లో హేమాహేమీలైన భారత్, పాకిస్థాన్‌లు సూపర్ 8లోకి చేరతాయని అంచనాలు వేశారు. అయితే ఇప్పుడా అంచనాలన్నీ తల్లకిందులయ్యాయి. ఇండియాతో ఇటీవల జరిగిన మ్యాచ్‌లో పాక్ ఓడడంతో సూపర్ 8 అవశాం క్లిష్టం చేసుకుంది. ఇదే సమయంలో క్రికెట్‌పై పట్టు లేని అమెరికా వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి భారత్‌తో పాటు, సూపర్ 8 రేసులోకి చేరుకుంది. అనుకోని పరిస్థితుల్లో మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ పాక్ గెలిచినా ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇక గ్రూప్ ఎ లో సూపర్ 8కు అవకాశాలను చూస్తే పాకిస్థాన్ ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇప్పుడు మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలు అందుకుంటేనే పాక్‌కు సూపర్ 8కు అవకాశాలు ఉంటాయి. ఈ నెల 11న కెనడా, 16న ఐర్లాండ్‌తో పాక్ ఆడుతోంది. ఈ రెంటిలోనూ గెలిస్తే పాక్ ఖాతాలో 4 పాయింట్లు చేరి సూపర్ 8కి చేరుకునే వీలుంది. ఏ ఒక్కటి ఓడినా ఎలిమినేట్ అవుతుంది. కాగా ఇండియా వరుసగా ఐర్లాండ్, పాకిస్థాన్‌పై రెండు మ్యాచ్‌లోనూ నెగ్గింది. ఇప్పటికే భారత్ 4 పాయింట్లతో మెరుగైన రన్ రేట్ 1.455తో గ్రూప్ ఎ లో టాప్ పొజిషన్‌లో ఉంది. సూపర్ 8కి చేరాంటే భారత్‌కు ఒక్క విజయం చాలు. ఈ నెల 12న అమెరికా, 15న కెనడాతో తలపడనుంది. వీటిలో ఏ ఒక్కటి నెగ్గనా సరిపోతుంది. రెంటిలోనూ నెగ్గితే గ్రూప్ ఎ లో టాప్ పొజిషన్‌లో ఉంటుంది. కాగా ఇప్పటి వరకూ అమెరికా రెండు విజయాలు అందుకుంది. బలమైన పాకిస్థాన్‌ను ఓడించి సంచలనం సృష్టించింది. ప్రస్తుతం 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. భారత్‌తో 12న, 14న ఐర్లాండ్‌తో ఆడనుంది. కానీ మరో సారి సంచలనం చేస్తే సూపర్ 8కి చేరుతుంది. అలాగే తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన ఐర్లాండ్‌కు సూపర్ 8కి చేరుకునే అవకాశాలు తక్కువ. ఐర్లాండ్‌కు ఉన్న ఈ కొద్ది అవకాశం కూడా మూడు జట్ల మీద ఆధారపడి ఉన్నాయి. అమెరికా, కెనడా, పాకిస్థాన్‌ను దాటి ఐర్లాండ్ సూపర్ 8లోకి వచ్చే ఛాన్స్ అరుదనే చెప్పవచ్చు. ఈ నెల 14న అమెరికా, 16న పాకిస్థాన్‌తో ఐర్లాండ్ తలపడనుంది. ఈ మ్యాచ్‌ల్లో ఒక్కటి ఓడినా టోర్నీ నుండి బయటకు వెళ్లాల్సిందే. ఇక మొదటి మ్యాచ్‌లో అమెరికాతో ఓడిన కెనడా, రెండో మ్యాచ్ ఐర్లాండ్‌పై అద్భుత విజయం అందుకుంది. పాయింట్ల పట్టికలో ఒక విజయం, 2 పాయింట్లతో కెనడా మూడవ స్థానంలో ఉంది. ఈ నెల 11న పాకిస్థాన్, 15న భారత్‌తో పోటీ పడనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో కెనడా మళ్లీ సంచలనం చేస్తే తప్ప విజయం దక్కే అవకాశం లేదు. కెనడా ఒక్క మ్యాచ్ గెలిచినా సూపర్ 8 రేసు మరింత ఆసక్తికరంగా మారుతుంది.

## ఆట

## భారత్ టెన్నిస్ స్టార్‌కు కెరీర్ బెస్ట్ ర్యాంకు



**ఢిల్లీ:** కెరీర్ బెస్టు ర్యాంకును భారత్ టెన్నిస్ యువ సంచలనం సుమిత్ నాగల్ సాధించాడు. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) తాజాగా ప్రకటించిన ర్యాంకులలో సుమిత్ 18 స్థానాలు ఎగబాకి 713 ఏటీపీ పాయింట్లతో 77వ ర్యాంకుకు చరాడు. జర్మనీ వేదికగా ముగి సిన హీల్‌బ్రోన్ నెకర్‌కప్ ఛాలెంజర్ ఈవెంట్‌లో టైటిల్ నెగ్గడంతో సుమిత్ ర్యాంకు మెరుగు పడింది. దీంతో అతడు రాబోయే పారిస్ ఒలింపిక్స్‌లో సింగిల్స్ విభాగంలో భారత్ తరపున పాల్గొనేందుకు కోటాను దక్కించుకున్నట్లయింది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ నెగ్గిన ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్ నొవాక్ జొకోవిచ్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానం దక్కించుకున్నాడు. 1973 నుండి ఏటీపీ ర్యాంకులు మొదలుకాగా, ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ రికార్డులకెక్కాడు. భారత్‌కు చెందిన అల్కారజ్ 2వ ర్యాంక్‌కు ఎగబాకగా, తర్వాతి స్థానాల్లో జోకో, జ్వెరెఫ్ ఉన్నాయి. మహిళల సింగిల్స్‌లో ఇగా స్వియాటెక్ నంబవర్ వన్ ర్యాంకులో కొనసాగుతోంది.

## భారత్ అథ్లెట్ గుల్వీర్ సింగ్ సరికొత్త జాతీయ రికార్డు



**ఢిల్లీ:** భారత్ యువ అథ్లెట్ గుల్వీర్ సింగ్ సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. గత ఏడాది హాంగ్జో ఆసియా క్రీడల్లో కాంస్యం గెలిచిన భారత్ అథ్లెట్ గుల్వీర్ సింగ్ 5000 మీటర్ల రేసులో మరోసారి రికార్డు నెలకొల్పాడు. అమెరికా వేదికగా జరుగుతున్న పోర్ట్‌లండ్ ట్రాక్ ఫెస్టివల్‌లో ఈ ఉత్తరప్రదేశ్ యువకుడు గుల్వీర్ సింగ్ 13 నిముషాల 18.32 సెకన్లలో పరుగును పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచాడు. ఇదే సమయంలో దీంతో పాటు, నేషనల్ రికార్డునూ బ్రేక్ చేశాడు. గతంలో ఈ ఘనత అవిశాశ్ సాబ్లె 13 నిముషాల 19.30 సెకన్ల పేరిట ఉండేది. పోర్ట్‌లండ్ ఈవెంట్‌లో అమెరికా అథ్లెట్ డైలన్ జాకబ్స్ 13 నిముషాల 18.8 సెకన్లతో అగ్రస్తానం దక్కించుకోగా, బారత్‌కు చెందిన కార్తీక్ కుమార్ 17వ స్థానంలో నిలిచాడు.

## భారత్ గడ్డపై హాకీ వరల్డ్ కప్



**ఢిల్లీ:** భారత్ గడ్డపై త్వరలో హాకీ విశ్వ సమరం జరగనుంది. ప్రతిష్టాత్మాక ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పురుషుల జూనియర్ వరల్డ్ కప్ టోర్నీకి ఇండియా ఆతిథ్యమివ్వనుంది. ఈ మెగా టోర్నీ నిర్వహణకు సంబంధించిన హక్కులను భారత్‌కు అప్పగిస్తూ అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో 2025 డిసెంబరులో ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ పురుషుల జూనియర్ వరల్డ్ కప్ టోర్నీ షురూ కానుంది. ఈ సారి రికార్డు స్థాయిలో టైటిల్ కోసం ఏకంగా 24 జట్లు పోటీ పడుతున్నాయి. గత ఏడాది మలేషియా 2024 హాకీ వరల్డ్ కప్ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చింది. అత్యంత ఆసక్తికరంగా జరిగిన ఈ టోర్నీలో జర్మనీ విజేతగా నిలిచింది. గతంలో మూడు సార్లు ఇండియాలో ఈ టోర్నీ జరిగింది. 2013, 2016, 2021లో భారత్ ఈ పోటీలకు ఆతిథ్యం ఇచ్చింది. కాగా దీనిపై మంగళవారం భారత్ హాకీ ఫెడరేషన్ అధ్యక్షుడు దిలీప్ టర్కీ స్పందిస్తూ వచ్చే ఏడాది జరిగే హాకీ వరల్డ్ కప్ టోర్నీ భారత్‌లో నిర్వహించేందుకు అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ నిర్ణయించిదని తెలిపారు. ప్రపంచ హాకీలో భారత్ పురోగతికి ఈ ప్రతిష్టాత్మక టోర్నీ కొలమానం కానుందన్నాడు. అంతేకాకుండా హాకీ అభివృద్ధి కోసం ఫెడరేషన్ పడుతున్న తాపత్రయం భావి తరాలకు తెలియనుందని చెప్పారు.

## ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ షూటర్ సురభికి రజతం



**ఢిల్లీ:** సురేంద్ర సింగ్ స్మారక జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ షూటర్ సురభి భరద్వాజ్ రజత పతకంతో మెరిసింది. భోపాల్ వేది కగా జరిగిన జాతీయ షూటింగ్ పోటీల్లో మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో సురభి 621.8 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. అయితే రాజస్థాన్ షూటర్ మణిని కౌశిక్ 621.9 పాయింట్లతో స్వర్ణ పతకాన్ని దక్కించుకోగా, కేవలం ఒకే ఒక్క పాయింట్ తేడాతో సురభి పసిడి పతకాన్ని చేజార్చుకుంది. మరోవైపు మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్‌లో సురభి 425.9 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచి నిరాశ పరిచింది. ఈ విభాగంలో ప్రియ 461.4 పాయింట్లు, మాణిని 448.6 పాయింట్లతో పతకాలను కైవసం చేసుకున్నారు.

## సెన్సెక్స్ డౌన్..నిఫ్టీ అప్!

### లాభపడిన మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలు

**ముంబై జూన్ 11:** దేశీయ స్టాక్‌మార్కెట్లు వారంలో రెండోరోజు మందగమనంతో ముగిసాయి. నిఫ్టీ 23,300 స్థాయికి దిగువన ముగిసింది. మీడియా ఆయిల్ గ్యాస్ రియాల్టీ స్టాక్స్‌కు లాభాలు కలిగితే ఎఫ్ఎంసిజి, ఫార్మా, ప్రైవేటు బ్యాంకు షేర్లు క్షీణించాయి. స్టాక్ గణాంకాలనుచూస్తే ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 33.49 పాయింట్లు క్షీణించి 76,456.59 పాయింట్ల వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచి 5.65 పాయింట్లు పెరిగి 23,264.85 పాయింట్ల వద్ద స్థిరపడిం ది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 0.74శాతం, స్మాల్‌క్యాప్ సూచి 0.95శాతం పెరిగాయి. రెండు సూచీలు కూడా రెండువారాల గరిష్టాన్ని నమోదు చేసాయి. మార్కెట్‌పరంగా బిఎస్ఇలో 2475 షేర్లు పెరిగాయి. 1388 షేర్లు క్షీణించగా మరో 106 కంపెనీల షేర్లు స్థిరంగా కనిపించాయి. ఈవారంలో విడుదలయిన ఐపిఒ నీట్రావెన్యూస్ టెక్నాలజీకి భారీ స్పందన వచ్చిం ది. 7.16 రెట్లు కొనుగోళ్లుజరిగి నట్లు స్టాక్ గణాంకాలు చెపు తున్నాయి. ముందురోజు ప్రారంభించిన బిడ్డింగ్ బుధవారం ముగుస్తోంది. ఐపిఒ ఇష్యూ ధరను 88 నుంచి 93 రూపాయలుగా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు 161 ఈక్విటీషేర్లు ఆపై గుణిజాల్లో కొనుగోలు చేసు కోవచ్చు. నిఫ్టీలో మీడియా సూచి 1.83శాతం పెరిగింది. నజారా టెక్నాలజీస్ 5.17శాతం, సన్‌టివి నెట్‌వర్క్ 3.55శాతం, హాత్‌వే కేబుల్ డేటా కామ్ 3.39శాతం, పివిఆర్ ఐనాక్స్ 2.64శాతం, టిప్స్ ఇండస్ట్రీస్ 2.14శాతం, డిష్‌టివి ఇండియా 2.01శాతం, టివి18 0.61 శాతం, నెట్‌వర్క్ 18 మీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ 0.28శాతం, జీ ఎంటర్‌ప్రైజెస్ 0.23శాతం సరేగామా ఇండియా 0.01శాతం చొప్పున పెరిగాయి. కీలకమైన స్టాక్స్ ఎస్‌బై 0.34శాతం పెరిగింది. మహీంద్ర కంపెనీ 0.82శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 0.11శాతం, రైల్ వికాస్ నిగమ్ 4.28శాతం చొప్పున పెరిగాయి. రైల్‌టెల్ కార్పొరేషన్ 8.89 శాతం పెరిగింది. 11.23 కోట్ల మేర వర్క్ ఆర్డర్ వచ్చిందని ప్రకటించడంతో షేర్లు పెరిగాయి. ట్రాన్స్ ఫార్మర్స్, రెక్టిఫయర్స్ ఐదు శాతం ఎగువన ముగిసాయి. సుజ్లాన్ ఎనర్జీ 1.79శాతం, పిటిసి ఇండస్ట్రీస్ 3.83శాతం, ఎన్ఎల్‌సి ఇండియా 1.50శాతం చొప్పున ముగిసింది. 9.95శాతం ఎన్బీసిసి పెరిగింది. యూరోపియన్ మార్కెట్లు క్షీణిస్తే ఆసియామార్కెట్లు దిగువస్థాయిలోనే ముగిసాయి. ఫెడ్‌రిజర్వు నిర్ణయాలు, అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలపై ఇన్వెస్టర్లు వేచిచూసేధోరణి అనుసరించారు. ఫెడ్ తన వడ్డీ రేట్ల నిర్ణయాలను 12వ తేదీ విడుదలచేయనున్నది. వాల్‌స్ట్రీట్ కొద్దిగా లాభాల్లోనే ముగిసింది. ఎస్అండ్‌పి 500 నాస్‌డాక్ రికార్డు స్థాయిలోముగిసాయి. డౌజోన్స్ సానుకూలంగా 0.2 శాతం పెరిగింది. ఎస్అండ్‌పి 500 0.3శాతం పెరిగాయి.




## అనిల్ అంబానీ షేర్ల ర్యాలీ..



**ముంబై, జూన్ 11:** దివాలా తీసిన బిలియనీర్, అంబానీ సోదరుడు అనిల్‌కు మంచిరోజులు రావడంతో ఆయన కంపెనీలు కూడా ఇన్వెస్టర్లలో కొత్త ఆశలు చిగురింప చేస్తున్నాయి. ఈ క్రమంలో గత కొన్ని నెలలుగా అనిల్ అంబానీకి చెందిన అనేక కంపెనీలు తుఫాన్ రాబడులను అందిస్తున్నాయి. రిలయన్స్ పవర్ షేర్లు మంగళవారం దాదాపు 7శాతం పెరిగి రూ.28 స్థాయికి చేరాయి. దీనికి ముందు సోమవారం నాటు కంపెనీ షేర్లు రూ.26.07 వద్ద ముగిసాయి. రిలయన్స్ పవర్ షేర్లు గత కొన్ని సంవత్సరాల్లో 2300శాతం కంటే ఎక్కువ రాబడిని ఇన్వెస్టర్లకు అందించింది. ఈ కాలంలో పవర్ కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.1 నుంచి రూ.28 కి పెరిగాయి. రిలయన్స్ పవర్ షేర్లు యేడాది గరిష్టస్థాయి రూ.34.35 గా ఉండగా, యేడాది కనిష్ట స్థాయి ధర రూ.13.80గా ఉంది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ షేర్లు భారీ పతనం తర్వాత గత 4యేళ్లలో మల్టీబ్యాగర్ రిటర్న్‌నసై ఇచ్చింది. రిలయన్స్ షేర్లు మార్చి 27, 2020న రూ.1.13 వద్ద ఉండగా, జూన్ 11, 2024న కంపెనీ షేర్లు రూ.28కి చేరుకున్నాయి. రిలయన్స్ పవర్ షేర్లు కేవలం 4 సంవత్సరాల వ్యవధిలో పెట్టుబడిదారులకు 2300శాతం కంటే ఎక్కువ రాబడిని అందిం చాయి. ఎవరైనా ఇన్వెస్టర్ మార్చి 27, 2020న రిలయన్స్ పవర్ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టి దానిని ఇప్పటి వరకు కొన సాగించి ఉన్నట్లయితే ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం దానివిలువ రూ.24.77 లక్షలుగా ఉండేది. జూన్ 12, 2023న రిలయన్స్ పవర్ షేర్లు రూ.15.85 వద్ద ఉన్నాయి. జూన్ 11, 2024న కంపెనీ షేర్లు రూ.28కి చేరుకున్నా యి. అలాగే గత నెలల్లో రిలయన్స్ పవర్ షేర్లు దాదాపు 40శాతం పెరిగాయి. మార్చి 13, 2024న కంపెనీ షేర్లు రూ. 20.38 వద్ద ఉన్నాయి. జూన్ 11, 2024న షేర్లు రూ.28 కి చేరుకున్నాయి.

## ఓపెన్‌ఏఐతో ఆపిల్ టైఅప్

**వాషింగ్టన్, జూన్ 11:** ప్రపంచ నం.1 కంపెనీ ఆపిల్ తన ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి చాట్‌బాట్‌ను వినియోగించేందుకు ఓపెన్‌ఏఐతో ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించింది. సోమవారం కాలిఫోర్నియాలోని ప్రధాన కార్యాలయంలో జరిగిన వరల్డ్‌వైడ్ డెవలపర్ కాన్ఫరెన్స్ 2024లో ఈ మేరకు తమ భాగస్వామ్యాన్ని వెల్లడించింది. ఈ యేడాది చివరి వరకు ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి అందుబాటులోకి వస్తుందని తెలిపింది. ఎలాంటి లాగిన్ వివరాలు అవసరం లేకుండానే ఈ చాట్‌బాట్‌ను వినియోగించుకోవచ్చని పేర్కొంది. మైక్రోసాఫ్ట్ పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేసిన ఓపెన్‌ఏఐతో ఆపిల్ ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించిన కాసేపటికే ఆపిల్ షేర్లు పుంజుకున్నాయి. కానీ ఈ కాన్ఫరెన్స్‌లో మరిన్ని జనరేటివ్ ఏఐలకు సంబంధించిన ప్రకటనలు వస్తాయని ఆశించిన దీర్ఘకాల పెట్టుబడి దారులకు నిరాశకలిగిం ది. దాంతో సోమవారం మార్కెట్ ముగిసే సమయానికి ఆపిల్ షేర్లు రెండు శాతం నష్టపోయాయి. డెవలపర్ కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆపిల్ విజన్ ప్రో మిక్స్‌డ్-రియాలిటీ హెడ్‌సెట్, ఐఓస్18 ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఆవిష్కరించింది. రియాలిటీ హెడ్‌సెట్, ఐఓస్ 18 ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఆవిష్కరించింది. రియాలిటీ హెడ్‌సెట్ విజన్ ప్రోను చైనా, జపాన్‌తో సహా మో ఎనిమిది దేశాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. 'సిరి'లోనూ కొన్ని మార్పులు తీసుకొచ్చినట్లు ఆపిల్ పేర్కొంది. అన్ని ఆపిల్ సూట్ యాప్స్‌లో 'ఆపిల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)'ను తీసుకురానున్నట్లు తెలిపింది.





## బెల్‌కాన్ కాగ్నిజెంట్ పరం!

**వాషింగ్టన్, జూన్ 11:** ప్రముఖ ఐటి కంపెనీ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ కార్పొరేషన్ సిన్సినాటి, ఒహియోకు చెందిన ఇంజినీరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సర్వీస్ ప్రొవైడర్ 'బెల్‌కాన్'ను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటిం చింది. కాగ్నిజెంట్ కంపెనీ ఇప్పుడు బెల్‌కాన్‌ను 1.3 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు తెలిసింది. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం సుమారు రూ.10,800 కోట్లు. కాగ్నిజెంట్ ఈ కంపెనీని కొనుగోలు చేసిన తర్వాత తన పరిధిని మరింత విస్తరించనుంది. ఇక బెల్‌కాన్ విషయానికి వస్తే, ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా సుమారు 60 కంటే ఎక్కువ దేశాల్లో తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఇందులో ఏకంగా 10వేల కంటే ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. జనరల్ మోటార్స్, రోల్స్ రాయిస్, బోయింగ్, అమెరికా నేవీ, నాసా వంటి సంస్థలకు ఈ కంపెనీ సేవలు అందిస్తోం ది. కంపెనీ విక్రయానికి సంబంధించిన అధికారిక ప్రకటనను బెల్‌కాన్ అధికారికంగా ప్రకటించలేదు.



## వాణిజ్యం

## 50% పెరిగిన ఉల్లి ధర..

**ముంబై, జూన్ 11:** దేశంలో ఎన్నికల ముగి శాయి. కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి గంటలు కూడా గడవకముందే సామాన్యులకు ఉల్లి కన్నీరు పెట్టిస్తోంది. ఇప్పటికే పప్పు ఉప్పుల ధరలతో సతమతమవుతున్న వారు కూరగాయలు, ఉల్లి వంటి నిత్యావసరాలను కూడా కొనలేని పరిస్థితులు కొనసాగుతున్నాయి. తాజాగా ఉల్లి ధరలు పెరగడంతో హోటళ్లలో తినడం కూడా ఖరీదుగా మారిపోతోంది. వాస్తవానికి మహారాష్ట్రంలోని లాసల్‌గావ్ మార్కెట్‌లో ఉల్లి టోకు ధర సగటున 30శాతం నుంచి 50శాతం వరకు పెరగడం తో దేశంలో భారీగా ధరల పెరు గుదల కొనసాగుతోంది. గిరాకీ, సరఫరా మధ్య అంతరం పెరగ డమే ధరల పెరుగుదలకు కారణ మని భావిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో అవసరానికి అనుగుణంగా ఉల్లి సరఫరా కావడం లేదు. ఇటీవలి రోజుల్లో ఉల్లి ధరలు 30 నుంచి 50శాతం పెరిగాయి. లాసల్‌గావ్ మండిలో సగటు ఉల్లి ధర క్వింటాల్‌కు రూ.2130గా పలికింది. జూన్ 15 నాటికి ఉల్లి ధర క్వింటాల్‌కు రూ.2,250 వరకు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మండీలకు ఉల్లి రాక తగ్గడంతో ధరలపై ప్రభావం పడింది. ఒకవైపు ఖరీఫ్ సాగుతో రైతులు బిజీ బిజీగా ఉండగా, మరోవైపు ఉల్లి ఎగుమతిపై నిషేధం ఎత్తివేత కోసం కూడా ఎదురుచూస్తున్నారు. దీంతో గత 4 రోజులుగా ధరలపై ప్రభావంపడింది. ఎన్నికలు ముగిసిన తర్వాత ముంబైలో టమాటా, ఉల్లిపాయలు, బంగాళదుంపల ధరలు పెరగడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన వేడి, అకాల వర్షాల కారణంగా ఈ పంటకు భారీ నష్టం వాటిల్లడం పెరుగుదలకు దారితీసింది.



## సూపర్ సోలార్ ఐపిఒ..

**ముంబై, జూన్ 11:** మోడీ ప్రభుత్వందేశంలో సోలార్ విద్యుత్, గృహాలకు సోలార్ విద్యుత్ అందించడంపై దృష్టిసారించడంతో ఈ రంగంలోని కంపెనీలపై ప్రజల దృష్టి మళ్లుతోంది. సోలార్ కంపెనీ జిపి ఎకో సొల్యూషన్స్ ఇండియా జూన్ 14 నుంచి జూన్ 19 వరకు ఈ ఇష్యూలో జూన్ 13న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం తెరవబడుతుంది. తాజా ఐపిఒలో ఒక్కో షేరుకు ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.90 నుంచి రూ.94గా నిర్ణయించింది. ఒక్కో షేరు ఫేస్ వాల్యూ రూ.10గా కంపెనీ నిర్ణయించింది. నోయిడాకు చెందిన ఈ కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్టుబడిదారుల కోసం కంపెనీ లాట్ పరిమాణాన్ని 1,200 ఈక్విటీ షేర్లుగా నిర్ణయించింది. కార్పొరేట్ కేపిటల్‌వెంచర్స్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉంది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవలినెలల్లో క్రియేటివ్‌గ్రాఫిక్స్, ట్రస్ట్ ఫిన్‌టెక్, ఆల్పెక్స్ సోలార్, అస్కోనెట్ టెక్నాలజీస్, రాకింగ్‌డీల్స్, ఎక్స్‌సెంట్ మైక్రోసెల్, ఒరియానా పవర్, ద్రోణాచార్య, క్రేయాన్ అడ్వర్టైజింగ్‌లతో సహా విజయవంతమైన ఎస్ఎంఇ ఐపిఒలను పూర్తి చేసింది. నోయిడాకు చెందిన ఈ కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్టుబడిదారుల కోసం కంపెనీలాట్ పరిమాణాన్ని 1,200 ఈక్విటీ షేర్లుగా నిర్ణయించింది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉంది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవలి నెలల్లో క్రియేటివ్ గ్రాఫిక్స్, ట్రస్ట్ ఫిన్‌టెక్, ఆల్పెక్స్ సోలార్, అస్కోనెట్ టెక్నాలజీస్, రాకింగ్ డీల్స్, ఎక్స్‌సెంట్ మైక్రో సెల్, ఒరియానా పవర్, ద్రోణాచార్య, క్రేయాన్ అడ్వర్టైజింగ్‌లతో సహా ఎస్ఎంఇ ఐపిఒలను పూర్తిచేసింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.